ఆదివారం
గత వారంలో పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 336 పేజీలు: 12 వెల: 6.50

ఎంఎస్ఎంఇ రంగానికి వెన్నెముక ఒఎన్‌డిసి: పిఎం
బీహార్, కేరళ గవర్నర్ల బాధ్యతల స్వీకారం
9లో

# జోరుగా అమరావతి నిర్మాణం

## రూ. 2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం

ఎస్ఐపిబి ఆమోదించిన రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు, 2,63,411 మందికి ఉద్యోగాల కల్పన అంశాలకు గ్రీన్ సిగ్నల్

సిఆర్‌డిఎ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులను ఆమోదించిన కేబినెట్

మునిసిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు పచ్చజెండా

రైతులకు కేంద్రం ఇస్తున్న రూ. 10 వేలకు మరో 10 వేలు ఇవ్వాలని నిర్ణయం


గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు, పాల్గొన్న మంత్రులు

**విజయవాడ.జనవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పరంగా తీసుకునే ప్రతి నిర్ణయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ విషయంలో మంత్రి తమ శాఖల యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్నికలల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు నెలల వ్యవధిలో మనం కీలక అడుగులు వేస్తున్నామన్నారు. అమరావతి నిర్మాణ పనుల జోరు పెంచామన్నారు. ఈ విషయంలో ఎక్కడా అడ్డంకులు లేకుండా మనం స్పందించాలన్నారు. కేబినెట్ సమావేశం గురువారం ఎపి సచివాలయం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 14 కీలక అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యంగా 14 అజెండా అంశాలపై ఎపి కేబినెట్ సమావేశమవగా.. సుదీర్ఘంగా చర్చల అనంతరం వీటికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
ఎపి రాజధాని అమరావతిలో రూ.2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఇఎస్ఐ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు పెంపు ప్రతిపాదనకు కేబినెట్ అనుమతినిచ్చింది. అలాగే పిఠాపురం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీలో 19 నూతన పోస్టులకు అనుమతి >>2


ప్రపంచ చెస్ విజేత గుకేష్


ఒలింపిక్స్ పతక విజేత మనుబాకర్



దీప్తి జీవాంజి



జ్యోతి ఎర్రాజీ

# మనుబాకర్ సహా నలుగురికి ఖేల్‌రత్న

## ఇద్దరు తెలుగు అథ్లెట్లు దీప్తి జీవాంజి, జ్యోతి యర్రాజీ సహా 32 మందికి అర్జున అవార్డులు

ఐదుగురికి ద్రోణాచార్య

అత్యున్నత క్రీడా పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ:** భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవార్డులకు మనుభాకర్‌తో సహా మొత్తం 4గురిని ఎంపిక చేసింది. వీటితోపాటు, అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులను వెల్లడించింది. షూటింగ్‌లో ఒలింపిక్స్ పతక విజేత మనుబాకర్, ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేత గుకేష్, హాకీ క్రీడాకారుడు హర్మన్ ప్రీత్ సింగ్, పారా ఒలింపిక్స్ స్వర్ణ పతకం విజేత ప్రవీణ్ కుమార్‌కు ఖేల్‌రత్న అవార్డులు వరించాయి. అలాగే ఈ ఏడాది అర్జున అవార్డులు కూడా కేంద్రం ప్రకటించింది. వీరిలో 17 మంది పారా అథ్లెట్లు సహా, 32 మందికి అర్జున అవార్డులకు ఎంపికయ్యారు. అర్జున అవార్డు >>2

# మెగా డిఎస్సీ ద్వారా 16,500 పోస్టుల భర్తీ

## వచ్చే విద్యా సంవత్సరానికల్లా ప్రక్రియ పూర్తి: సమాచార మంత్రి పార్థసారధి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరానికల్లా మెగా డిఎస్సీ ద్వారా 16,500 పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.. గత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధ్వంస విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో ఘోరంగా మారింది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి దాదాపు రూ.40 వేలకోట్ల మేర పెండింగ్ బిల్లులు మరియు ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి ఈ ఆరు మాసాలకాలంలో వీటన్నింటినీ చెల్లించుకుంటూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుచున్నది. ఫించన్లను పెంచుతూ ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేయడం జరిగింది సామాజిక భద్రతా ఫించనును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచడం జరిగింది. వికలాంగుల ఫించన్లను కూడా పెంచడం జరిగింది కొన్ని లక్షల పేదవారి కడుపును మూడు పూట్లా నింపే విధంగా అన్నా క్యాంటీన్ల ఏర్పాటుతో పాటు ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు చేయడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించడం



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పార్థసారధి

జరిగింది కేంద్రం ఎప్పుడైతే రైతు భరోసాను విడుదల చేస్తుందో అప్పుడే రాష్ట్ర ప్రభుత్వ కూడా తన వాటాను రైతు భరోసా పథకం క్రింద ఇవ్వడం జరుగుతుంది. మత్స్యకారులకు గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు మాత్రమే ఇవ్వడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.20 వేలను ఏప్రిల్ మాసంలో మత్స్యకారులకు అందజేయాల నిర్ణయం తీసుకోవడం జరిగింది. మెగా డిఎస్సీ ద్వారా 16,500 పోస్టులను ప్రకటించడం జరిగింది.
వచ్చే విద్యా సంవత్సరానికల్లా ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయనున్నాము ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటన దిగ్విజయానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 8 వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ జిల్లాలో ప్రర్యటించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.
కూటమి పార్టీల సమన్వయంతో ఒక పొలిటికల్ కమిటీని ఏర్పాటు చేసి జన సమీకరణతో పాటు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించడం జరిగింది ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ప్రధాన మంత్రి బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది సంపత్ వినాయక దేవాలయం నుండి మీటింగ్ జరిగే ఎయు వేదికవరకూ రోడ్‌షో నిర్వహించడం జరుగుతుంది పూడిమడకలో >>2

# విశాఖ, విజయవాడలో డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో: సిఎం

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్‌లు ఆమోదించారన్నారు. ఈ ప్రాజెక్టులకు నిధులఅంశంపై గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సమావేశంలో మెట్రో ఎండి రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను వివరించారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్‌పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానంలేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్ కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలోకూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోకూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సిఎం అన్నారు. ఆ చట్ట ప్రకారమయినా...లేకపోతే 2017 >>2

# రూ. 185 లక్షల కోట్లకు పెరిగిన భారత్ రుణం

## జిడిపిలో 58.2%కి చేరిన భారం

**న్యూఢిల్లీ, జనవరి 2:** భారత్ రుణభారం పరిమితులు దాటిపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 185 లక్షలకోట్ల రూపాయలమేర భారత్ రుణభారం ఉన్నట్లు అంచనాలున్నాయి. 2024 మార్చి నాటికి ప్రభుత్వరుణం 171.78 లక్షలకోట్లు ఉండగా జిడిపిలో 58.2శాతానికి చేరింది. అదే ఈ ఏడాది మార్చి మాసాంతానికి ఈరుణం 185.27 లక్షలకోట్లకుచేరుతుందన్న అంచనాలున్నాయి. ప్రభుత్వ రుణం అంటే బాహ్యరుణపరపతి, ప్రభుత్వ ఖాతా, ఇతర రుణాలు, విదేశీ రుణపరపతి ద్వారా చేకూరిన మొత్తం,నగదు నిల్వలు వంటివి కూడా ఈ పరిధిలోకి వస్తాయి. అయితే ప్రభుత్వం తీసుకున్న రుణాన్ని రీఫైనాన్సింగ్ తిరిగి చెల్లించుకునే వెసులుబాటు ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ ప్రపంచ ఆర్థిక ముఖచిత్ర నివేదికప్రకారంచూస్తే భారత స్థూల దేశీయోత్పత్తి ప్రస్తుత ధరవరల ప్రకారంచూస్తే 3.57 లక్షలకోట్ల డాలర్లుగాఉంది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చట్టసభలోనే ఈ >>2

# ఎస్సీ ఉపకులాల వివరాలివ్వండి

## -రాజీవ్ రంజన్ మిశ్రా

**కర్నూలు, జనవరి 2, ప్రభాతవార్త :** షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వారీగా ఆయా శాఖల వారీగా సమగ్రమైన వివరాలను ఇవ్వాలని ఏక సభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో షెడ్యూల్ కులాల్లోని ఉప వర్గీకరణ అంశానికి సంబంధించి ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా తొలుత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.. అనంతరం ఈ అంశంపై వ్యక్తులు, వివిధ సంస్థల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఆగస్ట్ 1, 2024న వెలువరించిన సుప్రీంకోర్టు ఉత్తర్వుల ననుసరించి, ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై విచారణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషనన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని పూర్వపు జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు ఈఅంశంపై వ్యక్తులు, సంస్థల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. ఉప కులాల వారీగా ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా సమగ్రమైన వివరాలను సేకరించి వాటి ఆధారంగా ఏక సభ్య కమిషన్ సిఫార్సులను చేయడం జరుగుతుందని రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. ఉప కులాల వారీగా కీలకమైన రంగలైన ఉపాధి, విద్యకు సంబంధించిన ప్రాతినిధ్యంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య అంశాలకు సంబంధించిన వివరాలను అన్ని ప్రభుత్వ శాఖలు సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని తెలిపారు.. డేటాలో కచ్చితత్వం ఉండాలని, ఎలాంటి పొరపాట్లు ఉండకూడదని ఆయనస్పష్టం చేశారు.. చాలా జాగ్రత్తతో వివరాలను >>2



గురువారం విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

# మాతృభాషతోనే సృజనాత్మకత

## నాకు ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే

విజయవాడ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ, జనవరి2, ప్రభాతవార్తప్రతినిధి:** తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పారు.. విజయవాడ ఇందిరాగాంధీ మైదానంలో పుస్తక మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. పుస్తక మహోత్సవాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారు. విజయవాడ పుస్తక మహోత్సవ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు సాహిత్య వేదికపై ఏర్పాటుచేసిన సభలో పవన్ మాట్లాడారు. పుస్తకం ఇవ్వాలంటే తన >>2

# రిజర్వాయర్లలో 75% నీటినిల్వలు: సిఎం

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షపాతం వలన వచ్చిన నీటిని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారుల కృషి వలన 85 శాతం రిజర్వాయర్లు నిండాయని సిఎం చంద్రబాబు అన్నారు. ఎపి కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో పలు కీలకఅంశాలపై సిఎం చర్చించారు. ఇందులో భాగంగా జలవనరుల శాఖపై సిఎం సమీక్ష జరిపారు. రిజర్వాయర్లలో 75% నీటి నిల్వలు ఇంకా ఉన్నాయని తెలిపారు. మంత్రి, అధికారులు దృష్టి పెడితే ఫలితాలు బాగుంటాయని అనేదానికి ఇదే ఉదాహరణ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 85 శాతం రిజర్వాయర్లు నింపామని సిఎం అన్నారు. అలాగే రాష్ట్రంలో డిఎస్సీ పోస్టుల భర్తీ.. వచ్చే విద్యాసంవత్సరంలోపు పూర్తి చేయాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. వెంటనే విద్యాశాఖ అధికారులు తగినఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి కొత్త విద్యాసంవత్సరం ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చెల్లింపులు చేయాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఇప్పటికే అమల్లోకి తెచ్చిన ఫించన్ పెంపు, దీపం పథకం వంటి వాటిపై ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు.



# వెంకన్నకు ప్రతినెలా 100 కోట్లు పైనే

## గతేడాది రికార్డుస్థాయి హుండీ ఆదాయం రూ.1,365 కోట్లు

**తిరుమల, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిచెందినట్లే కానుకల రూపంలో హుండీ ఆదాయం కూడా రికార్డు సృష్టిస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఏటా ఏటా వడ్డీకాసులవాని హుండీ ఆదాయం రెట్టింపవుతోంది. ప్రతినెలా 120-130 కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయంతో 2024జనవరి నెలనుండి 2024 డిసెంబర్‌నెల వరకు వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి అత్యధిక సంపన్నవంతమైన దేవుడేనని రుజువుచేస్తున్నాడు. దేవదేవుని దర్శనానికి వస్తున్న శ్రీవారి భక్తులు తమ కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయమే 1,365కోట్ల రూపాయలు పైమాటగానే నమోదైంది.తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్‌కూడా 2024-25కి 5,142కోట్ల రూపాయలు అంచనా కాగా ఇందులో హుండీ ఆదాయమే 1,611కోట్లు రూపాయలుగా అంచనా వేశారు. ఇప్పుడు గత ఏడాది జనవరి నుండి డిసెంబర్ నెల వరకు 2.55కోట్లమంది భక్తులు ఏడుకొండలస్వామిని దర్శించుకోగా హుండీ ఆదాయం అదేస్థాయిలో భారీగా రికార్డయ్యింది. సగటున ఒక్కోనెలలో హుండీ ఆదాయం 125 కోట్లురూపాయలు కూడా నమోదైంది. ఒక్కోరోజు 4.60కోట్ల రూపాయలు కూడా హుండీకి ఆదాయం వచ్చింది. గత ఏడాది జులైలో 125కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 2021వ సంవత్సరంనుండి ప్రతినెలా వందకోట్ల రూపాయలుపైగానే కానుకల రూపంలో హుండీకి చేరుతుండటం ప్రత్యేకత.
సామాన్యుడి నుండి సంపన్నులు(లక్షలు,కోట్లు ఆదాయం గడించే)వరకు దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా ప్రతిరోజూ 80వేలమంది వరకు దర్శించుకొంటున్నారు. ప్రతి నెలలో సరాసరి 22లక్షలమంది వరకు భక్తులు దర్శనాలు చేసుకుంటున్నట్లు గణాంకాలు తెలుస్తున్నాయి.నెలనెలా ,ప్రతి ఏటా తిరుమలేశుని దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకు రెట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది.ప్రతిరోజూ తమతమ మొక్కుబడుల్లో భాగంగా తిరుమలకు చేరుకొంటున్న భక్తులు తమ కష్టాలు తీరాయని, ఆపదలు తొలగిపోయాయని కానుకల రూపంలో హుండీకి నగదు, బంగారు ఆభరణాలు, నిలువుదోపిడీలు సమర్పించుకోవడం ఆనవాయితీ. గత మూడేళ్లనుండి ఆదాయం రూపంలో టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం >>2

3-1pg2exHMNWJQE.qxd:3-1pg2exHMNWJQE.qxd 01/01/01 9:54 AM Page 1





కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# మాతృభాషతోనే సృజనాత్మకత

>> సంపద ఇచ్చినంత మదనపడతానని పవన్ కల్యాణ్ అన్నారు. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా గానీ తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వనని చెప్పారు. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుందని, తాను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదని వ్యాఖ్యానించారు. మా అమ్మ, నాన్న వల్ల పుస్తక పఠనం అలవాటు అయ్యిందని గుర్తుచేశారు. పుస్తక ప్రదర్శనకు మున్సిపల్ స్టేడియం ఇవ్వడం లేదని తనకు చెప్పారన్నారు. వెంటనే మంత్రి నారాయణ, అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లానని చెప్పారు. పుస్తకాలు మన మైండ్‌కు శిక్షణ ఇస్తాయని.. అందుకే స్టేడియంలో శారీరక ధారుఢ్య తరహాలో.. మెదడు ధారుఢ్యం కోసం స్టేడియం ఇవ్వాలని చెప్పానని అన్నారు. మన తెలుగు భాష ఎన్నో ప్రేరణలు కలిగిస్తుంది. నా లాంటివాళ్లు ప్రాచుర్యం కలిగి ఉండవచ్చు, కానీ జ్ఞానం ఉన్న వాళ్లు ఎక్కువగా మాట్లాడరు. నాలాంటివాళ్లు అలాంటి జ్ఞానుల గురించి చెప్పాలి. పాపులారిటీ ఉన్న వారంతా మేధావులు కాదు..నాతో సహా. ఒకకథ, స్క్రీన్ ప్లే, ఒక స్పీచ్ రాయాలంటే ఎంతో వేదన పడాలి. నేను తెలుగును సరిగ్గా నేర్చుకోనందుకు చాలా బాధ పడుతున్నాను. విద్యార్థులు తెలుగు వ్యాకరణంపై దృష్టి పెట్టాలి. ఇంగ్లీషు నేర్చుకోండి, మాతృభాష ద్వారానే పట్టు సాధ్యం. ఇంగ్లీషు వల్లే అంతా జరిగిపోదు, ఉద్యోగాలు వచ్చేయవు. మనలో సృజనాత్మకత ఉండాలంటే మాతృభాషపై పట్టు ఉండాలి.నేను రచయిత కాదు.. వారి కష్టాన్ని అర్థం చేసుకున్నా. ఇలాంటి వేదికలు లేకుంటే సాహితీ వేత్తలను కలిసే అవకాశం ఉండేది కాదు. గ్రంథాలయాలు ఏర్పాటుపై ఉద్యమంగా పోరాటం చేయాలి. పుస్తకం రాయాలి అంటే ఎంత కష్ట పడాలో తెలుసుకోండి. ఇది అర్థం చేసుకుంటే మనకు రచయితలపై గౌరవం పెరుగుతుంద్ధి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్వతీ పురం మన్యంలో తాను పర్యటించేందుకు కేశవరెడ్డి రచించిన అతడు అడవిని జయించాడనే పుస్తకం ప్రోత్సహించిందన్నారు. పుస్తక పఠనం అలవాటుగా మారడం ద్వారా మన సంస్కృతి పట్ల అవగాహన కలుగుతుందన్నారు. అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన ఆలోచనలకు పుస్తక పఠనమే ప్రేరణనన్నారు. చదవడం ప్రారంభమైతే గెలవడం ప్రారంభమవుతుందని పత్రికా సంపాదకులు ఎం. నాగేశ్వరరావు అన్నారు. రామోజీరావు 50 ఏళ్లపాటు అక్షర తపస్సు చేశారని, ఆయన స్మృతిలో వేదికకు నామకరణం చేయడం అభినందనీయమన్నారు.

**విజయవాడలో ఆవిష్కృతమైన పుస్తక ప్రపంచం**

విజయవాడ నగరంలో పుస్తక ప్రపంచం ఆవిష్కృతమైంది.అధ్యయన అభిరుచి దండిగా ఉన్న పుస్తకప్రియులను ఈ ప్రపంచం వినమ్రంగా ఆహ్వానిస్తోంది.ఎన్నో వింతలు,విచిత్రాలు,విజ్ఞాన విశేషాలు. సశేషాలు సమగ్రంగా మీ అరచేతిలో పెడతానంటుంది. 11 రోజులపాటు 270కిపైగా స్టాళ్లలో వేలాది పుస్తకాలు అందుబాటులో ఉండనున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తోన్న 35వ పుస్తక మహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రేపటి నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో పుస్తక మహోత్సవాన్ని ఉచితంగా సందర్శించి, సదస్సులు, సమావేశాలు, పుస్తక ఆవిష్కరణల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా 10శాతం రాయితీ ఇస్తారు.

# ఉపకులాల వివరాలివ్వండి

>> సేకరించా లని, అలాగే త్వరితగతిన పంపాలని సూచించారు.. జిల్లాలో స్వయం సహాయక సంఘాలు ఎన్ని ఉన్నాయి? ఉపకులాల వారీగా వారి వివరాలు ఇవ్వాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు..అలాగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ది పొందిన వారి వివరాలను కూడా సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయా సంస్థలు,వ్యక్తుల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన ప్రొఫార్మా లో పూర్తి వివరాలతో పొందుపరచి పూర్తి స్థాయి విశ్లేషణతో పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. వినతుల స్వీకరణ.... షెడ్యూల్డ్ కులాల్లోని ఉపకులాల వర్గీకరణ కు సంబంధించి వ్యక్తులు, వివిధ సంస్థల నుంచి వినతులను ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి తులసీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురికి ఖేల్‌రత్న

>> గ్రహీతల్లో తెలంగాణ పారా అథ్లెట్ దీప్తి జీవాంజి కూడా ఉంది. వీటితో పాటు, మరో 5 గురికి ద్రోణాచార్య అవార్డులు దక్కాయి. ఈ అత్యున్నత అవార్డులను ఈ నెల 17వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక అర్జున అవార్డుకు ఎంపికైన అథ్లెట్లలో జ్యోతి యర్రాజీ (అథ్లెటిక్స్), అన్నూ రాణి (అథ్లెటిక్స్), నీతూ (బాక్సింగ్), సావీటీ (బాక్సింగ్) వంటికా అగర్వాల్ (చెస్), సలీమా టెటె (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), సుఖజీత్ సింగ్ (హాకీ), రాకేష్ కుమార్ (పారా ఆర్చరీ), ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్), జీవన్‌జీ దీప్తి (పారా అథ్లెటిక్స్), అజీత్ సింగ్ (పారా అథ్లెటిక్స్), సచిన్ సర్జేరావు ఖిలారీ (పారా అథ్లెటిక్స్), ధరంబీర్ పారా (అథ్లెటిక్స్), ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్), హెచ్ హోకాటో సెమా (పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవదీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసిమతి మురుగేషన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్), మనీషా రామదాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జూడో), మోనా అగర్వాల్ ( పారా షూటింగ్), రుబీనా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), స్వప్నిల్ సురేష్ కుసలే (షూటింగ్), సరబ్జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాష్ జ (స్విమ్మింగ్), అమన్ (రెజ్లింగ్) ఉన్నారు.

## ఖేల్ రత్న, అర్జున అవార్డుల పట్ల సీఎం చంద్రబాబు హర్షం

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడాకారులకు ప్రతిష్టాత్మక మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున అవార్డులను భారత ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ అవార్డుల ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌వేదికగా హర్షం వ్యక్తంచేశారు. ఎయిర్ గన్ షూటింగ్‌లో ఒలింపిక్స్ పతక విజేత మను భాకర్, భారతీయ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్, హాకీలో ఒలింపిక్ పతక విజేత టీమ్ సభ్యుడు హాకీ క్రీడాకారుడు హర్మన్ ప్రీత్ సింగ్, పారా అథ్లెటిక్స్‌లో ఒలింపిక్ పతక విజేత ప్రవీణ్ కుమార్, అర్జున అవార్డు గ్రహీతలు విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజీ, వరంగల్‌కు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తిలను ఈ సందర్భంగా అభినందిచారు.

# ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్త కావాలి!

## మోరగుడి సభలో కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్



గురువారం జమ్మలమడుగులో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రి జితేంద్రసింగ్

**కడప, జనవరి 2 :** స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖమంత్రి డా. జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు.ఆకాంక్ష జిల్లా, బ్లాకుల అభివృద్ధి పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చిన కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖమంత్రి డా. జితేంద్ర సింగ్.. గురువారం సాయంత్రం జమ్మలమడుగు మండలం మోరగుడి ఎస్.ఆర్. ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. దేశంలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందని.. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధనకు కృషి చేస్తోందన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఎదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు..... ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణ కూడా ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే.. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎన్నో మహిళా సంఘాలు వివిధ రకాలుగా స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో జమ్మలమడుగు మండలం వంద శాతం పురోగతిని సాధిస్తుందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించడంలో జమ్మలమడుగు ముందంజలో వుందన్నారు. అనంతరం.. మోరగుడి ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో.. ఎస్బీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ కిచెన్ నిర్మాణం కోసం శిలా ఫలకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు.



మహాకుంభ్ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో ఒంటెలపై ఎక్కివస్తున్న సాధువులు

# ప్రతినెలా100 కోట్లు పైనే

>> గడచిన ఏడాదిలో అత్యధికంగా రెట్టింపయ్యింది. రానున్న టిటిడి వార్షిక బడ్జెట్‌లో కూడా బడ్జెట్ అంచనాలకు మించి భక్తుల మొక్కుబడుల రూపంలో కానుకల ద్వారానే దాదాపు 1,700కోట్ల రూపాయలు ఆదాయం దాటే సూచనలు కనిపిస్తున్నాయి. బడ్జెట్ అంచనాలకు తగ్గట్లు భక్తుల కానుకల ద్వారా హుండీ ఆదాయం కూడా రికార్డుస్థాయిలోనే లభిస్తోంది. ఇప్పుడు గత ఏడాదికి 1,365కోట్లు రూపాయలు పైమాటే చేకూరడం ప్రత్యేకత. ఇక వెంకన్న లడ్డూ ప్రసాదాలు కూడా నెలవారీగా కోటివరకు లడ్డూలు విక్రయించగా ఏడాదిలో 12.14కోట్లు లడ్డూలు భక్తులు కొనుగోలుచేశారు.

**భక్తుల కానుకలద్వారానే ఆదాయం!:**

దేశవిదేశాల్లోఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు నమ్మికొలిచే ఏడుకొండల వేంకటేశ్వరునికి ముడుపుకట్టి సమర్పించుకునే హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాని ఆదాయం గణనీయంగా రెట్టింపవుతుంది. టిటిడి ఉద్యోగుల వేతనాలు, భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించడం,ఇతరత్రా అభివృద్ధిపనులు వంటివి చేపట్టడం హుండీ ఆదాయం ద్వారానే. అలాంటిది గత ఏడాది నుంచి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించే కానుకలు భారీగా చేకూరాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి జూన్,జులై,ఆగస్టు నెలల్లో ఎప్పుడు వీలైతే అప్పుడు హుండీలో కొంత భారీ మొత్తంలో దాతలు, ధనవంతులు, సామాన్యభక్తులు కానుకలు నగదు పెద్ద మొత్తంలో సమర్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. భక్తుల కానుకల హుండీ ఆదాయం 2024 జనవరిలో 116.46కోట్ల రూపాయలు, ఫిబ్రవరిలో 111.71కోట్లు, మార్చిలో 118.49కోట్లు, ఏప్రిల్‌లో 101.63కోట్లు, మేనెలలో 108.28కోట్లు, జూన్‌లో 113.64కోట్లు రూపాయలు,జులైలో 125.35కోట్లు రూపాయలు, ఆగస్టులో 125.67కోట్లు, సెప్టెంబర్‌లో 114.11కోట్లు రూపాయలు, అక్టోబర్‌లో (వార్షిక బ్రహ్మోత్సవాలసయమయం)107.30కోట్లు, నవంబర్‌నెల్లో 111.30కోట్లు, డిసెంబర్‌లో 111.27కోట్లు ఇలా వరుసగా వందకోట్లుపైగానే ఆదా యం రావడం విశేషం.

# పెరిగిన భారత్ రుణం

>> వివరాలను వెల్లడించారు. ఇక ప్రైవేటు వినియోగ వ్యయం చూస్తే స్థిరమైన ధరలప్రకారం 6.8శాతం గాను, 2023-24లో నాలుగుశాతంగాను ఉన్నాయి. ఇక ప్రైవేటు తుదివిడత వినియోగదారుల వ్యయ అంచనాలనుచూస్తే జిడిపిలో 60.3శాతంగా ఉంది. ఇక సాధారణ నికర రుణపరపతి పరిమితి జిడిపిలో 4శాతానికి మించకూడదని 15వ ఆర్థిక సంఘం ప్రకటించింది. 2021-22 ఆర్థికసంవత్సరంలో రాష్ట్రాల స్థూల దేశీయోత్పత్తిఇలో రుణాలు నాలుగుశాతంగానే ఉన్నాయి. అంచనావేసిన జిడిపికి 0.50శాతం అటూ ఇటూగా కూడా రాష్ట్రాలు రుణసమీకరణలుచేస్తాయి. ఇక రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం మొత్తం 2100 కోట్ల ఆర్థికసాయాన్ని నడు వెనుకబడిన జిల్లాలకు అందించాలని సిఫారసుచేసింది. ఒక్కోజిల్లాకు 300 కోట్లుచొప్పున మొత్తం 2100 కోట్లు ఇవ్వాలని 15వార్థికసంఘం సూచించింది. అలాగే నీతి ఆయోగ్‌కూడా ఈప్రతిపాదనలను సమర్థించింది. ఈచట్టంపరిధిలోనే నీతి ఆయోగ్ సిఫారసులను అనుసరించి ఆంధ్రప్రదేశ్‌కు 1750 కోట్లు విడుదల చేసారని ఏడు వెనుకబడిన జిల్లాలకు ఈ నిధులు వినియోగించాలని నిర్దేశించినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు.

# డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో

>> మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు రెండు చోట్లా డబుల్ డెక్కర్: విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైఓవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్ లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4కి.మీ డబుల్ డెక్కర్ మోడల్ లో మెట్రో నిర్మించనున్నారు. అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కేంద్రంతో త్వరితగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 4 ఏళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బిసి జనార్థన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోస్టుల భర్తీ

>> ఎన్.టి.పి.సి. ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు దేశ ప్రధాని శంకుస్థాపన చేయడం జరుగుతుంది ఈ ప్రాజక్టు ద్వారా రూ.65,370 కోట్ల పెట్టుబడులను మూడు దశల్లో పెట్టడం జరుగుతుంది. కృష్ణపట్నం ఇండస్ట్రియల్ హబ్‌ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు రూ.1518 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును తొలి దశలో 2,500 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి అదేవిధంగా నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్ల విలువైన బల్కు డ్రగ్ పార్కును ఏర్పాటు చేయడం జరుగుచున్నది ఈ పార్కులో రూ.11,542 కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని, తద్వారా 54 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ఆశించడం జరుగుచున్నది విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చవితి రా.11.40
ధనిష్ఠ రా.10.21
వర్జ్యం : తె.5.15-6.48
దు.ఉ.8.59-9.43, 2) మ.12.42-1.26
శుభసమయం : ఉ.7.00-07.40,
సా.4.35-5.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు సాధ్యమైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేయండి. శ్రమ అధికం.

**వృషభం :** కుటుంబంలోని వారి కోసం చేసే కొనుగోలు అంచనాలకు మించి ధనవ్యయం సూచిస్తోంది.

**మిథునం:** మీ వినయ విధేయతలు, స్నేహితులను భాగస్వాములను, ఆత్మీయులను ఆకట్టుకుంటాయి.

**కర్కాటకం :** అధిక శ్రమ, త్రిప్పట ఎదురు కావచ్చు. ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**సింహం:** అంతర్గత శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కన్య :** శుభాశుభ మిశ్రితంగా ఉంది. కుటుంబసభ్యులతో సఖ్యత ఏర్పడుతుంది.

**తుల :** స్థిరాస్థుల అమ్మకమునకు సరియైన సమయం కాదు. గోప్యతకు ప్రాధాన్యత ఇవ్వండి.

**వృశ్చికం:** పెద్దగా పరిచయం లేని వారి వలన పనుల పూర్తికావడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

**ధనుస్సు:** సంఘసేవ కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**మకరం:** ఎంతో కాలంగా మీరు మానసికంగా ఆలోచిస్తున్న ఒకానొక కార్యక్రమం ఈ రోజు సానుకూలమవుతుంది.

**కుంభం:** ఇంటా బయటా ఈ రోజు ఆరంభంలో మంచి వాతావరణంలో ఆనందాన్ని పొందుతారు.

**మీనం :** మీ నిర్వహణ, ప్రతిభాపాటవాలు తెలివితేటలు అనుభవానికి తగిన అవకాశాలు వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జోరుగా అమరావతి నిర్మాణం

>> మంజూరు చేస్తూ మంత్రి మండలిలో ఆమోదం తెలిపారు. గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, నదింపాలెం గ్రామంలో ఆరున్నర ఎకరాలు స్థలాన్ని 100 బెడ్ల ఇఎస్ఐసి ఆసుపత్రి నిర్మాణానికి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు ఎజెండా పూర్తయ్యాక పలు కీలక అంశాలపై మంత్రులతో సిఎం చర్చించారు. ఎస్ఐపిబి ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 2,63,411 మందికి ఉద్యోగాలు కల్పించే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపిబి ఆమోదించిన పెట్టుబడులకు మంత్రివర్గ బేటీ అమోదం తెలిపింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు.. ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో.. రూ.20 వేలు ఇవ్వాలని ఎపి కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా 5 సంస్థలు క్లీన్ ఎనర్జీలో 83 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం అమోదం తెలిపింది. పలు కీలకమైన ప్రాజెక్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. ముఖ్యంగా నెల్లూరుజిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బిపిసిఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేలకోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడింది.సూపర్ సిక్స్ పథకాలకు ఎపి కేబినెట్ పచ్చజెండా ఊపింది. 2025-26 విద్యా సంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలి అని ఆర్థికశాఖకు ఆదేశాలు జారీచేసింది. మంత్రివర్గ సమావేశం ముగిశాక తాజా రాజకీయ పరిణామాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు. పాఠశాలలు పునప్రారంభంలోపు తల్లికి వందనం అమలు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు కేంద్రం నిధులు మంజూరు చేసిన వెంటనే రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ అమల్లోకి తీసుకురావాలన్నారు. రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తీరుతెన్నులు, జలవనరులు, ఆర్థిక ఇబ్బందులపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివిధ సమస్యల ఉదాహరణలు మంత్రులు, సిఎం చర్చించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెవెన్యూ, ఫైనాన్స్, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రులతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయించారు. రెవిన్యూ, ఆర్థిక,మున్సిపల్, శాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటు చేస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. గోదావరి బనకచర్ల అనుసంధానంపై మంత్రులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కొత్త ప్రాజెక్టుకు ఎలా నిర్మించాలి, నిధుల సమీకరణపై చర్చించారు. కుప్పం, చిత్తూరుకు అదనంగా నీరు ఇచ్చేందుకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యోగి వేమన నుంచి హంద్రీనీవా లింక్ ద్వారా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల కింద నిధుల ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని సీఎం తెలిపారు. పట్టిసీమ వల్ల రాయలసీమకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన లబ్ధిపై మంత్రి పయ్యావుల వివరించారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులపై ఫైనాన్స్ శాఖ ప్రెజెంటేషన్ ఇచ్చింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు అమలు చేసి తీరుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బకాయిలు ఎన్ని ఉన్నాయని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా తీయగా.. లక్ష 30 వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించాల్సిన స్థలంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. క్లీన్ఎనర్జీలో పెట్టుబడులపై చర్చించారు. విశాఖలో టీసీఎస్ ఏర్పాటుపై చర్చించారు.. జనవరి 8న వైజాగ్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రానున్నారు.

ప్రధాని రాష్ట్ర పర్యటనపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయాల్సిన అంశాలపై కూడా చర్చ జరిగింది. ప్రధాని పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పలు పరిశ్రమలకు భూ కేటాయింపులు చేస్తూ ఆమోదం తెలిపింది క్యాబినెట్. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుపై మంత్రివర్గానికి సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమయంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించకపోతే నిర్మాణ అంచనా వ్యయం ఏడాదికి 40 వేలకోట్లు పెరుగుతుందని తెలిపారు. కేంద్రాన్ని మెప్పించి, ఒప్పించేందుకు సలహాలు ఇవ్వాలని కోరారు. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదం. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్, భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు ఆమోదం, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు పచ్చజెండా,నంద్యాలతోపాటు వైఎస్సార్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అంగీకారం, రైతులకు కేంద్రం ఇస్తున్న 10 వేలతో పాటు రాష్ట్ర కూడా అదే సమయంలో మరో 10 వేలు ఇవ్వాలని నిర్ణయం, మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో రూ.20 వేలు ఇవ్వాలని నిర్ణయం, అమరావతిలో రెండు ఇంజనీరింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేబినెట్, లే అవుట్ల విషయంపై కీలకనిర్ణయం తీసుకుంది. మున్సిపాలిటీల పరిధిలోని లేఅవుట్ల అనుమతు లను ఇప్పటినుండి మున్సిపాలిటీలకే అప్పగిస్తూ ఆర్డినేట్ చట్టంను సవరణ చేసే దిశగా కేబినెట్ భేటీలో ప్రతిపాదన జరిగింది. కొత్త ఏడాదిలో తొలి సారిగా జరిగిన కేబినెట్ భేటీకి హాజరైన మంత్రులు ఒకరినొకరు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్‌లకు సైతం శుభాకాంక్షలు తెలిపారు.

**పవన్ కల్యాణ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎం**

కేబినెట్ సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఎంతో హుషారుగా కన్పించారు.నూతన సంవత్సరంలో జరిగిన ఈ తొలి మంత్రి మండలి సమావేశానికి హజరైన మంత్రులు అధికారులకు ఆయన హ్యాపీ న్యూ ఇయర్ తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ఆయన ప్రేమ పూర్వకంగా ఆలింగనం చేసుకుని మరి శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన శాఖల నిర్వాహణలోను,ఇతర బాధ్యతలు అభివృద్ధి పనుల పట్ల చూపుతున్న శ్రద్ధకు అభినందించారు.మీ అనుభవం,అనుసరిస్తున్న విధానాల స్ఫూర్తితోనే తాను అడుగులు మందుకు వేస్తున్ననంటూ డిపూటీ సిఎం పవన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పలు అంశాల విషయంలో పవన్ ముందుగా సమాచారం తెలుసుకుంటూ ఆ దిశలో నిర్ణయాలు తీసుకుంటున్నారని,ఇది మంచి లక్షణమని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**మంత్రులతో విడివిడిగా చర్చించిన సిఎం చంద్రబాబు**

కేబినెట్ ముగిసిన తర్వాత మంత్రులతో సిఎం విడిగా సమావేశం అయ్యారు. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చించనట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 8వ తేదీన వైజాగ్ రానున్న విషయంపై సైతం కేబినెట్ భేటీలో సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధాని పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు కూటమి నేతలందరూ కృషి చేయాలని సిఎం చంద్రబాబు సూచించారు.

గతంలో ప్రధాని పర్య టన ఖరారై రద్దయిన విషయం తెలిసిందే. మరల జనవరి 8వ తేదీన ప్రధాని మోడీ వైజాగ్‌కు రానున్న సందర్భంగా, భారీ భద్రతా చర్యలు చేపట్టాలని సైతం సిఎం సూచించారు.ఇక మంత్రులకు సిఎం చంద్రబాబు పలు మార్గ దర్శకాలు జారీ చేసారు.శాఖా పరంగా అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

03-01Pg3exHMNWJQETK.qxd:03-01Pg3exHMNWJQETK.qxd 01/01/01 9:09 AM Page 1



# నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం: సిఎం చంద్రబాబు


ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీల సమావేశంలో సీఎం చంద్రబాబు

## గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలి

## ప్రొబేషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలతో ముఖ్యమంత్రి సమావేశం

**విజయవాడ,జనవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** నేరాల నియంత్రణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.గత ఐదేళ్లు రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.మళ్లీ శాంతి భద్రతలను గాడిలో పెట్టాలని శిక్షణ పూర్తిచేసుకున్న ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా వున్న ఎస్పీలు, డీఎస్పీలు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. వారితో సమావేశంలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలు ఇచ్చారు."గతంలో రౌడీలు రాజకీయ పార్టీల్లోకి వచ్చినా పార్టీలు మద్దతు తెలిపేవి కావు. కానీ నేడు నేరస్తులే రాజకీయ ముసుగు వేసుకున్నారు. మొన్నటివరకు సోషల్ మీడియాలో ప్రత్యర్థులనువారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇప్పుడు నియంత్రిస్తున్నాం. గత ఐదేళ్లలో కొందరు కళంకిత పోలీసు అధికారులు కూడా ఇష్టారీతిన వ్యవహరించి వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. పోలీసులను శాంతి భద్రతల కోసం కాకుండా రాజకీయ నేతలపై కక్ష తీర్చుకోవడానికి గత ప్రభుత్వం ఉపయోగించుకుంది. గంజాయి, డ్రగ్స్ రాష్ట్రాన్ని హబ్‌గా మార్చేసింది. రాష్ట్రం నుంచే అన్ని చోట్లకు పంపిణీ జరిగేది. దీంతో నేరాల సంఖ్య పెరిగిపోయింది. గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయడంపైనా దృష్టిపెట్టాం. మీరు కూడా ఎక్కడా విధుల్లో రాజీ పడొద్దు. గంజాయి రవాణా, బెల్ట్ షాపులు నిర్వహణ, ఇసుక అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోండి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సైబర్ నేరగాళ్లు కూడా రానున్న రోజుల్లో మీకు ఒక సవాల్ గా మారతారు. వారికంటే మెరుగ్గా ఆలోచించినప్పుడే నేరాలను అరికట్టగలుగుతారు. నేరస్తులకు మీరు ఎక్కడా అవకాశం ఇవ్వొద్దు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. నా అంచనాలకు అనుగుణంగా మీరు పని చేయాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండాలి. గతంలో పోలీసులకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాం. బాడీ ఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వంటి పరికరాలు తెచ్చాం. తద్వారా నేరస్తులను గుర్తించడంతో నేరాల సంఖ్య తగ్గింది. కానీ గత ఐదేళ్లు వాటిని నిర్వీర్యం చేశారు. మహిళలు, చిన్నారులపై కొందరు మానవత్వం మరిచి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. అసాంఘిక కార్యకలపాలను కట్టడి చేయాలి అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ఉప్పుమిల్లిలో ఏడు కుటుంబాలను వెలివేసిన గ్రామ పెద్దలు

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 2(ప్రభాతవార్త):** కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో తుట్టా దుర్గాప్రసాద్, కొన్ని కుటుంబాలను గ్రామంలో పెద్దలు దైవ కార్యక్రమాలకు పిలువకుండా వెలివేశారు. అనంతరం బాధితులు కాకినాడ జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లపాలెం ఎస్ఐ ఎం మోహన్, కాజులూరు మండలం ఎమ్మార్వో ఎల్ శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామ పెద్దలతో కలిసి చర్చలు జరిపి ఇరువర్గాల మధ్య రాజీ చేశారు. గ్రామంలో ఎటువంటి విభేదాలు లేకుండా తామంతా కలిసి ఉంటామని పోలీసులు సమక్షంలో హామీ ఇచ్చారు.

# నైరుతిలో రైలు మార్గం పనులు


## - అమరావతి ఎక్స్‌ప్రెస్ హుబ్లీ-వాస్కోల వరకు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే,జనవరి 2,ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా వారానికి నాలుగురోజుల పాటు షాలిమార్-వాస్కోడగామా-షాలిమార్ మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను 52రోజుల పాటు హుబ్లీ-వాస్కోడగామా-హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్,క్యాజల్ రాక్-కూలెం స్టేషన్ల మధ్య 26కి.మీ రైలుమార్గం మార్పిడికి సంబంధించిన పనులు యుద్ధప్రాతి పదికన జరుగుతున్నందున షాలిమార్-వాస్కోడిగామా-షాలిమార్ మధ్య తిరిగే నెంబర్ 18047/48అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను హుబ్లీ-వాస్కోడిగామాల మధ్య రైల్వే శాఖ పాక్షికంగా రద్దు చేసింది. షాలిమార్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 18047అమరావతి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి ఏప్రిల్ 15వరకు హుబ్లీ-వాస్కోడగామాల మధ్య పాక్షికంగా రద్దు చేయగా,వాస్కోడగామా నుంచి షాలిమార్ వెళ్లేనెంబర్ 18048అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19నుంచి ఏప్రిల్ 18వరకు వాస్కోడగామా- హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైలు సర్వీసులు షాలిమార్-హుబ్లీ-షాలిమార్ మాత్రమే తిరుగుతాయి.

# తిరుమల సమాచారం

## ప్రాణదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలందించి పేదలకు వైద్యసేవలు అందించేందుకు సహకరిస్తున్నారు. గురువారం తిరుపతికి చెందిన రైల్వేవిభాగం మాజీ సిటిటిఐ కుప్పాల గిరిధర్‌కుమార్ 10లక్షలు రూపాయలు విరాళాలను టిటిడి ఎస్వీ ప్రాణ దానట్రస్ట్‌కు అందించారు. ఈ విరాళాల డిడిని ఆయన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. టిటిడి ఎందరికో విశిష్ట వైద్యసేవలు,ఆరోగ్యప్రసాదినిగా ఉన్న స్విమ్స్‌కు ఈ విరాళాలు వ్యయం చేయడానికి వినియోగించనుంది.



## 15నుండి 'కౌసల్యాసుప్రజా రామా' సుప్రభాతం పునఃప్రారంభం

### - వేకువజామున శ్రీనివాసుడిని మేల్కొలపనున్న అర్చకులు

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంతం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారు జామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్ర నుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ బుధవారం నుండి పున: ప్రారంభం కానుంది. ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపధ్యంలో 15వతేదీ కనుమపర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవను గృహస్థ భక్తులను అనుమతినిస్తారు. అలాగే 15వతేదీ బుధవారం తిరుమలలోని పార్వేటమండపంలో పార్వేట ఉత్సవం జరుగుతుంది. కనుమపండుగ రోజు శ్రీనివాసుడు వేటకు వెళ్ళడం పరిపాటి. ఈ సాంప్రదాయాన్ని తిరుమల ఆలయ అర్చకులు కొనసాగిస్తారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయంలో గురువారం శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం నిర్వహించారు. 10వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అనంతరం ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి అన్నిటినీ పవిత్ర జలంతో శుద్ధిచేశారు,. ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 9.30గంటలనుండి సర్వదర్శనంలో స్వామివారి దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ ఎఇఒ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.



## మళ్లీ వెంకన్న ఆలయంపై విమానం - భక్తుల ఆగ్రహం

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనందనిలయంపై విమానాలు ప్రయాణించరాదని నిబంధనలు ఉన్నా ఇవేమీ పట్టవన్నట్లు విమానయానశాఖ చూస్తూ ఉండటంతో ఇటీవల కాలంలో రోజూ విమానాలు ఆలయం మీదుగా ప్రయాణిస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం ఓ విమానం శ్రీవారి ఆలయం మీదుగా ప్రయాణించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఖానస ఆగమం ప్రకారం తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా, నిబంధనల ఏరకు విమానాలు ఆలయంమీదుగా వెళ్ళరాదు. గతంలో విమానయానశాఖ కూడా ఈ నిబంధనలు పాటించేది. గత ఐదేళ్ళగా ఇప్పుడు కూడా తిరుమల ఆలయంపై విమానాలు వెళ్ళడంభద్రత కారణాలు లేకపోలేదని చెబుతున్నారు. గురువారం విమానం వెళ్లడాన్ని ఆలయ అర్చకులు, పండితులు, భక్తులు తప్పుపట్టారు.రాష్ట్రానికి చెందిన కేంద్ర విమానయానశాఖా మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ఈ విషయంపై అధికారులతో చర్చించి ఆలయం మీదుగా విమానాలు వెళ్ళకుండా చూడాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# కోటి మంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం

## - యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేష్ ఎంఒయు

## - జనవరి 1నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్



**మంగళగిరి,జనవరి 2,ప్రభాతవార్త :** మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద భీమా కలి ్పంచేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు మంత్రి లోకేష్,యునైటెడ్ ఇండియా ఇన్సురెన్స్,ప్రాగ్మాటెక్ ఇన్సురెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఒయు పై సంతకాలు చేశారు.కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం,ఒప్పందం ప్రకారం జనవరి 1,2025 నుంచి డిసెంబర్ 31,2025 వరకు కోటిమంది కార్యకర్తల భీమాకోసం తొలివిడతలో రూ.42కోట్లు పార్టీ చెల్లించింది.వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తం ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది.ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద భీమా లభిస్తుంది.కార్యకర్తల సంక్షేమనిధి సారధిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటివరకు రూ.138కోట్లు ఖర్చుచేశారు.గత అరాచక ప్రభుత్వం కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాని ్న ఏర్పాటుచేశారు.వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేశారు.మృతి చెందిన కార్యకర్తల పిల్లలకోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణాజిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పాటుచేసి ఉచితంగా విద్య నందిస్తున్నారు.కుటుంబ సభ్యుల మాదిరి పార్టీ కేడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేష్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి,

# ఒక్క రోజే రూ.200కోట్లు లిక్కరు లాగించేసిన మద్యం ప్రియులు

**విజయవాడ,జనవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం ఏరులై పారింది. డిసెంబర్ 31వ తేదీ ఒక్క రోజే మందుబాబులు దాదాపు రూ.200 కోట్ల రూపాయల విలువైన మద్యాన్ని తాగేశారు. 60 లక్షల మద్యం క్వార్టర్లు, 18 లక్షల బీర్లు ఖాళీ చేసేశారు. మద్యం దుకాణాలు, బార్లు, క్లబ్బుల్లో నిర్దేశిత సమయం కంటే అదనంగా మరో 2 గంటలపాటు విక్రయాలకు ఈ సారి ప్రభుత్వం అనుమతిచ్చింది. మొత్తంగా 14 గంటలపాటు మద్యం అమ్మకాలు జరిగాయి. ఈ లెక్కన గంటకు సగటున దాదాపు రూ.14.28 కోట్ల విలువైన మద్యం అమ్మారు. నూతన సంవత్సర వేడుకల కోసం సాధారణంగా మూడు రోజుల ముందు నుంచే డిపోల నుంచి మద్యాన్ని దుకాణాలకు చేరవేస్తుంటారు. అందులో భాగంగా ఈ సారి డిసెంబర్ 30, 31వ తేదీల్లో రూ.331.85 కోట్ల విలువైన మద్యం దుకాణాలకు చేరింది. 4,10,192 కేసుల ఐఎంఎల్, 1,61,241 కేసుల బీర్లు చేరాయి. అందులో 2.50 లక్షల ఐఎంఎల్ కేసులు, 75,000ల బీరు కేసులు 31వ తేదీ ఒక్క రోజు అమ్ముడైనట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. దాని విలువ దాదాపు రూ.200 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సాధారణంగా రోజుకు రూ.80 కోట్ల రూపాయల విలువైన మద్యంను డిపోల నుంచి దుకాణాలకు తరలిస్తారు. కానీ నూతన సంవత్సరం సందర్భంగా అందుకు రెండు రెట్లు అధికంగా మద్యాన్ని తరలించారు. జిల్లాల్లో మద్యం దుకాణాలు, బార్లు, స్టార్ హోటళ్లు 236 ఉన్నాయి. నూతన సంవత్సరం వేడుకలు పురస్కరించుకుని నిబంధనలను సడలించి డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు అనుమతి ఇవ్వడంతో మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. రోజూ జరిగే విక్రయాల కంటే రెట్టింపు స్థాయిలో నమోదయ్యాయి. రెండు జిల్లాల్లోని మద్యం దుకాణాల్లో 39,481 ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) కేసులు విక్రయించారు. 10,006 బీరు కేసులు లాగించేశారు. వీటి విలువ రూ.36.74 కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# అసౌకర్యం లేకుండా భక్తులకు దర్శనాలు

## - పార్కింగ్ ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణపై పరిశీలన



**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 10వతేదీ నుండి 19వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను భక్తులకు సౌకర్యవంతంగా కల్పించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, అదనపు సౌకర్యాలు కల్పించడంలో టిటిడి విజిలెన్స్,టిటిడి ఉద్యోగులు పోలీసులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ఈ ఏడాది భక్తులకు అదనంగా వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించేలా స్థలాలను సిద్ధంచేయడం, టిక్కెట్, టోకెన్ కలిగిన భక్తులను క్యూలైన్లలోనికి నిర్దేశిత సమయం ప్రకారం అనుమతించడం అంశాలపై గురువారం ఉదయం తిరుమలలో టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, టిటిడి విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్ ,అల్లం సురేంద్ర, సిఐలు విజయకుమార్, రాముడు సిబ్బందితో కలసి పరిశీలించారు. పదిరోజులు ముక్తిద్వారం కోసం తరలివచ్చే భక్తులకు సురక్షిత దర్శనం, ప్రశాంత వాతావరణం కల్పించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వాహనాల పార్కింగ్, చిన్న వాహనాల ప్రవేశానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం, దర్శనం కోసం వచ్చిన భక్తులకు సాఫీగా క్యూలైన్ల నిర్వహణ, రద్దీ ప్రాంతాల్లో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది నియామకం, భక్తుల రద్దీ చేరినా తగినట్లు సామర స్యంగా వ్యవహ రించి నియం త్రించడం, టోకెన్, టిక్కెట్ లేని భక్తులను తిరు మలపైకి మాత్రమే అనుమతించడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. ఈ పదిరోజులు ప్రతి అధికారి, ఉద్యోగి, సిబ్బంది అంకిత భావంతో నిబ్ధదతో పనిచేయాలని, వైకుంఠద్వార దర్శనాలను ప్రశాంతంగా ముగించేలా చూడాలని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కోరారు.ఆలయంలో భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని, అందుకు తగ్గట్లు పనిచేయాలన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.40లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను పదిరోజులకు 16,500 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడం జరిగిందన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే జనవరి 10నుండి 19వరకు పదిరోజులు పాటు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. అంతేగాక టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయం లోపలకు అనుమతించరు.

# ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ఆవిష్కరించిన క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## - ఢిల్లీలో అట్టహాసంగా మొట్ట మొదటి ఖోఖో ప్రపంచ కప్ వేడుక


మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న ఖోఖో అసోషియేషన్ సభ్యులు

**విజయవాడ, జనవరి,02,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత్ వేదికగా జనవరి 13-19వ తేదీల మధ్య ఖో ఖో ప్రపంచ కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయంలోని రవాణా, యువజన, క్రీడాలశాఖ మంత్రి వారి కార్యాలయంలో అద్దంకి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఖో ఖో అసోసి చైర్మన్ బీ.సీహెచ్ గరటయ్య అధ్వర్యంలో ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. దేశ రాజధానిలో ప్రపంచ కప్ ఖోఖో నిర్వహిస్తుండటాన్ని మంత్రి ప్రశంసించారు. ఈ ఆట ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుండటం చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు విశేష ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.క్రీడాకారులకు ఉద్యోగ,విద్యావకాశాలు ప్రత్యేకతలను కల్పించినట్లు తెలిపారు.ఖోఖో శారీరక దారుడ్యాన్ని పెంచడంతో పాటు,మానసిక వికాసాన్ని అందిస్తోందన్నారు.ఆటగాళ్ళ సమయ స్పూర్తికి ఈ ఆట ఒక నిదర్శనమన్నారు.అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే జాతీయ జట్టులో మన వాళ్ళు పాల్గొనడం జరిగిందన్నారు.ఈ ఆటలో రాష్ట్ర క్రీడాకారులు మంచి ప్రతిభ కలిగిన వారున్నారన్నారు. వారం రోజుల పాటు జరిగే ఖో ఖో ప్రపంచ కప్‌లో టోర్నమెంట్‌లో 21 పురుషుల, 20 మహిళల జట్లు పోటీపడతాయి. మొత్తం 24 దేశాల జట్లు టోర్నమెంట్ కోసం భారత్‌కు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖో ఖో అభిమానులకు ఈ ఆటలోని అనుభవాన్ని ఈ టోర్నమెంట్ అందించనుందని, ఆటగాళ్లందరికీ సమాన అవకాశాలను అందించడంపై దృష్టి సారిస్తోందని అందుకే, పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన వేదికను ఏర్పాటు చేశామని ఛైర్మన్ తెలిపారు.అనంతరం మంత్రిని ఖోఖో అసోషియేషన్ బాధ్యులు సన్మానించారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మూ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్

## - భారతీయ రైల్వే చిత్రపటంలో మరో డివిజన్

## - డిపిఆర్ సమర్పించమని ఆదేశించిన కేంద్రం

**గుంతకల్లు రైల్వే,జనవరి 2,ప్రభాతవార్త** భారతీయ రైల్వే రికార్డు పుట్టల్లో మరో కొత్త డివిజన్ ఎక్కనుంది. ఇందుకు సంబంధించిన రైల్వే మంత్రిత్వ శాఖ ప్రాజెక్టు సమగ్ర నివేదికను(డిపిఆర్)ను సిద్ధం చేసి పంపమని నార్ధన్ రైల్వే జనరల్ మేనేజర్‌కు ఆదేశించింది. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం భారతీయ రైల్వే 17జోన్లు ఉండగా వీటిలో మొత్తం 68డివిజన్లు ఉన్నాయి. నార్ధన్ రైల్వే జోన్ పరిధిలో అంబలా,ఢిల్లీ, ఫిరోజ్‌పూర్,లక్నో,మురాదాబాద్ డివిజన్లు పనిచేస్తున్నాయి. వీటిలో పంజాబ్,జమ్ముకాశ్మీర్,హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు కలిపి మొత్తం 1,849.95రూట్ కి.మీ ఫిరోజ్‌పూర్ డివిజన్ పనిచేస్తోంది. కొత్తగా జమ్మూడివిజన్‌ను ఏర్పాటు చేయాలని రైల్వే నిర్ణయించడంతో రైల్వే బోర్డు సమర్థత,పరిశోధన విభాగం ప్రత్యేక సంచాలకులు సంజీవ్ కుమార్ ఈమేరకు నార్ధన్ రైల్వే జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత జమ్మూ రైల్వే డివిజన్‌లో,ఫిరోజ్ పూర్ డివిజన్ పరిధిలోని 742.1కి.మీను విడదీసి జమ్మూకేంద్రంగా కొత్తగా రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పునర్ వ్యవస్థీకరణలో ప్రస్తుతం ఫిరోజ్ డివిజన్ పరిధిలో 21సెక్షన్లు ఉండగా వాటిలో నుంచి పఠాన్ కోట్-జమ్ము-ఉద్ధంపూర్-శ్రీనగర్- బారాముల సెక్షన్‌లోని 423రూట్ కి.మీతో పాటు భోగ్‌పూర్-సర్వాల్-పఠాన్ కోట్ సెక్షన్‌లోని 87.21రూట్ కిలోమీటర్లు, బటలా-పఠాన్ కోట్ సెక్షన్‌లోని 68.17రూట్ కి.మీలు,పఠాన్ కోట్-జోగింధర్ నగర్(నారోగేజ్)సెక్షన్‌లోని 163.72రూట్ కి.మీలు వెరసి మొత్తం 742.1కి.మీతో జమ్మూ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తన ఆదేశాల్లో పేర్కొన్నారు. నార్ధన్ రైల్వే జోనన్ పరిధిలో ప్రస్తుతం ఐదు డివిజన్‌లు ఉండగా కొత్తగా ఏర్పడనున్న జమ్మూ డివిజన్‌తో వీటి సంఖ్య ఆరుకు చేరనుంది. ఇందుకుగాను భౌగోళిక సరిహద్దులతో సమగ్ర సమాచారం వివరాలతో కూడిన నివేదికను(డిపిఆర్)ను సమర్పించమని ఆయన నార్ధన్ రైల్వే జీఎంను ఆదేశించారు. ఇదిలా ఉండగా కొత్త డివిజన్ ఏర్పాటుతో గ్రూప్-సి,గ్రూప్-డి క్యాడర్ ఉద్యోగుల సంఖ్యలో ఆప్షన్స్,బదిలీలు తప్ప పెద్దగా మార్పు ఉండదు. అయితే అధికారుల సంఖ్య మాత్రం పెరుగుతుంది. డిఆర్ఎం,అదనపు డిఆర్ఎం, కమర్షియల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ నిర్వహణ, ఎలక్ట్రికల్ టిఆర్‌డి,ఎలక్ట్రికల్ టిఆర్ఎస్ఓ,విద్యుత్ లోకో, మెకానికల్ సిఅండ్‌డబ్ల్యు,మెడికల్, ఆపరేటింగ్, పర్సనల్,అకౌంట్స్,భద్రతా, స్టోర్స్ ,సెక్యూరిటీ, ఎస్అండ్‌టీ,నిర్మాణాలు వంటి వాటితో కలిపి దాదాపుగా 17విభాగాలకు సంబంధించిన జేఏగ్రేడ్,సీనియర్ స్కేల్, గ్రూప్-బి అధికారుల పోస్టుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

# పోలీస్ ఫిజికల్ టెస్టులో తీవ్ర విషాదం

## పరుగు పందెంలో యువకుడు మృతి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధిం** కృష్ణా జిల్లాలో కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహించిన పోలీస్ ఫిజికల్ టెస్టులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మచిలీపట్నంలో నిర్వహించిన పరుగు పందెంలో ఓ యువకుడు మృతి ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరుకు చెందిన దారావత్తు చంద్రశేఖర్(25) 1600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్నారు. అనంతరం తీవ్ర అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# మిషన్ వాత్సల్య పథకం అమలుకు రాష్ట్ర, జిల్లా, పట్టణ, గ్రామ స్థాయిల్లో కమిటీలు:సూర్యకుమారి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మిషన్ వాత్సల్య పథకం అమలు కోసం రాష్ట్ర, జిల్లా, పట్టణ,గ్రామ స్థాయిల్లో పలు కమిటీలను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి ఎ సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ అధ్యక్షతన మరో 13 మంది సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ, సమీక్ష కమిటీ ఉంటుందని, ఈ కమిటీ పథకం అమలు, ఇతర అంశాలను ప్రతి 6 నెలలకోసారి సమావేశమై పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన మరో 13 మంది సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర శిశుసంక్షేమ, రక్షణ కమిటీ ఉంటుందన్నారు. ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై పథకం అమలుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడంతోపాటు, ఆర్థిక, వార్షిక ప్రణాళికలను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 15 మంది సంబంధిత శాఖల అధికారులతో జిల్లా శిశు సంక్షేమ, రక్షణ కమిటీని ఏర్పాటవుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆయా స్థానిక సంస్థల పరిధిలో ఉంటే స్టాండింగ్ కమిటీ/సబ్ కమిటీలు ఈ పథకం అమలును పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ అధ్యక్షతన అధికారులు, వార్డు స్థాయిలో పర్యవేక్షించాలి.

వార్త


మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం, ఈ నాలుగు వెనక్కిరావు.

న-ప్లినీ

# రైతు నామ సంవత్సరమేనా?

ఆ లస్యంగానైనా కర్షకుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేయడం హర్షించదగ్గ పరిణామం. ఆంగ్లసంవత్సరాది ఆరంభం నుంచే కేంద్రం అన్నదాతలను ఆదుకునేందుకు కొత్త నిర్ణయాలు ప్రకటించింది. ఒకపక్క ఢిల్లీ, పంజాబ్ సరిహద్దుల్లో రైతులు ఆందోళన చేస్తున్న సమయంలో కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఊరటనిచ్చేవిగా కన్పిస్తున్నాయి. కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ కేబినెట్ వివరాలను బుధవారం మీడియాకు వివరించారు. వ్యవసాయానికి కీలకమైన డై అమోనియా ఫాస్ఫేట్ ఎరువుపై అదనపు రాయితీ కింద మూడు వేల ఎనిమిదివందల యాభై కోట్ల రూపాయలు వన్టైమ్ ప్యాకేజీగా ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ అన్నదాతలకు ఎంతో ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా రైతులకు బాగా అవసరమయ్యే డిఎపి ధరలు పెరుగుతాయని ప్రచారం జరుగుతున్న దశలో కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం కారణంగా బస్తా పదమూడువందల యాభై రూపాయలకే అందుబాటులో ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన ధర భారం రైతుల మీద పడకుండా రాయితీ రూపంలో ఆ భారాన్ని ప్రభుత్వమే భరించబోతున్నది. ఈ నిర్ణయం బుధవారం నుండే అమలులోకి వచ్చి తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు అమలులో ఉంటుందని మంత్రి ప్రకటించారు. ప్రధానమంత్రి పంటల బీమా పథకం (పిఎంఎఫ్‌బివై) పునర్వ్యవస్థీకృత వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలును 15వ ఆర్థిక సంఘం పదవీకాలానికి అనుగుణంగా కొనసాగించేందుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికోసం 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరం మధ్యకాలానికి కేటాయింపులను అరవైతొమ్మిదివేల కోట్లకుపైగా పెంచింది. ఈ పథకం అమలు చేస్తున్న రాష్ట్రాల్లో పండించే పంటలకు ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కల్పించేందుకు వీలవుతుంది. పంటల బీమా పథకం అమలులో పారదర్శకత పెంచి క్లెయిమ్ పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు ఎనిమిది వందల ఇరవైనాలుగు కోట్లతో 'నవకల్పనలో సాంకేతిక నిధి' ఏర్పాటు చేయడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, తదితర రాష్ట్రాలు మాత్రమే ఉపయోగిస్తుండగా మిగితా రాష్ట్రాలకు కూడా దీన్ని విస్తరించనున్నారు. బుధవారం కేబినెట్‌లోతీసుకున్న నిర్ణయాలు అమలైతే రైతన్నలకు ఎంతో కొంత ఊరట లభిస్తుంది. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతులు మనకు గర్వకారణమని, 2025 యేడాదిలో మొదటి కేబినెట్ భేటీని రైతుల శ్రేయస్సుకు అంకితం చేశామని, వారి విషయంలో కీలకనిర్ణయాలు తీసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎక్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెలిబుచ్చారు. వాస్తవంగా ఎన్నో ఆటుపోట్లతో నష్టాల ఊబిలో కూరుకుపోతున్న వ్యవసాయరంగాన్ని కాపాడేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ఈప్రయత్నాలను సమర్థించాల్సిందే. అయితే ఏమేరకు ఈ నిర్ణయాలు త్రికరణశుద్ధిగా అమలవుతాయి? నష్టాల ఊబినుండి వ్యవసాయరంగం బయటపడుతుందా? లాంటి ఎన్నో ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మానవ జీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో అన్నంపెట్టే రైతన్నలేఆత్మ గౌరవంచంపుకోలేక తమను ఆదుకునేవారు లేరనినిరాశ నిస్పృహలతో తమలో తాము కృశించి, మరోగత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆత్మాహుతులైపోతున్నారు. గతంలో ఎందరో నేతలు ఎన్ని మాటలుచెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుల సంక్షేమమేపాలకుల ధ్యేయమని ఎంతగా చెప్తున్నా మరెన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఏ మేరకు ప్రవేశ పెట్టినా, ఎన్నివేల కోట్లు వెచ్చించినా రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. రైతుల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారుతుంది. రోజురోజుకు అన్నదాతలు అప్పుల సుడిగుండంలో దిగబడిపోతున్నారు. వాతావరణంలోసంభవిస్తున్న మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మానవ పీడిత చర్యలవల్ల పర్యావరణ విధ్వంసం చోటు చేసుకోవడంతో ఆ పరిణామాలు మానవాళిపై పడుతుంది. ముఖ్యంగా వ్యవసాయరంగం కోలుకోలేకుండాపోతున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర గిట్టుబాటు కావడంలేదు. పెరిగిన పెట్టుబడి ధరలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. ఏదిఏమైనా విధానాల అమలులో ఉన్న లోపాల కారణంగా వ్యవసాయరంగం కుదేలవుతున్నమాట కాదనలేని వాస్తవం. ఒకపక్క అభివృద్ధిచెందిన సాంకేతిక పరి జ్ఞానం, పరికరాలు, లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్పత్తుల్లో ముందుకు దూసుకుపోతుంటే మనదేశంలో కాలం చెల్లిన వంగడాలు, ప్రోత్సాహకాల కొరతతో రైతులు కుదేలవుతున్నారు. పథకాలు ప్రకటించడంలోనే కాదు అవి రైతులకు ఏమేరకుప్రయోజనకరంగా ఉన్నాయో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్.లాంగ్‌ఫెలో

చేయక తప్పని పనిలో కూడా జాప్యం చేస్తే కాలం ఆ పనిని నిస్సారంగా మార్చివేస్తుంది.



జె.ముర్రే

# చదువుల భారంతో పెరుగుతున్న ఆత్మహత్యలు!

**విద్యార్థుల ప్రవర్తనను, వారి కదలికలను, ఆలోచన సరళిని అనుక్షణం గమనిస్తుండాలి. వారి బలాలను బలహీనతలను గమనించి వారికి సరైన దిశలో ప్రోత్సాహం కల్పించాలి. భాషా శాస్త్రాలను గుర్తెరిగేలా చేయాలి. సంగీతం, నాట్యం, చిత్రలేఖం లాంటి కళలు వారికి మానసిక వికాసాన్ని కలుగజేస్తాయి. వాటిలో తప్పని సరిగా ప్రతి విద్యార్థి పాల్గొనేలా చేయాలి. కళాశాల విద్యా స్థాయికి వచ్చిన విద్యార్థులకు కూడా దినపత్రికలు చదవడం లేదా మంచి పుస్తకాలు చదవడం అలవాటు కావడంలేదు.విద్యార్థి ఆసక్తులు అభిలాషలను గుర్తించి ఆ విషయాల్లో వారికిశిక్షణ ఇవ్వాలి. లేకపోతే విద్యార్థి ఎటు కాకుండా అవుతాడు. కొన్నిసార్లు సమాజానికి భారం అవుతాడు. సంఘవ్యతిరేక శక్తి కూడా కావచ్చు. అలాంటి విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులదే.**

శ్రీశ్రీ కుమార్

నే టి సమాజంలో మారుతున్న పరిణామ క్రమంలో సామాన్యుడికి లేదా మధ్య తరగతి మానవుడికి ఎక్కువగా విద్య మీదనే ఖర్చు చేయవలసి వస్తుంది. దీని కోసం ఎన్ని అప్పులైనా చేయడానికి ప్రజలు వెనకాడడం లేదు. విద్య మానవ వనరులను పెంచేది కానీ కొంతకాలంగా అది ప్రాణాలను తుంచి వేయడల మనం చూస్తున్నాం. విద్యార్థులు అనేక కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడ్డం సమాజానికి చేటు కాగా వారి తల్లిదండ్రులకు తీరని లోటు. ఎన్నో ఆశలు ఆకాంక్షలు పెట్టుకొని తమ పిల్లలను చదివిస్తుంటే వారు తమ చేతికి అందక చదువు తనువు చాలించితే ఆ తల్లిదండ్రుల కడుపు తీపి తీర్చడం ఎవరి తరంకాదు. తమ పిల్లలు వృద్ధిలోనికి రావాలనుకోవడం తప్పుకాదు. కానీ వారి స్థాయికి మించి ఒత్తిడి పెంచితే వచ్చే వికృత ఫలితమే ఆత్మహత్య, పుట్టిన ప్రతివాడుఐఐటి చదవలేడు లేదా డాక్టర్ కాలేడు. కానీ తల్లిదండ్రులు పిల్లల చిన్ననాటి నుండివారిపై ఆ రకమైన ఆలోచన రుద్దటం ఆరోగ్యకరం కాదు. పిల్లవాడి స్థాయి, ఆశయాలు కూడా చాలా ముఖ్యమైనవి అని తల్లిదండ్రులు గుర్తించాలి. ఎక్కడైతే పిల్లల ఆశయాలు తల్లిదండ్రుల ఆశలు విరుద్ధంగా ఉంటాయో దాని పర్యవసానం మనం చూస్తున్న దుష్ఫలితాలే. పాఠశాల లేదా కళాశాలలో పరిస్థితులు లేదా ఒత్తిడి కూడా కొన్నిసార్లు తీవ్ర పరిణామాలకు దారితీయడం మనం చదువుతున్నాం. ట్రిపుల్ ఐటీ బాసరలో 25మంది దాకా విద్యార్థులు రకరకాల కారణాలకు బలయ్యారు. దీనికి ఎక్కువగా పరిపాలనాపరమైన, వ్యవస్థాపరమైన కారణాలు ఉన్నాయి. కానీ వాటిఫలితంగా విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఉజ్వల భవిష్యత్తు మొగ్గ దశలోనే తుంచి వేయబడుతున్నది. విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన స్పర్థఉండాలి గానీ అవి మనస్పర్థలకు, తీవ్ర పరిణామాలకు దారి తీయకూడదు. అదేవిధంగా దేశంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటీలలో కూడా విద్యార్థులు తమపై ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు మనకు విదితమే. కారణాలుఏమైనా కావచ్చు కానీ రాలు తున్నవి మాత్రం విద్యార్థుల విలువైన ప్రాణాలు. ఇక గురు కుల విద్యాలయాల్లో కూడా ప్రతి సంవత్సరం మరణాలు సంభవిస్తున్నాయి. నాణ్యమైన విద్య ఉచితంగా లభిస్తుందని ఆశతోను తమ పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుం దన్న ఆకాంక్షతోను గురుకులాల్లో అక్కడి కలుషిత ఆహారం, సౌకర్యాలు లేమి, చిన్న వయసులోనే హాస్టల్ జీవితానికి అలవాటు పడలేక విద్యా కుసుమాలు రాలిపోతున్నాయి. కొన్నిచోట్ల ర్యాగింగ్ విద్యార్థులమధ్య ఘర్షణలు కూడా కారణభూతం కావడం దారుణం. కార్పొరేట్ విద్య ప్రతి సంవత్సరం విద్యార్థుల ఆత్మహత్యలకు దారి తీస్తున్నది. అప్పు చేసి తల్లిదండ్రులు లక్షలకొద్ది ఫీజులు చెల్లిస్తూ తమ పిల్లల భవిష్యత్తును ఊహించుకుంటున్నారు. సమ యానికి డబ్బులు చెల్లించకపోతే కళాశాల



యాజమాన్యం బెదిరింపులు, హాల్ టికెట్ ఇవ్వడానికి నిరాకరించడం పరీ క్షల ముందు విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచుతున్నా యి. పరీక్షా ఫలితాల తర్వాత కూడా మనం కొన్ని దుర్మరణాలు చదువుతాం. తాము అనుకున్న మార్కులు రాలేదనో, తల్లిదండ్రుల భయం, తోటి విద్యార్థులమధ్య అవహేళన అవుతామని ఆందోళన కానీ వారు తీవ్రమైన చర్యకు ఒడికట్టడం శోచనీయం. రాజస్థాన్ కోటలో ఉన్న ప్రసిద్ధ కోచింగ్ సెంటర్లో ప్రతి సంవత్సరం గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు దుర్మరణాలకు పాల్పడుతున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, డాక్టర్ కోర్సులకు విపరీతమైన గిరాకీ. ఇక ఐదులేదా ఆరోతరగతి నుండి అలాంటి కోచింగ్ సెంటర్ వెలుస్తున్నాయి. వాటిలో చదివించడానికి తల్లిదం డ్రులు వెంపర్లాడుతున్నారు. వీరి ఆశలను సొమ్ము చేసుకోవ డం ఎలాగో కార్పొరేట్ విద్యాసంస్థలకు బాగా తెలుసు. విద్యార్థికి అతని వయసు, మానసిక స్థాయి పరిపక్వతకు మించిన విద్యా విషయాలను అతడిపై రుద్దే ప్రయత్నం జరుగుతుంది. రాబోయే సంవత్సరం సిలబస్ ఈ సంవ త్సరమే చెప్పడం ప్రారంభిస్తారు. విద్యార్థులకు ఆటపాటలు ఉండవు. వేరే రకమైనటువంటి కార్యక్రమాలు ఉండవు. సాంస్కృతిక కార్యక్రమాలు తెలియవు. తద్వారా మానసిక ఉల్లాసం, వికాసం కొరబడతాయి. స్నేహితులతో సరదాగా గడపడం, పెళ్లిళ్లకు హాజరు కావడం లాంటివి వారిపై ఒత్తిడి తగ్గిస్తాయి. వారు ఆహ్లాదకరంగా గడపగలుగుతారు. అప్పుడు వచ్చే మానసిక ఉత్తేజం వారిని చదువులో కూడా రాణింప చేస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో సామాజిక శాస్త్రాలు చదువులు బావులకు దారితీయడం సమాజం సిగ్గుపడాల్సి న విషయం. విద్య మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దాలి.అతన్ని పతనం చేయకూడదు. చిన్నతనం నుండి పిల్లలకు నీతి బోధలు నీతి కథలు చెప్పడం లేదు. వారిలో మానసిక ధైర్యం నూరిపోయడం లేదు.భాషలు ముఖ్యంగా మాతృభాష వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది. కానీ మాతృభాషనుచిన్న చూపు చూడ్డం, సామాజిక శాస్త్రాల అవసరం లేదని ఒక దుష్టసంస్కృతి మూడు దశాబ్దాలుగా ప్రబలింది. ఫలితంగా విద్యార్థులలో నైతిక విలువలు, సామాజిక విలువలు పతన మవుతున్నాయి. మానవుడు సంఘజీవి అనే విషయం మరుగున పడింది. శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం అవసరమే అంత మాత్రాన ఇతర విషయాలను నిర్లక్ష్యం చేయమని కాదు. ఏవో కొన్నిచోట్ల మొక్కుబడిగా కౌన్సిలింగ్ క్లాసులు నిర్వహిస్తారు కానీ విద్యార్థి మానసిక వికాసానికి చర్యలు ఏమి చేపట్టరు. కొంతమంది విజయ గాథలు చెప్పి చేతులు దులుపుకోవడంకాదు. విద్యార్థుల ప్రవర్తనను, వారి కదలికలను, ఆలోచన సరళిని అనుక్షణం గమనిస్తుం డాలి. వారి బలాలను బలహీనతలను గమనించి వారికి సరైన దిశలో ప్రోత్సాహం కల్పించాలి. భాషాశాస్త్రాలను గుర్తెరిగేలా చే యాలి. సంగీతం, నాట్యం, చిత్రలేఖం లాంటి కళలు వారికి మానసిక వికాసాన్ని కలుగజేస్తాయి. వాటిలో తప్పని సరిగా ప్రతి విద్యార్థి పాల్గొనేలా చేయాలి. కళాశాల విద్యా స్థాయికి వచ్చిన విద్యార్థులకు కూడా దినపత్రికలు చదవడం లేదా మంచి పుస్తకాలు చదవడం అలవాటు కావడంలేదు. విద్యార్థి ఆసక్తులు అభిలాషలను గుర్తించి ఆ విషయాల్లో వారికిశిక్షణ ఇవ్వాలి. లేకపోతే విద్యార్థి ఎటుకాకుండా అవుతాడు.కొన్ని సార్లు సమాజానికి భారం అవుతాడు. సంఘవ్యతిరేక శక్తి కూడా కావచ్చు. అలాంటి విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులదే. ●

# ప్రభుత్వ పథకాలతో రైతన్నకు ఊరట లభించేనా?


డాక్టర్ కందగట్ల శ్రవణ్ కుమార్

కేం ద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి మంచి కార్యక్రమాలను చేపట్టాలని నూతన సంవత్సరం సందర్భంగా కేబినేట్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం హర్షణీయం. కొత్త సంవత్సరంలో మొదట రైతులకు సంబంధించినటువంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం వల్ల రైతులకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత తెలుస్తుంది. ఇదే స్ఫూర్తిని ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ ఇటీవలి నిర్ణయాలలో ప్రధానంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ఆరు నుంచి పదివేలకు పెంచడం,అదేవిధంగా ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత పంటల బీమా స్కీమ్‌లని కూడా పొడిగించడం 3850 కోట్లతో వన్ టైం ప్రత్యేక ప్యాకేజీ ఇలాంటి ప్రధానమైనటువంటి క్యాబినెట్ నిర్ణయాలు రైతులకు మరింత ఉపయోగపడే విధంగా ఉన్నాయని అర్థమవుతుంది. మన దేశానికి వెన్నెముక రైతే కాబట్టి రైతు సంక్షేమానికి ఎంత కృషిచేసినా, ఎన్ని నిధులను కేటాయించిన తక్కువనే చెప్పాలి. కానీ ప్రభుత్వం ఎప్పుడు రైతు సంక్షేమానికి కట్టుబడి ఉండాలని అదేవిధంగా భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టే విధంగా రైతుల ఆదాయాలు రెట్టింపు చేసేవిధంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రతి రైతు కోరుకుంటున్నాడు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం కూడా మంచి పరిణామంగా చెప్పవచ్చు. కేంద్ర నిర్ణయాలలో ఎరువులకు సంబంధించినటువంటి డిఏపిపై సబ్సిడీ పొడిగించాలని, ప్రతి డీఏపీ బస్తాపై పడే అదనపు భారాన్ని కేంద్రం భరించాలని, పంటల నష్టపోయిన రైతులకు బీమా పరిహారం అందించే పసల్ బీమా యోజనను 2025-26 వరకు పొడిగించాలని నిర్ణయాలు తీసుకోవడం, టెక్నాలజీతో పంట నష్టాన్ని అంచనా వేసే విధానాన్ని కూడా తీసుకురావడం, ఇప్పటికే ఇది ఈ టెక్నాలజీ విధానం ఏపీ, అస్సాం, హర్యానా, యూపీ లాంటి తొమ్మిది రాష్ట్రాల్లో అందుబాటులో ఉంది. ఈ విధానం దేశంలో అన్ని రాష్ట్రాలకు విస్తరించే విధంగా తీసుకువచ్చే విధంగా కృషి చేయాలి. దేశంలో రైతులు పండిస్తున్నటువంటి వివిధ రకాలైనటువంటి పంటలకు మద్దతు ధరలు మరింత పెంచాల్సినటువంటి అవసరం ఉంది. అదేవిధంగా రైతులకు సంబంధించినటువంటి



ఆదాయాలను రెట్టింపు చేసే విధానాలను, మరిన్ని కార్యక్రమాలను కూడా చేపట్టాల్సినటువంటి అవసరం ఉంది. దేశ జనాభాలో రానురాను వ్యవసాయంపై ఆధారపడేటువంటి జనాభా శాతం తగ్గుతుంది. కానీ దేశ జిడిపిలో వ్యవసాయం పాత్ర అత్యంత కీలకమైనది. అదేవిధంగా గ్రామీణ అభివృద్ధిలో కూడా వ్యవసాయం పాత్ర అతి ముఖ్యమైనది. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పలు పంటల మద్దతు ధరలని పెంచింది. అదేవిధంగా రైతుల పెట్టుబడి, ఖర్చులు పెరిగాయి కాబట్టి రైతుల పరిస్థితులు అభిమతం బట్టి అన్ని పంటల మద్దతు ధరని మరింత పెంచాల్సిన అవరసం ఉంది. ముఖ్యంగా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వానికి ఉన్నటువంటి సంబంధాల ఆధారంగా గతంలో పి.యం కిసాన్ సమ్మాన్ నిధి మినహా కొన్ని కేంద్ర ప్రభుత్వ సంబంధించినటువంటి పథకాలు కార్యక్రమాలు కొన్ని రాష్ట్రాల్లో అమలు కాలేదు. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సఖ్యతతో రైతులకు సంబంధించినటువంటి అన్ని రకాల పథకాలను అమలు అయ్యేవిధంగా ప్రతి రైతుకి లబ్ధి చేయకూర్చే విధంగా అమలు చేయాలి. కొన్నికొన్ని పథకాలపై రైతులకి అవగాహన లేదు. ఎందుకంటే అవి మనరాష్ట్రంలో గతప్రభుత్వం హయంలోఅమలు కాలేదు, అమలు అయితే వాటిపై రైతులకి సమా చారం, అవగాహన ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు కేంద్ర పథకాల్ని అమలు చేయడంలో ప్రధానమైన దృష్టి పెట్టాల్సిన అవసరంఉంది. ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం కేంద్ర పథకాల్ని అమలు చేయడానికి కృషి చేస్తుంది. కానీ ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకం కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలు చేసేవిధంగా చర్యలు అవసరం. అదేవిధంగా రాష్ట్రంలో రైతు భరోసా వెంటనే అమలు చేయాలి. అందుకు సంబంధించిన అంశాల రూపకల్పనలో ప్రభుత్వం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా సంబంధించినటువంటి విధివిధానాలను విడుదల చేసి రైతులకు ప్రతి సీజన్లో ఆర్థిక సాయం అందించే విధంగా ఎటువంటి షరతులులేకుండా రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా విధానాలు రూపొందించాలి. గతంలో జరిగినటువంటి రైతుబంధులో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకులకు,సినిమా నటులకి, ఎక్కువ డబ్బున్నటువంటి ధనవంతులకు రైతు భరోసాఇవ్వకుండా సన్న, మధ్యకారు పెద్ద రైతులను దృష్టిలో పెట్టుకొని పండించే వారికి రైతు భరోసా అందించి, రైతులకి అన్ని విధాలా మరింత సహకరించాలి. ●

# ప్రజావాక్కు



## సీనియర్ సిటిజన్ల సమస్యలు తీర్చాలి

సంవత్సరాలు కాలగర్భంలోకలసిపోతున్నాయి.సీనియర్ సిటిజన్లన్యాయమైన కోరికలుకొండెక్కిపోతున్నాయి. ముఖ్యంగా కొన్నింటిని కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలి.మొదటిది రైళ్లలోతిరిగి టిక్కెట్ ధరలలో రాయితీలుపునరుద్ధరించాలి.రెండవదిఆయుష్మాన్ భారత్ కార్డులు తెలంగాణాలో మాత్రం డెలివరీ కావడం లేదు. పక్కనున్న ఆంధ్రలోఇస్తున్నారు.ఇక అతి ముఖ్యమైనది, జీవించడానికి అవసరమైనది ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ 95వలన గతపాతికేళ్లుగా పొందుతున్న వెయ్యి రూపాయల పెన్షన్ను పదివేలకు పెంచాలి. ఇందుకోసం ఎన్నో విన్నపాలు ఆందోళనలు చేసినా కేంద్ర ప్రభుత్వంలో ఏ మాత్రంకదలిక రాలేదు.ఈనూతన సంవత్సరంలో సీనియర్‌సిటిజన్లకుఅంతామంచేజరుగుతుందని ఆశిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అమలు అవుతున్న పురా ప్రణాళిక

2007లో కలాం ప్రతిపాదించిన పురా ప్రణాళిక అమలు అవుతున్నట్టే కనిపిస్తున్నది.అంతమాత్రమేకాదు దేశంలోని పల్లెలకుఅనుసంధానం చేస్తూ రహదారుల నిర్మాణం పెద్ద ఎత్తున ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో జరగడం ఒకగుణాత్మకమార్పు.ఇకపోతే ఇది వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కోసమే తెచ్చిన ఎలెక్ట్రోనామిక్ నాము మార్కెట్లు పథకంకి వస్తుంది. ఇక నియోజవర్గాలలో మెడికల్ కాలేజీల ఫార్మేషన్ ఇంజనీరింగ్ కాలేజీలు ఫార్మేషన్ చేయడం ద్వారా విద్యకిందిస్థాయీ లేదా గ్రామీణస్థాయీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారావిద్య అందుబాటులోకి రావడంద్వారా నైపుణ్యఅభివృద్ధి కేంద్రాల స్థాపనతోమౌలికసదుపాయాలుగ్రామాలకూడా విస్తరించాయి.

-భారత అవినాష్, జనగామ

## క్షేత్ర స్థాయి పర్యటనలు అవశ్యం!

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌నెలలో పధ్నాలుగు రోజులు పేషీసిబ్బందితో సహాక్షేత్రస్థాయిపర్యటనలకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం. పదవిచేపట్టిన ఆరు నెలలలోనే క్షేత్రస్థాయిలో పర్యటనలుచేస్తేనే సమస్యలు పరిష్కారంఅవుతాయన్న వాస్తవాన్నితెలుసుకోవడం సంతోషకరం.ముఖ్యమంత్రితో సహామంత్రులందరూ ఈ విధంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టాలి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## మితిమీరిన వేగం

ఈ మధ్య కాలంలో యువత బైక్ లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేకప్రమాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖ వారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగంతో తమమోటార్ బైక్‌లను నడుపుతూ పలు ప్రమాదాలకు కారణమవుతున్నారు.దీనితోపాటు వేగ నిబంధనలను అతిక్రమించడం,సెల్‌ఫోన్ డ్రైవింగ్, ముగ్గురు, నలుగురు ప్రయాణించడం వంటివి సర్వసాధారణమైపోయాయి. ఇటువంటి విన్యాసాల వలన అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డు మీద నడిచే పాదచారులను, వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టి వేస్తుండటం శోచనీయం. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తుల కోసం ప్రభుత్వం మరింత కఠినమైనచట్టాలను ఆమోదించాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## తీరు మారని యాజమాన్యాలు

జీహెచ్ఎంసీ ఆహార భద్రతా అధికారులు, హోటళ్లు, రెస్టారెంట్లలో ఎన్నిసార్లు తనిఖీలుచేసినా వాటి తీరుమారటం లేదు. కుళ్లిపోయిన కూరగాయలు, కుళ్లినమాంసం, కాలంచెల్లిన మసాలాలు వాడుతున్నారు. కొన్ని ఆహార పదార్థాలలో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలుపుతున్నారు. కిచెన్‌లో బొద్దింకలు, యధేచ్ఛగా సంచరిస్తున్నాయి. కిచెన్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండి అక్కడే ఆహారాన్ని తయారుచేస్తున్నారు. హోటళ్ల యాజమాన్యాలు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు.కనీసం ఇప్పటికైనా తీరు మార్చుకొని కస్టమర్లకు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి ఇవ్వాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## కబ్జాకు గురైన ఇళ్ల స్థలాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం ఈ జనవరి 4వ తేదీన జరగనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల ఇండ్లస్థలాలనుకబ్జాచేసిన వారినుండి తిరిగి ఇప్పించాలి. వికలాంగుల ఇండ్ల స్థలాలలో దౌర్జన్యంగా మరుగుదొడ్లు స్నానపు గదులునిర్మించారు. అయినా కూడా 2 సంవత్సరాలు గడుస్తున్నా కూడా భూకబ్జాదారులు నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడం లేదు.

-రాపాక రవీందర్, జనగాం

# చేగువేరా, వివేకానంద బాటలోనే పవ'నిజం'!



ఫిజిక్స్
అరుణ్ కుమార్

జ యాపజయాలకు సంబంధం లేకుండా దాదాపు మూడు దశాబ్దాలుగా సామాన్య ప్రజానీకం మొద లు, సినీరాజకీయ ప్రముఖులతోపాటు నేటి మనదేశ ప్రధాని దాకా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి విస్తృత ప్రచారంలో ఉన్న ఓ అభిప్రాయం ఇది. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో శాసన సభ్యునిగా పోటీ చేసి రెండుస్థానాల్లో ఓటమి చెందినా, జనసేన పార్టీ ఘోర పరాజయం పాలైన ఆనాటి ప్రభుత్వ పాలనపై నిరసనగా ర్యాలీల్లో, సభల్లో, సమావేశాల్లో పవన్ పిలుపుకు లక్షల్లో జనం కదిలిరావటం ఆయనకున్న క్రేజ్‌కు ఓ నిదర్శనం. సినిమాల్లో వేషాలేసుకునేవారికి రాజకీయాలు ఎందుకని కొందరు,రాజకీయాలు నడుపుతూ సినిమాలు ఎందుకని మరికొందరు మాటల తూటాలతో దాడిచేస్తున్నా పవన్ తన ప్రయాణాన్ని మాత్రం రెండు రంగాల్లో విజయవంతంగానే కొనసాగిస్తున్నారు.పేదప్రజలకు తన 'పవర్'తో బాసటగా నిలుస్తూనే తన అభిమానులకు 'స్టార్'గానే ప్రకాశిస్తున్నారు. మొత్తానికి ప'వన్' పవర్ స్టార్ గానే కొనసాగుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ నాయ కత్వంలోని జనసేన పార్టీ సృష్టించిన ప్రభంజనం అందరికీ తెలిసిందే. 100 సక్సెస్ రేటుతో రాజకీయంగా ఆసక్తిని కల్గించింది. చంద్రబాబు నాయుడు రాజకీయ చతురతను, అనుభవాన్ని గౌరవిస్తూ పవన్ తనే స్వయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరును సవి నయంగా ప్రతిపాదించారు. తదనంతరం ప్రస్తుతం డిప్యూటీ సీఎం హోదాలో పవన్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తాగునీటి సరఫరా శాఖతోపాటు పర్యావరణ, అటవీశాఖ, సైన్స్‌అండ్ టెక్నాలజీ వంటి ప్రముఖ శాఖలకు మంత్రిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు తనదైన పంథాలో ముందుకు సాగుతుండగా పవన్ తన మార్క్ రాజకీయ సినిమాతో అడుగులు వేస్తున్నారు. ఆద్యంతం ప్రజాసేవలో ప్రజా సమస్యలపై తన సమయాన్ని సద్వినియోగం చేస్తున్నారు. గ్రామాలే ఈ దేశపు పట్టుకొమ్మలు అన్న మహాత్ముడి మాటలను నమ్మి తన ఆలోచనలను, ఆదర్శాలను గ్రామ స్థాయి నుంచి తీసుకువెళ్లాలనే దార్శనికతతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే సామాన్యునికి సైతం సైన్స్‌అండ్ టెక్నాలజీ అందాలనే లక్ష్యంతోనే పవన్ కీలకమైన మంత్రిత్వ శాఖలను బాధ్యతగా తీసుకున్నారని చెప్పవచ్చు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక ప్రభుత్వ బడ్జెట్‌తోపాటు తన సొంత డబ్బులను ఖర్చుచేస్తున్నారు. అన్నీకోల్పోయి ఆవాసం లేక, ఆకలితో అలమటిస్తున్న వరద బాధితులను ఆదుకునే సందర్భంగా కూడా ఎప్పటిలానే తనలోని మానవత్వంను చూపి అందరికీ ఆదర్శమయ్యారు. అడవుల పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలకోసం వ్యూహాలు రచిస్తున్నారు. గత ప్రభుత్వంలో తప్పిపోయిన అమ్మాయిలను వారి కుటుంబాలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో ముఖ్యంగా ఆడవారిపై ఇష్టానుసారంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిపై, మాదకద్రవ్యాల సరఫరా వినియోగంపై రియల్ హీరోలా ఉక్కుపాదం మోపుతున్నారు. ఎంతటి వారైనా సరే వదిలేదే లేదు అనేలా 'లా అండ్ ఆర్డర్' విషయంలో పవన్ చాలా సీరియస్‌గా వున్నట్లు స్వయంగా చంద్రబాబే అసెంబ్లీ సమావేశాల సాక్షి గా ప్రకటించారు. ఇక ఈ మధ్య కాకినాడ పోర్ట్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఆయన నడత, నడకమాట తీరు దృశ్యాలు సోషల్ మీడియాలో ఒరెంజ్‌లో వైరల్ అయ్యాయి. అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి.ఓ ప్రక్క జనసేన పార్టీను ప్రజలకు దగ్గర చేస్తూనే, ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కూడా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగిస్తూ తనదైన పవ'నిజాన్ని' ప్రదర్శిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా ప్రధానమంత్రి మోడీకి సన్నిహితుడైన వ్యక్తిగా కూడా పవన్ దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ పోషించిన పాత్రపై జాతీయ మీడియా ప్రత్యేకంగా ప్రశంసించింది. మోడీ నాయకత్వాన్ని దశాబ్దంకు పైగా సంపూర్ణంగా సమర్థిస్తూ వస్తున్న 'పవన్' నీతి, నిజాయితీ సమర్థత పైన మోడీకి ప్రత్యేక అభిమానం వుంది. ముఖ్యంగా పవన్‌లోని దేశభక్తి, నిరాడంబర జీవన విధానం, పేదప్రజల జీవితాల్లో మార్పు కోసం ఆయన పడే తాపత్రయం వంటి తదితర అంశాల వల్ల ఆయనంటే మోడీకి ప్రత్యేక అభిమానం.అందుకే నేటి దేశ రాజకీయాల్లో సంచలనంగా మారిన "సనాతన ధర్మం"అంశంపై పవన్ స్పందన దేశ రాజకీయాలను సైతం ఆకర్షించింది. మా దేవాలయాలను కాపాడుకుంటూ,మా ధర్మాన్ని అనుసరిస్తూ జాతి సమగ్రతను కాపాడుతూ దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తామని పవన్ చేసిన ప్రసంగాలు నేటిఆధునిక యువత ఆలోచనల్ని ప్రభావితం చేస్తున్నాయి.స్వేచ్ఛ,సమానత్వాలపై చేగువేరా, భగత్ సింగ్ ఆదర్శాలతో పోరాటం చేస్తూనే వివేకానంద, గాంధీజీ, అంబేద్కర్ వంటి మహానుభావుల కలలసౌధం కోసం తన వంతు అలుపెరగని ప్రయత్నంచేస్తున్నారు.అప్పట్లో సినిమా రంగంలో అశేషప్రజానీకం అభిమానం పొందుతూనే,తెలుగు వారి ఆత్మగౌరవం పేరిట ఎన్‌టిఆర్ తెలుగు దేశం పార్టీ స్థాపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు రూపాయల బియ్యంతో పేదోడి ఆకలిని తీర్చి,దేశ రాజకీయాల్లో సంచలనంగా మారారు. అదేవిధంగా సినిమాల్లో కనీసం కొంతసేపైనా పవన్ కనిపిస్తేచాలు అని కొన్ని సంవత్సరాలు వేచి చూసే అసంఖ్యాక అభిమానులు,కోట్లమంది ప్రేక్షకులు ఇష్టపడే 'చిరంజీవి' స్థాయి వున్న సినీహీరో అన్నీ వదిలేసి ప్రజాసేవకై జనసేన పార్టీని స్థాపించి ఎన్నో అవరోధాలను, అవమానాలను,అపజయాలను అధిగమించి నేడు డిప్యూటీ సీఎంగా వుంటూ దేశ రాజకీయాల్లో ప్రముఖంగా కనిపిస్తున్నారు. తెలంగాణలో కూడా భాజపాతో కలిసి పవన్ జనసేనను ప్రజల్లోకి తీసుకెళ్తారని, త్వరలోనే కేంద్ర కేబినేట్‌లో కూడా చేరుతారనే ఊహాగానాలు వివిధ ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా ప్రస్తుతం వినిపిస్తున్నాయి. ఏంజరుగుతుందో కాలమే నిర్ణయించాలి. పవన్ నటించిన ఓ సినిమాలోవిలన్ పాత్ర పవన్ పాత్ర నుద్దేశించి 'ఏ సామాన్య జనం కోసం నువ్వు పోరాడుతున్నావో ఆ జనమే నిన్ను ఒంటరిగా వదిలేసి వెళ్లిపోతారు అంటాడు! అప్పుడు పవన్‌పాత్ర స్పందిస్తూ వాళ్ళు నావెంట వున్నా,లేకున్నా నేను వారికోసం వాళ్ల వెంటే వుంటా! అంటాడు. అందుకేనేమో రెండు స్థానాల్లో ఓడించినప్పటికీ కోట్లు సంపాదించే తన విలువైన సమయాన్ని తనను ఓడించిన ప్రజలకోసమే కేటాయించాడు. ప్రస్తుతం బాధ్యతగల పదవిలో వున్న పవన్‌ప్రజాసేవలోరాజధాని పనులు పూర్తి గాని రాష్ట్రం కోసం, 2047 వికసిత భారత్ కోసం ఎంతవరకు శ్రమిస్తారో, పేదరికపు చావులు లేని ఈ దేశ నిర్మాణంలో ఎలాంటి పాత్రపోషిస్తారో వేచిచూద్దాం. ●

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ట్రాఫిక్ మళ్ళింపుపై అధికారులతో కలెక్టరు సమావేశం

**గుంటూరు,జనవరి 2,ప్రభాతవార్త :** నగరంలో శంకర్‌విలాస్ వద్దరైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ సమయంలో వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యామ్నాయ రహదారులకు ట్రాఫిక్ మళ్ళింపుకు పకడ్బంది ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు



.గురువారం కలెక్టరేట్ లోని విసి హాల్లో కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్పీ సతీష్‌కుమార్,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులతో కలసి శంకర్‌విలాస్ వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ సమయంలో నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు మార్గాలపై నగరపాలకసంస థ, పోలీస్,రైల్వే అధికారులతో సమావేశం నిర్వహించారు.రహదారులను మ్యాప్‌ల ద్వారా కలెక్టర్‌కి ఎస్పీ సతీష్‌కుమార్,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు వివరించారు. ప్రాధమిక ప్లానింగ్ ప్రకారం అమరావతి రోడ్డునుంచి వచ్చే ఆర్ టీసీ వాహనాలు,భారి వాహనాలు ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా బస్టాండ్ వైపుకు,లైట్ మోటార్ వాహనాలు పొట్టి శ్రీరాములు నగర్ జంక్షన్ నుంచి మూడు వంతెనల వైపుకు,లక్ష్మీపురం వైపు నుంచి వచ్చే వాహనాలు లాడ్జి సెంటర్ నుంచి కంకరగుంట ఆర్వోబి వైపుకు,పాఠశాల బస్సులు,ఇతర అత్యవసర భారీ వాహనాలు కంకరగుంట ఓవర్‌బ్రిడ్జి మీద నుండి గుజ్జనగుండ్ల వైపుకు మళ్ళించాలని నిర్ణయించారు.ఈ సందర భంగా కలెక్టర్ మాట్లాడుతూ శంకర్ విలాస్‌వద్ద నూతనంగా నిర్మించే రైల ఓవర్‌బ్రిడ్జి ఎలైన్‌మెంట్ డిజైన్లు ఫైనల్ అయినందున నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్ళించేందుకు నిర్ధేశించిన రహదారుల విస్తరణ,అభివృద్ధికి మున్సిపల్,ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పాత బ్రిడ్జి కూల్చివేసిన వెంటనే రహదారి విస్తరణ చేసినప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో మూసి వేసిన బ్రాడీపేట 14వ అడ్డరోడ్డు రైల్వే గేటును తిరిగి ఓపెన్ చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని రైల్వే అధి కారులకు సూచించారు.సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాసమూర్తి,ట్రాఫిక్ డిఎస్పీలు సీతారామయ్య, రమేష్,డివిజనల్ రైల్వే అసిస్టెంట్ ఆపరేటింగ్ మేనేజర్ ముఖేష్‌సింగ్, ఆర్ అండ్ బి ఈఈ విశ్వనాథరెడ్డి,నగరపాలక సంస్థ సిటి ప్లానర్ రాంబాబు,సీఐలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త



# సైబర్ నేరగాళ్ళ అరెస్టు

- చుండూరుపోలీస్ స్టేషన్‌లో 74లక్షల సైబర్ మోసం కేసు నమోదు
- డిజిటల్ అరెస్ట్ అనేది లేదు,బయబ్రంతులకు గుర్రై నమ్మి మోసపోవద్దు
- చుండూరుకేసులో రాజస్థాన్ రాష్ట్రానికిచెందిన ఇద్దరుసైబర్ నేరస్థుల అరెస్టు

**బాపట్ల,,ప్రభాతవార్త:** సైబర్(డిజిటల్ అరెస్ట్) నేరస్తులను బాపట్ల జిల్లా పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరస్థుల అరెస్ట్ వివరాలను గురువారం వివరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్‌డూడి మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేది లేదని,బయభ్రాంతులకు గుర్రై నమ్మి మోసపోవద్దన్నారు.సైబర్ (డిజిటల్ అరెస్ట్)లో నేరస్థులను ఇద్దరు అరెస్ట్ చేసి వారి వద్దనుంచి రూ.7లక్షల నగదు,24 ఏటిఎం కార్డులు,11 చెక్ పుస్తకాలు,4 మొబైల్ ఫోన్స్ స్వాదీనం చేసుకున్నామన్నారు. అంతేకాక వారి ఖాతాలలో రూ.17లక్షల90వేల680 నగదను స్తంభింప చేశామన్నారు. బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ పరిదిలో వేటపాలెం గ్రామానికి చెందిన లక్ష్మి వరప్రసాద్(రిటైర్ట్ ప్రొఫెసర్)ను మీడియా ద్వారా సిబిఐ అధికారినని చెప్పి అతని పై మనీ లాండరింగ్ కేసు నమోదు అయినదని బెదరించి సదరు కెసు నుండి బయట పడాలి అంటే డబ్బులు ఖర్చు అవుతాయని బెదిరించి మోసపూరితముగా రూ.74లక్షలు వేయించుకొని మోసం చేశారని డిసెంబర్ 3వ తేదిన చూండురు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.బాదితుడి ఫిర్యాదు మేరకు బాపట్ల జిల్లా టెక్నికల్ బృందం బ్యాంకు వారితో కోఆర్డినేట్ చేసి రూ.17లక్షల 90వేల680నగదును ఫ్రీజ్ చేయటం జరిగిన్నారు.మిగతా ఐదు బ్యాంకుల ఖాతాలను వాటి నుండి వేరు చేసి వేరువేరు ఎకౌంటులకు నగదు బదిలి చేశారు.దినిలో ముద్దాయిలు రాజస్థాన్ ముంబాయిలో ఉన్నట్లు గుర్తించామన్నారు.సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని చూండురు కేసును సవాల్‌గా తీసుకొని బృందాలుగా తయారు చేసి నిందితులను ఎంతో చాకచక్యంగా అరెస్ట్ చేశామన్నారు.బాపట్ల ఐటి కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో టెక్నికల్ బృందం ఇచ్చిన



సమాచారం మేరకు చూండురు సిఐ శ్రీనివాసరావు నేతృత్వంలో బృందాన్ని రాజస్థాన్ రాష్టానికి ఆర్ఐ శ్రీకాంత్ నేతృత్వంలో మరోక బృందాన్ని ముంబాయ్ పంపించామన్నారు.రాజస్థాన్ వెళ్ళిన బృందం ఏ3ని పట్టుకొని రూ.2లక్షలు ఎ4శ్రావణ్ కుమార్‌ను పట్టుకొని అతని వద్ద రూ.5లక్షలు రికవరీ చేశామన్నారు.ముద్దాయిల ఎకౌంట్‌లను చెక్ చేయగా దేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహరాష్ట్ర,వెస్ట్ బెంగాల్,ఒడిసా,గుజరాత్,తెలంగాణ,రాజస్థాన్ మొత్తం ఎనిమిది రాష్ట్రాలలో 12పోలీస్‌స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలకు పాల్పడినట్లు గుర్తించామన్నారు. ఈకేసులో ముద్దాయిల నుంచి వారి ఖాతాలలో సుమారు రూ.17లక్షల90వేల 680ల నగదు స్తంబింపచేశామన్నారు.చూండురు కేసులో డబ్బులు నగదు బదిలి అయిన ఖాతాలను విచారణలో భాగంగా ఎన్‌సి ఆర్‌బి పోర్టల్‌ను పరిశీలించినప్పుడు వారి పై 18రాష్ట్రాలలో 39జిల్లాలో 43పోలీస్‌స్టేషన్‌లలో సుమారు రూ.10కోట్ల రూపాయలు మోసం చేసినట్లు నిందితుల 5ఖాతాలలోసూమారు 12కోట్ల30లక్షల రూపాయల నగదు బదిలీ అయ్యినట్లు గుర్తించామన్నారు.మిగిలిన ముద్దాయిల గురించి దర్యాప్తు కొనసాగుతుందని మిగిలిన ముద్దాయిలను త్వరలోనే పట్టుకుంటామన్నారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డిజిటల్ అరెస్ట్ లేదని భయభ్రాంతులకు గురిఅవ్వద్దన్నారు.సైబర్ నేరస్థులు రకరకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఇటువంటి మోసాలు అరికట్టేందుకు నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.సైబర్ నేరాలకు గురిఅయినట్లయితే వెంటనే 1930కు కాల్ చేయాలని సహయం చేయటానికి బాపట్ల టెక్నికల్ బృందం ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు.కేసు చేదనలో విశేష కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను,ఐటి కోర్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఎంపి కృష్ణదేవరాయలను సన్మానించిన కూటమి నేతలు

**కారంపూడి, జనవరి 2 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణం నుంచి వెల్దుర్తి మండలానికి వెళ్తున్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను కారంపూడి కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య ఎంపీకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, గోరంట్ల నాగేశ్వరరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, ఎస్పీఆర్ కృష్ణ, తుపాకుల రత్తయ్య, కాసుల శంకర్, వల్లెపు బాబు, సాగర్, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సంజీవిని

## -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,జనవరి2,ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్యం చేయించుకు నేందుకు ఆర్థికస్థోమత లేని పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఒక సంజీవినిగా పని చేస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 68లక్షల చెక్కులను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి జీ.వీ పార్టీ కార్యాలయం



నందు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో అండగా ఉంటుదన్నారు. గత వైకాపా పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి పూర్తిగా దుర్వినియోగం, నిర్వీర్యం అయిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం,ఆరోగ్యం అందించేందుకుగాను సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత వ్ం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబాలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :** " తెలుగు జాతీయ దినపత్రిక వార్త" 2025వ సంవత్సరపు నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర మాజీమంత్రి, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



గురువారం ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కన్నా క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన "వార్త దినపత్రిక" క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త దినపత్రిక పాత్రికేయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అదే విధంగా భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా వార్త దినపత్రిక యాజమాన్యం, పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, సత్తెనపల్లి మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మక్కపాటి రామచంద్రరావు, టిడిపి నాయకులు సాగి శ్రీనివాసరావు, కుమ్మరి దస్తగిరి, వార్త దినపత్రిక సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌ఛార్జి పొత్తూరి వెంకటేశ్వర్లు, నకరికల్లు రిపోర్టర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు (నాని) తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున కొండను సందర్శించిన విదేశీ బౌద్ధ పరిశోధకులు

**విజయపురిసౌత్, జనవరి 2 ప్రభాతవార్త:** ప్రముఖ పర్యాటక కేంద్రం నాగార్జునకొండను విదేశీ బౌద్ధ పరిశోధకులు గురువారం



సందర్శించారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, హాంకాంగ్, తైవాన్ దేశాలకు చెందిన బౌద్ధ పరిశోధకులకు పురావస్తు పరిశోధకుడు, బుద్ధవనం కన్సల్టెంట్, ప్లీచ్ ఇండియా సీఈఓ డా॥ ఈమని శివనాగిరెడ్డి వివరించారు. నాగార్జునసాగర్‌లోని తెలంగాణ పర్యటక అభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నాగార్జునకొండకు వచ్చిన న్యూజిలాండ్‌కు చెందిన ప్రొఫెసర్ సారా, ఆస్ట్రేలియాకు చెందిన ప్రొఫెసర్ జాఫ్రియా, హాంకాంగ్, తైవాన్లకు చెందిన ముగ్గురు పరిశోధకులకు శివనాగిరెడ్డి నాగార్జునకొండ మ్యూజియంలోని బౌద్ధ శిల్పాలు, శాసనాలు, చైత్యాలు, విహారాలు, వైదిక క్రతు వేదికలు, శ్రీపర్వత విజయపురిలోని ఇక్ష్వాకుల కట్టడాలు, ఆచార్య నాగార్జునుని రచనల గురించిన చారిత్రక వివరాలను తెలియజేశారు. మ్యూజియం అధికారి కమల్ హసన్ బౌద్ధ పరిశోధకులకు నాగార్జునకొండ తవ్వకాలు, మ్యూజియం నిర్మాణానికి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆమోదం పురావస్తు అధికారి డాక్టర్ ఆర్.సుబ్రహ్మణ్యం కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం, అధికారులు డి.ఆర్.శ్యాంసుందర్‌రావు, డాక్టర్ రవిచంద్ర పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టిన ఎంపి,ఎమ్మెల్యే

మాచర్ల, జనవరి 2 ప్రభాతవార్త: పల్నాడులో హైవే రోడ్లకు రూ.4 వేల కోట్లు మంజూరయినట్లు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గురువారం మాచర్ల నియోజకవర్గంలోని చేరుకునేలా రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో మూడేళ్లలో ఈ పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ



వెల్దుర్తిలో మండలంలో పలు అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు. వెల్దుర్తికి చేరుకున్న ఎంపీ కృష్ణదేవరాయలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితోపాటు మండల తెదేపా నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. వరికపూడిసెల ప్రాజెక్టును చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. దుర్గి దగ్గర లెదర్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తాన్నారు. ఏ ప్రాజెక్టు పూర్తికావాలన్నా రహదారులు బాగుంటే, పట్టణాలు, గ్రామాలు, పల్లెలు బాగుపడతాయన్నారు. ముఖ్యంగా ఇక్కడి రైతులు మిర్చి, పొగాకు, పత్తి పండిస్తున్నారు. వీటిని రవాణా చేయడానికి రవాణా సదుపాయాలు బాగుండాలన్నారు. మంచి పెట్టుబడులు రావాలన్నా, పరిశ్రమలు రావాలన్నా ఇక్కడి నుంచి రవాణా, రోడ్లు ఎలా ఉన్నాయనేది చూస్తారన్నారు. రోడ్లు బాగుంటే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయన్నారు. నేషనల్ హైవే పనులను వెల్దుర్తి మండలంలో జరుగుతున్నాయన్నారు. ప్రతి గ్రామం నుంచి అరగంటలో హైవే శ్రీకృష్ణదేవరాయల చొరవతో హైవే రహదారుల నిర్మాణం సకాలంలో పూర్తవుతున్నాయన్నారు. మరో సంవత్సరంలో నియోజకవర్గంలో పనులు పూర్తవుతాయన్నారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గ ప్రాంత అభివృద్ధికి ఎంపీ కృషి చేస్తున్నారన్నారు. వారి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు వారి సహకారాలను ఎప్పుడూ మర్చిపోరన్నారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, గోరంట్ల నాగేశ్వరరావు, మండల తెదేపా నాయకులు, మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, ఎనుముల కేశవరెడ్డి, 7వ వార్డు మాజీ కౌన్సిలర్ మద్దిగపు వెంకట్రామిరెడ్డి, కజ్జం సైదయ్య, కంభంపాటి అనిల్, జూలకంటి అక్కిరెడ్డి, వజ్రంనాయక్, తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 2,ప్రభాతవార్త :** మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుతూ నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని మున్సిపల్ కమీషనర్



ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన పటమట,బందరురోడ్డు,వారధి,నేషనల్ హైవే,లబ్బీపేట వాటర్ ట్యాంక్,ఆర్టీసి లేబర్ కాలని,నైజాం గేట్ తదితర ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్బీపేట లోని వాటర్ టా ్యంకు,గవర్నర్‌పేట వద్ద ఉన్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించి మరుగుదొడ్లన్నింటిలోనూ ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోవాల న్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులందరూ పర్యవేక్షిస్తూ చెత్త సేకరణ నిత్యం జరిగేటట్లు చూసుకోవాలన్నారు. 44వ డివిజన్‌లో,ఆర్టీసి లేబర్ కాలనీలో ఉన్న ఔట్‌ఫాల్ డ్రైన్‌ను పరిశీలించారు. త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 55వ డివిజన్‌లోని నైజాం గేటు వద్ద ఉన్న ఔట్‌ఫాల్ డ్రైన్‌ను పరిశీలించి రైల్వే వారి సమన్వయంతో ఔట్‌ఫాల్ డ్రైన్‌ను నిర్మించాలన్నారు. విశాలాంధ్ర రోడ్డు వద్ద గల సెంట్రల్ డివైడర్‌ను పరిశీలించి,నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రదేశంలో డివైడర్ ఎత్తును పెంచి,డివైడర్‌లో పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణం లోని కాలుష్య శాతాన్ని తగ్గించే విధంగా అవకాశం ఉన్న ప్రతి చోట పచ్చదనాన్ని పెంచాలని,ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్,ఇన్‌ఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యన్నారాయణ, పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి,సామ్రాజ్యం పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఎంపిడిఓను నియమించాలి

**ఎ కొండూరు, జనవరి 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ ఎంపిడిఓను నియమించాలని మండల ప్రాంత ప్రజలు, వివిధ వర్గాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఈ మండలానికి నియమించిన మహిళ ఎంపిడిఓ అకాలమృతి చెందటంతో ఆమె స్థానంలో విస్సన్నపేట ఎంపిడిఓను ఇన్‌చార్జ్‌గా నియమించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక మండలంలోనే పనిఒత్తిడి ఎక్కువగా వున్న ఈ సమయంలో ఒకే ఎంపిడిఓ రెండు మండలాలకు ఎండిఓగా పనిచేయడం శక్తికి మంచిన భారంగా మారుతుంది. ఇకనైనా ఈ వెనుకబడ్డ గిరిజన మోడల్ మండలానికి రెగ్యులర్ ఎంపిడిఓను నియమించి తమ ఇబ్బందులు తొలగించి, మండలాభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రాంత ప్రజలు, ఎస్‌సి, ఎస్టీ, బిసి, మైనార్టి వర్గాల ప్రజు ప్రభుత్వాన్ని కోరారు.

# మాజీ ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవిని కలసిన కంకణాల శంకరరావు

**మంగళగిరి,జనవరి 2,ప్రభాతవార్త :** మాజీ ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవిని మంగళగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు కంకణాల శంకర్రావు మర్యాదపూర్వకంగా కలిసి, షిర్డి నుంచి తీసుకొచ్చిన బాబా ప్రసాదాలను,డైరీని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ మాట్లాడుతూ మంగళగిరి అభివృద్ధిలో గంజి చిరంజీవి పా త్ర ఎంతైనా ఉందని,మున్సిపల్ ఛైర్మన్‌గా ఒక ఎమ్మెల్యే అభ ్యర్థిగా నిలబడి కేవలం 12ఓట్లతో ఓడిపోయిన ఆయనకు ప్రజల్లో చాలా సానుభూతి ఉందన్నారు.చిరంజీవి చేరికతో జనసేన పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు,ప్రజలు ఆయన రాకను స్వాగతిస్తున్నారని కంకణాల అన్నారు.



# అమ్మవారిని దర్శించికున్న సింగర్ మనో

**పిట్టలవానిపాలెం, జనవరి02, ప్రభాతవార్త:** ప్రసిద్ధిగాంచిన శ్రీ చందోలు బగళముఖి అమ్మవారి దేవస్థానానికి ప్రఖ్యాత గాయకులు సింగర్ మనో సతీసమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ ఘంటసాల నరసింహమూర్తి వారికి వేద ఆశీర్వచనం జరిపించి అమ్మ వారి చిత్రపటాన్ని బహుకరించారు.భక్తుల కోరిక మేరకు సింగర్ మనో అమ్మవారి యెక్క స్తోత్రాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారని కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.



# జగ్గయ్యపేట పట్టణాన్ని స్వచ్ఛ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దుదాం : ఎమ్మెల్యే రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 2, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణాన్ని స్వచ్ఛ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ఫైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవటం జరిగిందని, సమిష్టికృషితో ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో కృషిచేసి సత్ఫలితాలు సాధించుకోవాలని స్థానిక ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి ఛైర్మన్ రాఘవేంద్ర అధ్యక్షత వహించగా అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లను సమన్వయం చేసుకుంటూ వార్డుల్లో జరిగే అన్ని పనులను త్వరితగతిన నిర్వహించుకునేలా బాధ్యత వహించాలని నేతలు సూచించారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రతి సచివాలయంలో అధికారులు కౌన్సిలర్లతో కలిసి సమన్వయ సమావేశాలు జరుపుకోవాలన్నారు. వార్డుల్లో ఏసమస్య ఎదురైనా కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా పరిష్కారాలు చేసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను విన్నవించుకునేందుకు గ్రీవెన్స్‌సెల్ ఫోన్ నెంబర్ ఏర్పాటు జరిగిందన్నారు. ప్రతిపక్ష 5వ వార్డు కౌన్సిలర్, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్ సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి విన్నవించారు. జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాల కల్పన, మంచినీటి సరఫరా పైప్‌లైన్ లీకేజీలు, ఆధార్ సెంటర్లు సచివాలయంలో అందుబాటులో లేకపోవటం, కౌన్సిలర్లకు సిబ్బంది కనీస గౌరవం ఇవ్వకపోవటం, పగటివేళల్లో కూడా వీధి లైట్లు వెలుగుతుండటాన్ని నివారించుకోలేకపోవటం, పారిశుద్ధ్య నిర్వహణ పనులను సక్రమంగా నిర్వహించకపోవటం, వీలైనంత త్వరగా 15వ ఆర్థిక సంఘ నిధులు డిఎంఎస్ గ్రాంట్, ఎంపి లార్డ్స్ పలు రకాల పనులకు నిధుల సేకరణలపై తన అభిప్రాయాలను వెల్లడించి ఆయా సమస్యల పరిష్కారంలో అధికారుల స్పందన కావాలని కోరారు. కాగా సమావేశంలో కమిషనర్ రామ్మోహన్, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, సచివాలయ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ చెన్నకేశవస్వామికి విశేషార్చనలు

పొన్నూరు, జనవరి 2,ప్రభాతవార్త: మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ భూ నీలా రాజ్యలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవస్వామివారికి గురువారం వివిధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్సవానికి సంబంధించిన పూజా కార్యక్రమాలను దేవాలయం అర్చకస్వాములు నారాయణం కేశవమూర్తి,



నారాయణం రవిబాబు,రొంపిచర్ల అనిల్‌కుమార్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొర్రు సీతమ్మ, జిల్లా వ్యవసాయ విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు దంపతులు పాల్గొని స్వామివారికి ఆశీస్సులు అందకున్నారు. అత్యంత మహిమాన్వితమైన శ్రీ చెన్నకేశవస్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో దేవాలయానికి వచ్చి వెళ్ళాలని భక్తులకు సూచించారు. మానసిక ప్రశాంతతకు దేవాలయాలు నిలయాలన్నారు. స్వామివారి ప్రత్యేకాలంకరణను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ జయదేవ్ ఏర్పాట్లు చేశారు.

# "ఐ లవ్ సత్తెనపల్లి ఆక్రిలిక్ త్రీడి లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో పురపాలక సంఘం అధికారులు నూతనంగా ఏర్పాటు చేసిన " ఐ లవ్ సత్తెనపల్లి" ఆక్రిలిక్ త్రీడి లైటింగ్ బోర్డును గురువారం




ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పల్నాడుకు ముఖద్వారంగా ఉన్న సత్తెనపల్లి కొత్త సంవత్సరం నేపథ్యంలో గుంటూరు – హైదరాబాద్ మార్గం సత్తెనపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఎదురు విద్యుత్ వెలుగులతో ఊరు పేరు బోర్డును ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

# గంగినేని ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన




**నూజెండ్ల, జనవరి2, ప్రభాతవార్త:** సమాజహితమే లక్ష్యంగా గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఘవ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు గంగినేని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి చదువుతున్న మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులకు ఉచితంగా ఫౌండేషన్ తరుపున మెటీరియల్ పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరై విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత ఆలోచనలతో మంచి లక్ష్యాలు కలిగి ఉండాలన్నారు. విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షాలు అలవర్చుకోవాలన్నారు. గొప్పగొప్ప వ్యక్తులు ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించిన వారే అని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గంగినేని ఫౌండేషన్ అధ్యక్షులు రాఘవ నిస్వార్ధరహితంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శనీయమని, పూలమాలలు, శాలువాతో రాఘవను ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల మురళీ, జిడిసీసీ మాజీ డైరెక్టర్ గంగినేని ఆంజనేయులు, మాజీ ఎంపిపి అంజయ్య, మాజీ సర్పంచ్ కుంటా కోటిరెడ్డి, జడ్డా రామయ్య, వంకాయలపాటి పేరయ్య, ఎంఈవో రవిచంద్ర, హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు : బాపట్ల జిల్లా కలెక్టరు



**బాపట్ల, జనవరి02, ప్రభాతవార్త:** ఫింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో వికలాంగుల పెన్షన్ల పంపిణీ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో వికలాంగుల పెన్షన్‌లపై జరిగిన సర్వేపై ఆరా తీశారు. జిల్లాలో ప్రతినెలా పింఛన్ల క్రింద 95కోట్లు రూపాయలు ఖర్చవుతుందని అన్నారు. పూనూరు గ్రామంలో జరిగిన సర్వే మాదిరిగా జిల్లా మొత్తం సర్వే జరిపితే సుమారు 18శాతం పించన్లు తగ్గుతాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పై ఆరా తీశారు. పించన్ల పంపిణీ పై ఐవిఆర్‌ఎస్ ద్వారా రాష్ట్ర మొత్తం మీద సమీక్ష నిర్వహించారన్నారు. జిల్లాలో పించన్ల పంపిణీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని 13శాతం మంది తెలిపారన్నారు. 9శాతం మంది ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వడం లఅఏదని 11శాతం మంది పించన్ అందించిన అధికారి ప్రవర్తన బాగోలేదని తెలిపారన్నారు. మండల ప్రత్యేక అధికారులు మరియు మండల స్థాయి అధికారులు వారి మండలాలో గ్రామ వారునడ సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా కోఆర్డినేటన్ మరియు ఆసుపత్రిల సేవా అధికారి శేష కుమార్, జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ రఘునాధ్ రెడ్డి పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కరానికే గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

**అమృతలూరు, జనవరి 2, ప్రభాతవార్త:** భూములకు సంబంధించి గతంలో ఎమైనా తప్పులు ఉంటే వాటిని సరి చేసి ఆన్‌లైన్‌లో ఖచ్చితమైన రికార్డును పొందుపరిచేందుకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తహశీల్ధార్ కె.నెహ్రుబాబు తెలిపారు. మండలంలోని మూల్పూరు గ్రామంలో గురువారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. రెవిన్యూ సదస్సులో తహశీల్ధార్ నెహ్రుబాబు మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి ఎమైనా తప్పులు ఉండే రైతులు ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్లకుండా వాటిని సరిచేసేందుకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. మూల్పూరులో గురువారం జరిగిన రెవిన్యూ సదస్సుకు 15 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జనవరి 3వ తేదిన కూడా మూల్పూరు గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు. రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవినూ య సదస్సులను రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్పూరు జయశ్రీ, డిటి ఎం.శివయ్య, ఆర్ఐ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి కె.సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయండి

## -బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి విజయలక్ష్మి

**పొన్నూరు, జనవరి 2, ప్రభాతవార్త:** ఈ నెల ఐదో తేదీన విజయవాడలో జరిగే ఛలో విజయవాడ హైందవ శంఖారావాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి హిందువు హాజరుకావాలని కథం తొక్కాలని భారతీయ జనతాపార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కలపాల విజయలక్ష్మి



పిలుపునిచ్చారు. స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రసాదం యొక్క పవిత్రత విషయంలో వెలువడిన సమాచారం ప్రపంచ వ్యాప్తంగా హిందువులను దిగ్భ్రాంతికి, ఆందోళనకు, ఆక్రోశానికి గురిచేసిందన్నారు .దేవాలయాల నిర్వహణలో హైందవేతరులను నియమించి హిందువుల విశ్వాసాలతో ఆటలాడుకునే ధోరిణి అనేక దేవాలయాల నిర్వహణలో కనిపిస్తుందన్నారు. దేవాదాయశాఖ ధర్మాదాయశాఖ ద్వారా నిర్వహించబడుతున్న ఆలయాలలో హిందువులు భక్తి శ్రద్ధలతో సమర్పించిన ముడుపులు, కానుకలు దేవాలయాధికారులు, పాలక మండళ్ళ ద్వారా దుర్వినియోగం అవుతున్నాయన్నారు. హిందూ సమాజం స్వతంత్రంగా దేవాలయాలు నిర్వహించుకున్న నాడు హిందువుల ఆలయాలు, ధార్మిక విశ్వాసాలు, పవిత్రత కాపాడబతాయన్నారు. పలు డిమాండ్లతో విజయవాడలో జరిగే హైందవ శంఖారావానికి లక్షలాదిగా హిందూ బంధువులంతా పాల్గొని బహిరింగ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి, రక్షణ, సమాజ సంరక్షణ కోసం జరుగుతున్న ఈ హైందవ శంఖారావానికి ప్రతి ఒక్కరూ మీ వంతుగా మద్దతు పలకాలని కోరారు. ఈ శంఖారావ బహిరంగ సభలో ప్రతి హిందువు పాల్గొని మద్దతు పలకాలని ఆమె కోరారు. సమావేశంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలగా అనంతలక్ష్మి, జనసేన పట్టణ వీర మహిళ ఆదెళ్ళ వాసంతి తదితరులున్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

## -సిఐటియు కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు

**పొన్నూరు, జనవరి 2, ప్రభాతవార్త:** అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని సిఐటియు కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు హెచ్చరించారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ ఎస్.వెంకటరమణను అంగన్‌వాడీలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మకూరి రమేష్‌బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ హెల్పర్ల ప్రమోషన్, ఖాళీ పోస్టుల భర్తీ, జీతాల పెంపుదల, సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఆరవ తేదీ నుంచి 9వ తేదీ వరకు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహారదీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పదో తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి సిడిపివోకు వినతిపత్రం అందజేశారు. పొన్నూరు ప్రాజెక్టు పరిధిలో ఖాళీ అయిన వర్కర్స్ పోస్టులకు అర్హులైన హెల్పర్లు దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూలు పూర్తి చేసి సంవత్సరం అవుతున్నా ఇంత వరకు ప్రమోషన్లు ఇవ్వకుండా నిలిపివేయడం అక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎంవి సుకన్య, కార్యదర్శి రత్న మంజుల, సెక్టార్ లీడర్లు పద్మజ, అనూరాధ, సుజాత, షేక్ రేష్మా, కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎమ్‌సీ సభ్యులు చొరవ చూపాలి : ఎంఇవో

**యడ్లపాడు, జనవరి 2, ప్రభాతవార్త :** పాఠశాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు మరియు విద్యార్దుల విద్యా ప్రమాణాలు పెంచుట, పాఠశాల భౌతిక అవసరాల కల్పన, బాలలహక్కులపై అవగాహన వంటి కార్యక్రమాలను నిర్వహించుతూ అభివృద్ధికి పాటుపడాలని కోర్స్ డైరెక్టర్ మరియు ఎంఇవో వన్ నాగరత్నం పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఎమ్‌సీ సభ్యుల ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంఇవో టూ ఎన్ అరుణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ భారతి, సిఆర్‌పిలు, ఎస్ఎమ్‌సీ సభ్యులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుకు 18 అర్జీలు

## -తహశాల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, జనవరి 2, ప్రభాతవార్త:** అపరిష్కృత భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అమలు చేసి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని



తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. మండల పరిధిలోని జడవల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి పరిష్కారం లభిస్తుందన్నారు. రెవెన్యూ సదస్సులో మ్యుటేషన్ల కోసం-11మంది, అడంగల్ సవరణకు ఒకరు. పట్టాదారుపాసుపుస్తకం మార్పిడికి-4, ఎఫ్‌లైన్ కోసం ఒకరు, మరణధృవీకరణ పత్రం కోసం ఒకు అర్జీ అందజేసినట్లు చెప్పారు. వీటిని 30రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు రామారావు, హసన్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**పొన్నూరు, జనవరి 2, ప్రభాతవార్త:** చేబ్రోలు గ్రామ పంచాయితీలో అక్రమంగా, అన్యాయంగా తొలగించిన కార్మికులకు తక్షణమే తిరిగి విధుల్లోకి



తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్మికులు చేస్తున్న ఆందోళనకు సీపీఎం తరపున పూర్తి మద్దతు ప్రకటించారు. జిల్లా కార్యదర్శి వై నేతాజి మాట్లాడుతూ కనీస నియమాలు పాటించకుండా, అక్రమ పద్ధతిలో పంచాయితీ కార్మికులను తొలగించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు నిబంధనలను సైతం ఉల్లంఘించి, ఇష్టానుసారంగా కార్మికులను తొలగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. జనవరి ఒకటో తేదీన పంచాయితీ కార్యదర్శి మేస్త్రి ద్వారా 12మంది ఉద్యోగులను పని నుండి నిలుపుదల చేయడం చట్ట విరుద్ధమన్నారు. అక్రమంగా తొలగించడమే కాకుండా కార్మికులపై తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి కార్మికులను తొలగించిన అధికారులపై న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు, పంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి చింతల శ్రీను, సీపీఎం శాఖ కర్యాదర్శి పల్లా ఆదిశేషు, రాఘవమ్మ, పెరికల సుజాత, రాయపూడి సీత, ఏరా శివమ్మ, బాణాల ప్రభాకర్ తదితరులున్నారు.

# ప్రమాద భరితంగా మారిన రహదారి

**యడ్లపాడు, జనవరి 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడ్లపాడు మరియు కారుచోల వెళ్ళే రహదారి ప్రమాద భరితంగా మారిందని గ్రామస్దులు తెలుపుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం రహదారి మరమ్మత్తులలో భాగంగా గుంటలు పడిన ప్రాంతములో కొద్దిపాటి తారు వేసి కంకర పరవటం జరిగిందని, అదే ఇప్పుడు వాహనాల తాకిడికి కంకర లేచి ఇబ్బంది కరంగా ఉందని, ద్విచక్రవాహన దారులకు మాత్రం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కావున అధికారులు వెంటనే రహదారిని పరిశీలించి తగుచర్యలు చేపట్టాలని అంటున్నారు. పూర్తిస్దాయిలో రహదారి నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు.



# మోసపోయిన రైతులకు న్యాయం చేయాలి

## - రైతు సంఘం నాయకులు

**చిలకలూరిపేట, జనవరి2, ప్రభాతవార్త:** మోసపోయిన శనగరైతులకు తగిన న్యాయం చేయాలని లేకపోతే రైతులందరిని కలుపుకొని ఉద్యమ ప్రణాళిక సిద్దం చేసుకోవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అధ్యక్షులు వై



రాధాకృష్ణ అన్నారు. గురువారం ఆయన శనగరైతులతో సమావేశమై మాట్లాడారు. ఒక కోల్డ్ స్టోరేజ్‌లో పనిచేసే చిన్నగుమస్తా రైతులకు శనగలు అమ్మిపెడతానని నమ్మబలికి వారికి డబ్బులు ఇవ్వకుండా కాలాయాపన చేస్తున్నాడని అన్నారు. చిలకలూరిపేట, మార్టూరు, యద్దనపూడి తదితర మండలాలలోని 7.8 గ్రామాల రైతులు మద్యవర్తిద్వారా శనగలు అమ్మి మోసపోయామని గ్రహించి తమకు న్యాయం చేయమని మంత్రులను కలిసి తమ గోడును వినిపించినా ఫలితం లేదని రైతులు ఆందోళన చెందుతున్నట్లు ఆయన తెలిపారు. సమస్యను పరిష్కరించకపోతే తగిన కార్యాచరణ ప్రకటిస్తామని రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎపి రైతు సంఘం అధ్యక్షుడు వి కృష్ణయ్య, రైతు సంఘం సీనియర్ నాయకుడు జి చలమయ్య, సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బి హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా పోలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌ను కలిసిన రావు సుబ్రహ్మణ్యం



**చిలకలూరిపేట, జనవరి2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్దన్‌ను నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. నూతన సంవత్సరంలో కూటమి ప్రభుత్వం మరింత ప్రజా ఉపయోగమైన కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఏయంజి విద్యార్థులు ఎంపిక

**చిలకలూరిపేటటౌన్, జనవరి2, ప్రభాతవార్త:** జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలు ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలో ఈనెల 5వ తేదినుండి 8వ తేదివరకు జరుగనున్నాయి. ఈ పోటీలకు ఏయంజి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న తాడి కీర్తన 4x400 రిలే పరుగుపందెంలో పాల్గొనటానికి ఎంపికైంది. కాగా కీర్తన ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్దాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో గుంటూరు జిల్లా తరుపున పాల్గొని మంచి క్రీడా ప్రతిభను కనపరిచి 400 మీటర్లు వ్యక్తిగత ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించారు. అదేవిధంగా 400 మీటర్ల రిలే పరుగుపందెంలో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్ధినిని ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, హైస్కూల్ హెచ్‌యం కృపాదానం, అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహరావు, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శిసురేష్, ఏయంజి వ్యాయామోపాధ్యాయులు రాజు, రమేష్‌లు అభినందించారు.



# అర్వపల్లి వెంకట బసవయ్య మృతి



**చిలకలూరిపేట, జనవరి2, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, సిఆర్ క్లబ్ సభ్యుడు అయిన అర్వపల్లి వెంకట బసవయ్య బుధవారం మృతిచెందారు. ఆయన అంత్యక్రియలు గురువారం జరిగాయి. బసవయ్య మృతిపట్ల సిఆర్ క్లబ్ పాలకవర్గం, పలువురు పట్టణ ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియచేశారు. ఈ సందర్బంగా పట్టణంలోని షరాబ్ బజార్‌లోని వ్యాపారస్తులు తమ దుకాణాలను మూసివేసి సంతాపాన్ని తెలియచేశారు.

# ఆర్థిక సహాయం అందచేసిన తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, జనవరి2, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణం వైఎస్ఆర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చాట్ల ప్రసాదరావు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న క్లస్టర్ ఇన్‌చార్జి జంగా వినాయకరావు, వార్డు కౌన్సిలర్ జంగా సుజాత వారి గృహనికి వెళ్లి చాట్ల ప్రసాద రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ 5వేలు ఆర్ధిక సహాయం అందచేశారు. మాజీ మంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అడుగుజాడలలో జంగా వినాయకరావు దంపతులు నడిచి ఆ కుటుంబానికి ఆర్ధిక సహాయం అందచేశారు.



# లోక సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు

**పొన్నూరు, జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ చెన్నకేవస్వామి దేవాలయంలో లోక కళ్యాణార్థం, లోక సంక్షేమం కోసం మాజీ ఎంపిపి బొర్రు సీతమ్మ, బొర్రు రామారావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే సుపరిపాలన అందిస్తుందని, రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా పరిపాలన అందించేవిధంగా భగవంతుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అనుగ్రహాన్ని ప్రసాదించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపేందుకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు భగవంతుడు ఆశీస్సులు అందించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు అందుకు సంబంధించిన పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు ఏర్పాట్లు చేశారు.



# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుద్దాం


**దుర్గి, జనవరి 2, ప్రభాతవార్త :** మండలాన్ని భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుద్దామని తహశీల్దారు ఫణీంద్రకుమార్ అన్నారు. గురువారం ఆత్మకూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి పలు సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ భూ సమస్యలు లేని గ్రామాలుగా గుర్తించేందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. సదస్సుల్లో అర్జీలకు తక్షణ పరిష్కారం ఉంటుందన్నారు. ఎటువంటి రుసుం లేకుండానే సమస్యను పరిష్కరించటం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బృంగా లింగయ్య, రెవెన్యూ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.



# మెరుగైన సేవలు అందించడమే ధ్యేయం

## -అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**పొన్నూరు, జనవరి 2, ప్రభాతవార్త:** పెన్షనర్లకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పనిచేస్తుందని అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సూచనలను, వివిధ రకాల విషయాలను పెన్షనర్లకు తెలియజేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి పెన్షనర్లకు రావాల్సిన రాయితీలను, వివిధ రకాల బిల్లులకు సంబంధించి ప్రభుత్వంతో ఉత్తరు ప్రత్యుత్తరాలు నిర్వహిస్తూ పెన్షనర్లకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అసోసియేషన్ తరపున క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మర్రెడ్డి సాంబిరెడ్డి, కోశాధికారి బి.సాంబిరెడ్డి, జాయింట్ సెక్రటరీ సూరా రామారావు, అసోసియేషన్ సభ్యులు కమ్మా మోహనరావు, నందిపాటి శివప్రసాద్, బి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.




# సామాజికచైతన్యానికి కళలు దోహదపడతాయి

**గుంటూరు కల్చరల్, జనవరి 2, ప్రభాతవార్త :** సామాజిక చైతన్యానికి కళలు దోహదపడతాయని పాటకు ప్రభుత్వాల్ని పడవేసిన చరిత్ర కూడా ఉందని, సామాజిక మార్పుకి పాట ఒక సాధనంగా ఉపయోగపడుతుందని అవగాహనసంస్థ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తూ ప్రజాగాయకుడు, జాతీయ కార్యదర్శి గని అన్నారు. స్థానిక అరండల్ పేటలోని సంస్థ కార్యాలయంలో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వే సాంస్కృతిక కార్యక్రమాలకు గాయని యార్లగడ్డ లక్ష్మి సమన్వయకర్తగా వ్యవహరించగా జోక్స్, కామెడీ స్కిట్స్, హాస్య, వ్యంగ్య పాటలు, మ్యాజిక్ ప్రదర్శనలతో పాల్గొన్న వారినందర్ని అలరించాయి. కార్యక్రమంలో విద్యావేత్త రత్నారెడ్డి, గాయనీ గాయకులు రామకృష్ణారెడ్డి, దీలిప్, పింగళి భాగ్యలక్ష్మి, వివిరావ్, రాజశేఖర్, సాయిబాబు మల్లేశ్వరరావు, డేనియల్ తదితరులు అధు ్భతంగా అలరించారు. బిళ్ళా అశోక్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# యస్‌టియు క్యాలెండరు ఆవిష్కరణ

**దుర్గి, జనవరి 2, ప్రభాతవార్త :** యస్‌టియు క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి బెంజిమెన్ గురువారం ఆవిష్కరించారు. మండల విద్యావనరుల కేంద్రంలో యస్‌టియు దుర్గి మండలశాఖ అధ్యక్షులు షేక్.నబీసాహెబ్, కార్యదర్శి కటకం అపర్ణ ఆధ్వర్యంలో 2025 డైరీ, జంత్రీ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్‌ను దుర్గి, అడిగొప్పల, జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.కోటేశ్వరమ్మ, ఆర్.చంద్రశేఖర్, స్థానిక యస్‌టియు సభ్యులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.హెచ్.అనంతరామయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ యర్రం ఏడుకొండలు, గౌరవ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు, భూసాని శ్రీనివాసరావు, యన్.భారతి, షేక్.హసీనా తదితరులు పాల్గొన్నారు.



# వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

**నరసరావుపేట, జనవరి 2 ప్రభాతవార్త :** వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వడ్డెర సంఘం నాయకులు గురువారం పిలుపునిచ్చారు. నాయకులు నరసింహారావు, కోటేశ్వరరావు, వేముల పాండు, కుంచాల శ్రీను, నాగుల్‌మీరా, అచ్చి శివకోటి, వీరాస్వామి, అశోక్ తదితరులు మాట్లాడారు. వినుకొండలో జరిగే కార్యక్రమానికి నరసరావుపేట నుండి పెద్ద సంఖ్యలో సామాజికవర్గ సభ్యులు తరలిరావాలన్నారు. స్వాతంత్ర్యం సమరయోధులు నేటి యువతకు ఆదర్శమన్నారు. పల్నాడు రోడ్డులోని రామాలయం వద్ద నుండి ర్యాలీ గా వినుకొండకు వెళ్ళడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# రెవిన్యూ సదస్సులపై జేసి సమీక్ష



**నరసరావుపేట, జనవరి 2 ప్రభాతవార్త :** జిల్లాలో పీడిఎస్ బియ్యం, రెవిన్యూ సదస్సులు, రీ సర్వేపై జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జేసి సూరజ్‌గనోరే ఆదేశాలిచ్చారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ చౌకధరల దుకాణాల రేషన్ బియ్యాన్ని పీడిఎస్ బియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. బియ్యంతో పాటు చెక్కెర, కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. రీ సర్వే సక్రమంగా గ్రామాల్లో చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తక్షణమే తహశీల్దార్లు, ఆర్డీవోల ద్వారా తగిన సూచనలతో ముందుకు వెళ్ళాలని అధికారులకు జేసి సూరజ్‌గనోరే సూచించారు. సమావేశంలో సత్తెనపల్లి, నరసరావుపేట, గురజాల ఆర్డీవోలతో పాటు జిల్లాలోని 28 మండలాల తహశీల్దార్లు, కమాండ్ కంట్రోల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# శ్రీపాతపాటేశ్వరమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



**గురజాల, జనవరి 2 ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీపాత పాటేశ్వరమ్మ హుండీ ఆదాయాన్ని గురు వారం ఆలయంలో ఈవో పూర్ణచంద్రరావు సమక్షంలో లెక్కించారు. మొత్తం రూ. 90,677 ఆదాయం సమకూరింది. గత డిసెంబరు 30వ తేదీన నిర్వహించిన అమ్మవారి 16 రోజుల పండుగ నుంచి గురువారం వరకు ఈ ఆదాయం వచ్చింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో టీడీపీ నేత పెరుమాళ్ల ప్రభాకరరావు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనతో పల్నాడు జిల్లాకు మహర్దశ



**నకరికల్లు, జనవరి 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనతో పల్నాడు జిల్లాకు అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఏర్పాడిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ చంద్రబాబు పర్యటన నరసరావుపేట నియోజకవర్గంలో విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పింఛన్ ఒక రోజు ముందుగా జనవరి నెలకు నేరుగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవ్వటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అంతే గాక ఆ కుటుంబాలకు మేలు జరిగే ఇంటి నిర్మాణాలు, చిన్నారుల చదువుల బాధ్యత సియంతీసుకోవటం విశేషమన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా ప్రజల వద్దకు వచ్చి వారి కష్టాలు, సమస్యలు పరిష్కారించలేదన్నారు. ప్రజల నుండి వచ్చిన నాయకునికి మాత్రమే వారి పట్ల బాధ్యత ఉంటుందని మరోసారి ముఖ్యమంత్రి రుజువు చేసారన్నారు. అదేవిధంగా జిల్లాలోని వరికపూడిశెల ప్రాజెక్టు, కృష్ణ, గోదవరి ఎత్తిపోతల పథకాలకు హామీ, లెదర్‌పార్కు, కోటప్పకొండకు రోప్ వే వంటివిప్రజా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాత్రమే చేస్తారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి యాజమాన్య కమిటీ కృషి చేయాలి

**కర్లపాలెం,జనవరి02,ప్రభాతవార్త:** పాఠశాల అభివృద్ధికి పాఠశాల యాజమాన్య కమిటీ కృషి చేయాలని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎం మనోరంజని అన్నారు.గురువారం మండల స్థాయిలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంవిరాజు పాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంఈఓ 2ఎన్ విజయ్ శ్రీ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీ పాటు స్థానిక దాతలు కృషి చేయాలనిఅన్నారు.ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎం నాగిరెడ్డి ఈ శిక్షణ ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాల బలోపతేం చేయడానికి అందరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంఒ శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి,ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులు టి వెంకట్ రాజు,వేణుమాధవ్,ఈ పోలీసురావు,పరిశుద్దరావు,నాగరాజు,వైవి నారాయణ మరియు ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు మరియు ఎస్ఎంసి ఛైర్మన్ పాల్గొన్నారు.





# ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే

**బాపట్ల,జనవరి02,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వుల ప్రకారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం గురించి బాపట్ల పురపాలక సంఘం నందు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలతో ఎఎన్ఎంలతో గురువారం మున్సిపల్ కమీషనర్ జి రఘునాధ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో కొబ్బరిబోడాల నందు నీరు నిలిచియుండే అవకాశం ఉన్నందున యజమానులు గమనించి వాటిని తొలగించుకోవాలన్నారు. అదేవిధంగా కూలర్లు టైర్ లలో నీరు నిలిచి అవకాశమున్నందున వాటిలోని నీటి నిల్వలను తొలగించాలన్నారు. తొట్టెలు,డ్రమ్ములు ఇంటి పరిసరాలలో ఉండే నీటి నిల్వలను గుర్తించి వాటిని శుభ్రపరచుకోవాలన్నారు .ఓవర్ హెడ్ ట్యాంకుల మీద దోమలు జొరబడని మూతలు బిగించాలన్నారు.పై తెలిపిన విధంగా గృహ యజమానులు జాగ్రత్తలు తీసుకుని ప్రతి శుక్రవారంను డ్రైడే గా పాటించి డెంగ్యూ నుండి రక్షణ పొందాలని అన్నారు.




# సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన విజ్ఞాన్స విద్యార్థులు

**పొన్నూరు, జనవరి 2,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స యూనివర్సిటీ విద్యార్థులు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూని వర్సిటీలో జరిగిన 38వ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఇంటర్-యూనివర్సిటీ సౌత్‌జోన్ ఫెస్టివల్‌లో సత్తా చాటారని వర్సిటీ వీసి కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ నాగభూషణ్ మాట్లాడుతూ చెన్నైలో నాలుగు రోజులపాటు నిర్వహించిన సౌత్‌జోన్ ఫెస్టివల్‌లో తమ విదా ర్యర్థులు పాల్గొని మొత్తం 12బహు మతులు సాధించారని వెల్లడించారు. వెస్ట్రన్ ఇన్స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్‌ప్లే, కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ, వెస్ట్రన్ వోకల్ సోలో, ఎలక్యూషన్, స్కిట్, మైమ్, ఫోక్ ఆర్కెస్ట్రా, డిబేట్, కార్టూనింగ్, రంగోలి విభాగాల్లో సత్తాచాటి బహుమతులు గెలుపొందారని తెలిపారు. వెస్ట్రన్ ఇన్స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్ ప్లే కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ విభాగాల్లో అద్భుత ప్రదర్శనలతో అదరగొట్టిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యారని తెలిపారు. వీరికి నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో మార్చి 3నుంచి 7వ తేదీ వరకు జాతీయస్థాయి పోటీలు ఉంటాయన్నారు. బహుమతులు సాధించిన విజేతలను విజ్ఞాన్స విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, మెంటర్‌లు అభినందించారు.



# బ్రాహ్మణ సేవా సమితి క్యాలెండరు ఆవిష్కరణ



**గుంటూరు విద్య,జనవరి 2,ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని బ్రాహ్మణసేవా సమితి వారు చెమిటిగంటి రామకృష్ణశాస్త్రి సహకారంతో రూపొందించిన 2025నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను గురువారం సమితి కార్యాలయంలో సీనియర్ కార్యవర్గ సభ్యులు మతుకుమల్లి కోదండ రామారావు ఆవిష్కరించారు.కార్యక్రమంలో కార్యదర్శి తుళ్ళూరు ప్రకాష్,కార్యవర్గ సభ్యులు,పొత్తూరు మురళీమోహన్‌రావు.నంది రాజు పాండురంగారావు,మన్నవ దివాకర్ శర్మ,మాదల వెంకటకృష్ణ,పాతూరి శ్రీనాద్,బొప్పుడి కృష్ణప్రసాద్ మరియు అవ్వారి మంగాదేవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు

**బాపట్ల,జనవరి02,ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు.మధ్యాహ్నం భోజన పథకంపై రాజధాని అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.ఇంటర్మిడియట్ విద్యార్థులకు ఈనెల నాలుగో తేది నుంచి మధ్యాహ్న భోజనం వండి పెడతామని అన్నారు.ఇంటర్మిడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకుందన్నారు.పాఠశాలల్లో మాదిరిగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి సన్నాహాలు చేస్తుందన్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇంటర్మిడియట్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.జూనియర్ కళాశాల లకు సమీపంలోని పాఠశాలల్లోనే మెనూ ప్రకారం వండించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలలో హాజరవుతారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని అన్ని జిల్లాలో సమర్ధంగా నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మిడియట్ అధికారి పి ఎర్రయ్య,సమగ్ర శిక్ష అభియాన్ ఏపిసి ఎం నాగిరెడ్డి,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.



# ధృవీకరణ నిశితంగా పరిశీలించాలి

బాపట్ల,జనవరి02,ప్రభాతవార్త: దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15వేలు ఎన్టీఆర్ భరోసా పించన్ పొందుతున్నవారి ధృవీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు సెర్ప్‌సిఈవో వీర పాండ్యన్ తెలిపారు.రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.నకిలీ ధృవీకరణ పత్రాలతో అక్రమంగా పించన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణ బాబు తెలిపారు.అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు.ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు.సధరన్ ద్వారా జారీ చేసిన ధృవీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు.పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు.విషయాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు.నకలీ ధృవీకరణ పత్రాలు ,ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు.వారి ద్వారా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు.అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు.వైద్యుల ధృవీకరణతో ధృవీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు.సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించయాలని విచారణకు సంబంధించిన మార్గదర్శకాలు పంపుతామన్నారు.ధరఖాస్తులు చేసుకున్న మంచం పట్టిన వ్యాధిగ్రస్తులు దరఖాస్తుల విచారణకు అనుమతులివ్వాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ,డిసిహెచ్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శేషు బాబు,గుంటూరు జెడ్‌పి డిప్యూటీ సిఈవో కృష్ణ,డిఆర్ డిఎ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -విద్యాశాఖ అధికారులు

**తెనాలి, జనవరి 2 (ప్రభాతవార్త) :** విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించి పాఠశాలలను అభివృద్ధి పరచడంలోనూ ఉత్తమ ఫలితాలను సాధించడంలోను పాఠశాల యాజామాన్య కమిటీ విధులు, బాధ్యతలు సభ్యులకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఒక్కరోజు ఎస్ఎంసి సభ్యుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు ఎం.లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబులు తెలిపారు. గురువారం పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత నెలలో జరిగిన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ అనంతరం గురువారం మండల స్థాయిలో తెనాలి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎస్ఎంసి కమిటీ సభ్యులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు విధులు బాధ్యతలు బాలల హక్కులు పరిరక్షణ, ఎస్ఎంసి కమిటీ సమావేశాలు నిర్వహణ-విధి విధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు పరిష్కారం అనే అంశాలపై జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన రీసోర్స్ పర్సన్స్ ద్వారా ఈ అంశాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఈవో వి.జయంతిబాబు మాట్లాడుతూ ఆవాస ప్రాంతంలో బడి వయస్సు కలిగిన పిల్లలను నూరు శాతం నమోదుకు అవసరమైన సమాచారం కోసం బాధ్యత తీసుకోవడం పాఠశాల యాజమాన్య కమిటీ ప్రధాన బాధ్యతని ప్రజలైనా ప్రభుత్వమైనా కోరుకునేది విద్యార్థుల సంక్షేమం అని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహకార భావంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని మన ప్రాంతంలోని పాఠశాలలను అభివృద్ధి చేసుకోవడంలో ఎస్ఎంసి సభ్యుల పాత్ర ముఖ్యమని తెలిపారు. రీసోర్స్ పర్సన్స్‌గా షేక్ షరీఫ్, జక్కా వీరాంజనేయులు, కె.మాధురీలత, ఎ.హరివరప్రసాద్, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# భూసమస్యలు పరిష్కరించటం కోసమే రెవిన్యూ సదస్సులు

## -తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ




**కొల్లివర,జనవరి 2 ప్రభాతవార్త:** భూసమస్యలు పరిష్కరించటం కోసమే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్థ అన్నారు.గురువారం మండల పరిధిలోని జెముడుబాడులో ఆయన పాల్గొని రికార్డులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులు పలు సమస్యలు తహశీల్ధార్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో రైతుల నుంచి వివిధ సమస్యలపై 6 ధరఖాస్తులు వచ్చాయని వాటిని విచారించి పరిష్కరించనున్నట్లు తెలియజేసారు.కార్యక్రమంలో ఈవో పద్మావతి,ఆర్ఐ కిషోర్,ఏఎస్‌వో మనోహర్‌రెడ్డి,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలి

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

పొన్నూరు, జనవరి 2,ప్రభాతవార్త: ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలతోపాటు రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించేవిధంగా విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు ఇతర సిబ్బంది పనిచేయాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన విఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం యొక్క లక్ష్యాలను చేరుకోలేని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన ప్రతి అర్జీకి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విధుల్లో అలసత్వం వహించేవారిని ఉపేక్షించబోమన్నారు. కాకమ్మ కథలు చెప్పి తప్పించుకుంటే కుదరదరన్నారు. రెవెన్యూ సదస్సుల విషయంలోనూ, అర్జీలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం పాదర్శకంగా వ్యవహరిస్తుందన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు రామారావు, హసన్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇళ్ళు కట్టించడం అభినందనీయం

## -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, జీవి, మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండ,జనవరి2,ప్రభాతవార్త: నియోజకవర్గంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, జీ.వి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు కొనియాడారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన వితంరాజుపల్లి ఎస్సీ కాలనీ వాసులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గృహాల ప్రవేశ కార్యక్రమానికి జీ.వీ, మకె క్కన, జనసేన నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ, మక్కెనలు ట్రస్ట్ కార్యక్రమాలను హిమాలయ గురూజీని అభినందించారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వైకాపా హయాంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా నిరి ్మంచిన దాఖలాలు లేవని విమర్శించారు. త్వరలోనే రాష్టంలోని పేదలందరికీ ఉచితంగా పక్కా గృహాలు నిర్మించడం జరుగుతుందని చెప్పారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది ముమ్మందు కూడా బాధిత కుటుంబాలకు ఫౌండేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.



# కుప్పాల వీరాంజనేయులు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట, జనవరి 2, ప్రభాతవార్త:** పటణంలోని కొండ్రుపాడు గ్రామానికి చెందిన కుప్పాల వీరాంజనేయులు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ గురువారం వారి స్వగృహానికి వెళ్లి వీరాంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎవియం సుభాని, దార్ల ఎలియా, పేర్ల శరత్‌చంద్, మానుకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కొత్తమాసు శ్రీనివాసరావు, ఆరికట్ల కోటేశ్వరరావు

**చిలకలూరిపేట,జనవరి2,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నూతన అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు మమ్మి డాడీ డ్రెసెస్ అధినేత కొత్తమాసు శ్రీనివాసరావు, గాయత్రి మెడికల్స్ అధినేత ఆరికట్ల కోటేశ్వరరావులు ఎంపికయ్యారు. గురువారం వారు మాట్లాడుతూ త్వరలో 34 ట్రేడర్స్ కలుపుకొని పూర్తి స్థాయిలో కార్యవర్గాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఎంపికైన వీరిని పట్టణానికి చెందిన వివిధ వ్యాపారవర్గాల వారు అభినందించారు.

# గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో 40 రోజుల ఉపవాస ప్రార్ధనలు

**విజయపురిసౌత్, జనవరి 2 ప్రభాతవార్త:** స్థానిక గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో డా॥ రెవరెండ్ దానియేలు ఆధ్వర్యంలో 40 రోజుల ఉపవాస ప్రార్ధనలు గురువారం ప్రారంభించారు. ముందుగా చర్చి వద్ద పావురాలను ఎగురవేసి అనంతరం భక్తులనుద్దేశించి ప్రసంగించారు. ప్రజలకు శాంతి, సమాధానం, క్షేమాన్ని మహోన్నతుడైన దేవుడు కలుగజేయాలని ప్రార్థించారు. సర్వమానవాళి పాడిపంటలతో, సుఖశాంతులతో జీవించాలని కోరారు. 2017వ సంవత్సరం నుంచి ఈ ఉపవాస ప్రార్ధనలు ప్రతియేటా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ప్రార్ధనల ద్వారా అందరూ దేవుని సన్నిధిలో గడిపే అవకాశం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మహిమా దానియేలు, పాస్టర్లు, సంఘ విశ్వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి భక్తులకు భారీ అన్నదానం



**కర్లపాలెం,జనవరి02,ప్రభాతవార్త:** కర్లపాలెం అయ్యప్పస్వామి దేవాల యంలో ఈనెల 4న దాతలు భక్తులు 4వేల మందికి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు గాజుల శ్రీనివాసరావు మెడతాటి గిరి తెలిపారు.కర్లపాలెం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పెనెమెత్స శ్రీనివాసరాజు,పరిమి దత్తాత్రేయ శర్మ,తూనుగుంట్ల వెంకటసుబ్బారావు,నాయుడు వెంకట నారాయణ,పసుపులేటి కొండలు స్వామి తదితర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ చైర్మన్ సిఫార్సులపైన స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన మాల మహానాడు

**గుంటూరు విద్య,జనవరి 2,ప్రభాతవార్త :** రాజ్యాంగ వ్యతిరేకమైన..ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ చైర్మన్ సిఫార్సులపైన స్టే ఇవ్వాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎల్.రాజు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు.మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటన లో తెలిపారు.రాష్ట ఎన్డీఏ చంద్రబాబు,పవన్ కళ్యాణ్,బిజెపి ప్రభుత్వం నియమించిన వర్గీకరణ ఏకసభ్య చైర్మ న్ కమీషన్ రాజీవ్ రంజన్ మిశ్రా రాజ్యాంగం నిబంధనలు ఆర్టికల్ 338(9)కు విరుద్దం అన్నారు.జాతీయ ఎస్సీ కమీషన్‌ను సంప్రదించకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పూనుకోవడం సరైందికాదన్నారు.వర్గీకరణ చేసే అధికారం కేంద్ర,రాష్ట్ర సర్కార్‌లకు సైతం లేదన్నారు.దీనికి ఆర్టికల్ 341 నిబంధనలు స్పష్టంగా చెబుతుందన్నారు.ఈ రిట్ పిటిషన్ లో ఏపి రాష్ట ప్రభుత్వం తరుపున సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,రాష్ట్ర డైరెక్టర్‌లతోపాటు ఏకసభ్య కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా ను సైతం ప్రతివాదుల్లో పేర్కొనడం జరిగిందన్నారు.రాజ్యాంగం ఎస్సీలకు కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్ల హక్కులను ద్వంసం చేసి చివరికు రిజర్వేషన్‌లను ఎత్తివేయడానికి మోడి,చంద్రబాబు ఎన్డీఏ సర్కార్‌లు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేశారు.ఇదే అంశంపైన ఆగస్టు 1న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ బెంచ్ ఇచ్చిన అస్పష్టత తీర్పుపై భారత పార్లమెంట్ లో చర్చించాలని కేం ద్ర సర్కార్‌ను కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు.

# రోజు రోజుకు కత్వాచెరువు కుదించుకుపోతుంది : ఎంఐఎం



**నరసరావుపేట, జనవరి 2 ప్రభాతవార్త :** పట్టణంలోని కత్వాచెరువు రోజు రోజుకు కుదించుకుపోతుంది. 70 ఎకరాలు ఉన్న చెరువు 50 ఎకరాలు కూడా లేకుండా పోయింది. సమాచారహక్కు చట్టం ద్వారా కత్వాచెరువు విస్తీర్ణం ప్రభుత్వం చెప్పిన విధంగా 70 ఎకరాలు ఉండాలన్నారు. అయితే కబ్జాదారులు తాజాగా జేసిబితో చెరువు కబ్జాకు ఒడిగట్టడం దారుణమన్నారు. సాక్ష్యాత్తు జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులు ఉండే పట్టణంలో చెరువులు కబ్జాకు గురి కావడం శోచనీయమని వారు అన్నారు. కబ్జాకు పాల్పడుతున్నవారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు మౌలాలి కోరారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సిపిఎం

**నరసరావుపేట టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి, రాష్టంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్ధానాలను నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను, ప్రైవేట్‌రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు బిజెపి ధారాదత్తం చేస్తుందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు గోపాలరావు, విజయ్‌కుమార్, రాధాకృష్ణ, ఆంజనేయనాయక్, రవిబాబు, లక్ష్మీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు ఎస్‌టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కొల్లూరు, జనవరి 2 (ప్రభాతవార్త) :** ఎస్టీయు కొల్లూరు మండల శాఖ నూతన క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు వెంకటేశ్వరరావు, జ్యోతిలు చేతుల మీదుగా ఆవిష్కరించారు. నూతన క్యాలెండర్‌తో పాటు ఎస్ఎస్సి సంబంధించిన మెటీరియల్, డైరీలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పేదలు పాల్గొన్నారు.



## వార్త దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ

**అమరావతి, జనవరి 2 ప్రభాతవార్త :** "వార్త" తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను గురువారం పెదకూరపాడు తహశీల్దార్ డానియేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రచురించే వార్త దినపత్రిక యాజమాన్యానికి, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. అలాగే మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జిల్లా




తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ చేతుల మీదుగా వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రమేష్ మాట్లాడుతూ వార్త దినపత్రిక యాజమాన్యానికి, విలేకర్లకు, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా అమరావతి తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భంగా రాసే వార్త దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతి గ్రామ సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అదే విధంగా శ్రీ అమరేశ్వరస్వామి దేవాలయంలో ఈవో సునీల్‌కుమార్ వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో రిపోర్టర్ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెన్షనర్లకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్

**అమరావతి, జనవరి 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయం వద్ద శుక్రవారం లైఫ్ సర్టిఫికెట్ ఉచితంగా అందించడం జరుగుతుందని ఎస్‌టిఓ ఆంజనేయులు తెలిపారు. ఉదయం 10 గంటలకు పెన్షనర్ల సంఘం కార్యాలయం వద్దకు తప్పక హాజరు కావాలన్నారు. పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సత్తెనపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :** కార్పోరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్దిదారులకు మంజూరైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే కన్నా క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి



చెందిన పోలిపోయిన బ్రహ్మం కి రూ.2,48,574 లు, మొక్కపాడు గ్రామానికి చెందిన కన్నదం వెంకట శివకుమారి కి రూ.1,80,000లు, నెమలిపురి గ్రామానికి చెందిన బెల్లంకొండ అన్నపూర్ణమ్మ కి రూ.1,80,000లు, సత్తెనపల్లి రూరల్ మండలం బృగుబండ గ్రామానికి చెందిన అన్నదాసు వెంకటేశ్వర్లు కి రూ.2,00,000లు, గొల్లపల్లి లక్ష్మికి రూ.1,00,000, జక్కా లక్ష్మీకి రూ.90,000 వేలు, ఇనుకొల్లు సీతారావమ్మ కి రూ.1,80,000లు, అబ్బురు గ్రామానికి చెందిన మానుకొండ భూపాయరావు కి రూ.1,21,000లు, సత్తెనపల్లి పట్టణానికి చెందిన అట్లూరి వెంకటేశ్వర్లుకి రూ.51,310లు చెక్కులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## చోరీ కేసులో నిందితుల అరెస్టు

**విజయవాడ క్రైం,జనవరి 2,ప్రభాతవార్త:** బుడమేరు పొంగి వరదలతో ప్రజలు అల్లాడుతున్న సమయంలో సందట్లో సడేమియా అంటూ ఇళ్ళల్లోకి చొరబడి వెండి వస్తువులు చోరీ చేసిన సింగ్‌నగర్‌కు చెందిన పల్లెపు నాగరాజు,పల్లెపు శ్రీనివాస్‌లను రైల్వే ట్రాక్ వద్ద అరెస్ట్ చేసి వారి నుండి 454 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అజిత్‌సింగ్‌నగర్ సిఐ బిహెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుడమేరు పొంగి వరదలు వచ్చిన సమయంలో జరిగిన చోరీల గురించి సిపి రాజశేఖరబాబు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఎడిసిపి గున్నం రామకృష్ణ పర్యవేక్షణలో సిఐ వెంకటేశ్వర్లు,క్రైం ఎస్ఐ శ్రీనివాస రావులు వారి సిబ్బందితో కలిసి చోరీ కేసుల లోని సంఘటనా స్థలాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో గత నెల



30న రాబడిన పక్కా సమాచారం మేరకు రామానగర్ కాలనీ,రైల్వే ట్రాక్ వద్ద పై ఇద్దరిని అరెస్ట్ చేశారు.నిందితులిద్దరు జల్సాలకు అలవాటు పడి వరదల సమయంలో సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఇళ్ళల్లో ఎవరూ లేకపోవడం చూసి ఒకే రోజు రాత్రి సమయంలో మూడు ఇళ్ళల్లో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. నందమూరి నగర్‌లోను,లూనా సెంటరు లోను ఈ చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. వీరే కాక పక్కా సమాచారం మేరకు దాబాకొట్ల సెంటరు వద్ద ఇద్దరు మైనరు బాలురను పట్టుకొని మూడు కేసుల్లో వారి నుండి 76.56 గ్రాముల బంగారం,316 గ్రాముల వెండి వస్తువులు,రూ.10వేలను స్వాధీనం చేసుకొని వారిని జువైనల్ హోంకి తరలించినట్లు ఆయన తెలిపారు. వీరు పైపుల రోడ్,నందమూరి నగర్,లూనా సెంటర్ ప్రాంతాలలో ఈ చోరీలకు పాల్పడ్డారు. మొత్తం 6 చోరీ కేసులకు సంబంధించి సుమారు 6లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని సిఐ వెల్లడించారు. నిందితులను అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన అజిత్‌సింగ్‌నగర్ సిఐ బిహెచ్ వెంకటేశ్వర్లును,సిబ్బందిని ఈ సందర్భంగా సిపి రాజశేఖరబాబు అభినందించారు.

## ఐపిఎం ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరణ

**విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో ప్రాధాన్యం కలిగిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డిపార్ట్మెంట్లో అన్ని క్యాడర్ల ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఐపిఎం ఉద్యోగుల సంఘం 2025 కాలమానిని గురువారం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ మరియు ఫుడ్ సేఫ్టీ కమీషనర్, ఐపిఎం డైరెక్టర్ వాకాటి కరుణ ఆవిష్కరించారు. ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్ పూర్ణచంద్రరావు, సంఘ నాయకులు జయప్రకాష్ , రవీంద్రరెడ్డి, ఎంఎ లక్ష్మి, శివకుమార్, అఖిల్, భాస్కరరావు, నాగేశ్వరరెడ్డి, రామకృష్ణ, వెంకట్రావు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు తోడ్పడాలి : ఎంఈవో-2 రామకృష్ణ

**తిరువూరు,జనవరి 2, ప్రభాతవార్త :** తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీల బాధ్యతలు, విధులు అనే అంశంపై ప్రధానోపాధ్యాయులకు యాజమాన్య కమిటీ చైర్మన్లకు జరిగిన ఒక్కరోజు శిక్షణ తరగతులలో ఎంఈఓ-2 సిహెచ్ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. శిక్షణ తరగతులకు రిసోర్స్ పర్సన్లుగా ఎం హరికృష్ణ, కిరణ్ కుమార్, నాగరాజులు పాల్గొని పాఠశాల యాజమాన్య కమిటీ బాధ్యతలు.. విధులు, బాలల హక్కులు.. పరిరక్షణ తదితర అంశాలపై శిక్షణను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఎస్ఎస్ రాజు మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యాజమాన్య కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.



## పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్ పరుగుపందెంలో ధారావతు చంద్రశేఖర్ అకాల మృతి

**ఎ కొండూరు, జనవరి 2, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం జీళ్లకుంట గ్రామానికి చెందిన ధారావతు చంద్రశేఖర్ (25) అనే నిరుద్యోగ గిరిజన యువకుడు కృష్ణాజిల్లా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల ఫిజికల్ ఈవెంట్ పరీక్షలో పాల్గొని 1600 మీటర్ల పరుగుపందెంలో కుప్పకూలి పడిపోగా చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎంతో భవిష్యత్తు ఉన్న గిరిజన (లంబాడా) యువకుడు చంద్రశేఖర్ ఉద్యోగవేటలో భాగంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి వెళ్లి ఈ విధంగా మృతి చెందటం పట్ల చంద్రశేఖర్ కుటుంబసభ్యులు, జీళ్లకుంట గ్రామప్రజల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



## 9న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఎ కొండూరు, జనవరి 2, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 9న గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపిపి కస్తూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సిహెచ్ వినరాజ్యలు తెలిపారు. కావున ఈ జనరల్ బాడీ ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు మండల స్థాయి అధికారులు ఆయా శాఖల సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తప్పనిసరిగా తీసుకుని హాజరు కావాలని ఎంపిడిఓ చిన్నరాట్నాలు కోరారు.

## తెదేపా శాశ్వత సభ్యత్వం పొందిన నేతలకు ఘన సన్మానం

**వినుకొండ,జనవరి2,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉటుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. తెదేపా శాశ్వత సభ్యత్వం పొందిన నియోజకవర్గ నాయకులు జెడ్పిటిసి జడ్డా సుబ్బలు రామయ్య, కట్టమూరి శ్రీనివాసరావు, కాసరగడ్డ గోవిందరాజులు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కొండపల్లి బ్రహ్మయ్య,



యాగంటి వెంకట్రావు తదితరులకు ఘన సన్మాన కార్యక్రమం గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు నాయకులను అభినందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా స త్కరించి, సన్మానించారు. తెదేపా సభ్యత్వ నమోదులో వినుకొండను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం, గుర్తింపు ఉంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలన సమర్థవంతంగా కొనసాగేందుకు కూటమి నేతలందరూ కలసి కట్టుగా పని చేయాలని పేర్కొన్నారు.

## సక్రమమైన సాగునీటి సరఫరా విధానమే తమ లక్ష్యం

### -ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పి.మురళీధరరావు

**తెనాలి, జనవరి 2 (ప్రభాతవార్త) :** సమగ్ర నీటిపారుదల యాజమాన్య విధానాన్ని గత ప్రభుత్వం సాగునీటి సంఘాలను నిలుపుదల చేసి నిర్వీర్యం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే రైతులకు సక్రమమైన సాగునీటి సరఫరా విధానం కోసం నీటి సంఘాల వ్యవస్థను బలోపేతం చేశారని కృష్ణ, పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతగాని మురళీధర్‌రావు పేర్కొన్నారు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయం సమావేశపు హాలులో గురువారం నూతనంగా ఏర్పడిన సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రతినిధుల తొలి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతగానే మురళీధర్‌రావు మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు విధి విధానాలను వివరించారు. ప్రతి రైతుకు సాగునీరు సక్రమంగా అందించే విషయంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళతామని, కాలువ చివర భూములకు కూడా, సకాలంలో నీరందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఇరిగేసన్ ఇఇ పి.వెంకటరత్నం మాట్లాడుతూ కృష్ణ పశ్చిమ డెల్టా పరిధిలో మూడు జిల్లాలకు గాను 5లక్షల7200లెకరాల ఆయకట్టు ఉందన్నారు. ఎన్నికైన డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులు తమ ప్రాంతంలో పంట కాలవల లోటుపాటు, సాగునీరు సక్రమంగా చేరి ఎందుకు అవసరమైన చర్యలకు, వారి వంతుగా అందించే సహకారం గురించి వివరించారు. సమావేశంలో వివిధ ప్రాంతాల ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఎస్.సునీల్‌చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో కమిటీల పనితీరు క్రియాశీలకం : ఎంఈవో జయంత్‌బాబు

**తెనాలి, జనవరి 2 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచుకుని మరిన్ని ప్రయోజనాలను కల్పించే కార్యచరణలో పాఠశాల అభివృద్ధి కమిటీల పనితీరు క్రియాశీలకంగా ఉండాలని మండల విద్యాశాఖ ద్వితీయ అధికారి జయంత్‌బాబు అన్నారు. స్థానిక కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత



పాఠశాలలో గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌లకు ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కమిటీ విధులు, నిధులు గ్రామాల్లో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడటం, పాఠశాలలో మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్‌స్పేస్ టెక్ ఇస్రోతో చేసిన ప్రయోగం విజయ వంతం

### -సంస్థ సిఈవో దివ్యకొత్తమాసు

**తెనాలి, జనవరి 2 (ప్రభాతవార్త) :** అంతరిక్షంలో పిఎస్ఎల్‌వి నాల్గవ దశను దాటి స్థిరమైన కక్ష్య వాతావరణంలో ప్రయోగ, పరీక్షలకు మంచి వేదిక కనుగొనే దిశగా ఎన్‌స్పేస్ టెక్ ఇస్రో సహకారంతో చేపట్టిన అంతరిక్ష ప్రయోగం విజయ వంతమైనట్లు ఆ సంస్థ ప్రతినిధులు తమ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ ప్రైవేట్ స్పేస్ రంగంలో కీలక భాగస్వామిగా, 2020లో ప్రారంభమైన ఎన్‌స్పేస్



టెక్ సంస్థ సంవత్సర కాలంగా శ్రమించి ఇస్రో సహకారంతో గత సంవత్సరం డిసెంబర్ 30న ప్రయోగించిన యుహెచ్‌ఎఫ్ కమ్యూనికేషన్ పెలోడ్, అంతరిక్షంలోకి విజయ వంతంగా చేరుకుని శాస్త్రవేత్తల అంచనాలకు అనుగుణంగా పరిశోధన విజయ వంతం కావడం పట్ల గురువారం తెనాలిలో ఎన్‌స్పేస్ టెక్ సంస్థ, సిఇఓ దివ్య కొత్తమాసు మీడియాతో మాట్లాడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ సంస్థ ద్వారా చేసిన తొలి ప్రయోగం వివరాలను వివరించారు. ఈ విజయం ద్వారా రెట్టించిన ఉత్సాహంతో, ఎస్ బ్యాండ్, కెయు బ్యాండ్ వంటి అడ్వాన్స్ కమ్యూనికేషన్ ప్రయోగాల దిశగా ముందుకు వెళతామన్నారు. ఈ సమావేశంలో సంస్థ మరోప్రతినిధి రఘురామ్, కొత్తమాసు, కొత్తమాసు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం

**మంగళగిరి,జనవరి 2,ప్రభాతవార్త :** నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆడిటోరియంలో గురువారం



ఓరియెంటేషన్ ప్రో గ్రామ్ ఘనంగా నిర్వహించ బడింది.కార్యక్రమం ప్రథమ సంవత్సరం బి.ఫార్మసీ,ఫార్మాడి విద్యార్థుల తరగతుల ప్రారంబోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించ బడింది. మొత్తం 428విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .ప్రారంబోత్సవాన్ని డాక్టర్ ఏస్‌కె ఆశా బేగమ్,రెగ్యూలేటరీ అఫైర్స్ విభాగాధిపతి, తన స్వాగతోపన్యాసంతో ప్రారంభించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు,సీనియర్ సైకాలజిస్టు, విద్యార్థులు, తల్లిదండ్రులు,అధ్యాపకులను ప్రేరణాత్మక సందేశాలతో ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిధి విద్యార్థులకు తమ విద్యాభ్యాసాన్ని క్రమశిక్షణతో సాగించి, సవాళ్ళను అవకాశాలుగా మలచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ సిస్టర్ శౌరీలు మాట్లాడుతూ తల్లి దండ్రులు కళాశాలకు విచ్చేసి విద్యార్ధుల ప్రొగ్రెస్ తెలుసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములా ఒడ్డి,డాక్టర్ యు.స్పందన క్లాస్‌టీచర్ (ఫార్మా డి) డాక్టర్ నరసింహ నాయక్,జి.సాయి శ్రీలక్ష్మీ ,ఇంకా అన్ని విభాగాల హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా, శ్రీరంగనాధుల ఉత్సవం

**తెనాలి, జనవరి 2 (ప్రభాతవార్త) :** వెన్నతాళీ ఉత్సవం ద్వారా గోదా రంగనాధుల అర్చించడం వలన అష్టైశ్వర్యాలు, ఆయు ఆరోగ్యాలు లభిస్తాయని పద్దెనిదవ పాసురం విశిష్టతను శ్రీ



నరేంద్ర రామానుజ దాస స్వామి భక్తులకు అనుగ్రహభాషన చేశారు. ధనుర్మాస ప్రాధాన్యతా క్రమంలో స్థానిక ఆర్టీసి బస్‌డిపో, సమీపంలోని వడ్లమూడి హాస్పటల్ రోడ్‌లో శరణాగతి గోష్ఠి ఆధ్వర్యంలో ధనుర్మాస పూజలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి. గురువారం నిర్వహించిన వెన్నతాళి ఉత్సవం, అన్నకూటోత్సవం పూజలలో మహిళా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. శ్రీకృష్ణ మాలలు ధరించి దీక్షాధారులైన భక్తుల సమక్షంలో గోదాదేవిని మహాలక్ష్మీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. చల్వకవ్వంతో పెరుగును చలికే వేడుక ద్వారా, వెన్నతాళి ఉత్సవం నిర్వహించారు. పంచబక్ష్యాలను నైవేద్యంగా సమర్పించిన అనంతరం పద్దెనిమిదవ గోదా అమ్మవారి పాశుర విశేషాలను, శ్రీ నరేంద్ర రామానుజ దాసస్వామి వివరించారు. కాగా శుక్రవారం లక్ష్మీనారాయణుల సామూహిక పూజలుంటాయన్నారు. శరణాగతి గోష్ఠి ద్వారా ప్రతీ ఏటా ధనుర్మాస ఉత్సవలను నిర్వహిస్తూ, ఆధ్యాత్మిక వికాసం దిశగా శ్రీ నరేంద్ర దాస స్వామి సేవలకు తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. శ్రీగోదా రంగనాధుల దేవాలయ నిర్మాణం కార్యాచరణకు గోష్ఠి సభ్యులతో పాటు భక్తుల సహాయం అవసరమని ఆ దిశగా సహకరించాలని కోరారు. గోష్ఠి సభ్యులు కార్యకమానికి సహకరించారు.

## పెదకొదమగుండ్లలో ధనుర్మాస పూజలు

**కారంపూడి, జనవరి 2 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిధిలోని పెదకొదమగుండ్ల గ్రామంలోని తెలగవారి వీధిలో వెలసిన కల్యాణ వెంకటేశ్వరస్వామికి ధనుర్మాసం సందర్భంగా పూజలు నిర్వహించారు. స్వామికి విశేష అభిషేకాలు, సుదర్శన హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. ప్రధాన అర్చకులు లంకా సాయిరాంశర్మ, అర్చకులు నరసింహాచార్యులు ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భభక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.



## వాసవీ సేవ అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**కారంపూడి, జనవరి 2 ప్రభాతవార్త:** కారంపూడిలోని గాంధీ బొమ్మ సెంటర్లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కల్లుట్ల కార్తీక్ పుట్టిన రోజు సందర్భంగా 300 మందికి అన్నదానం చేశారు. భోజనాల పంపిణీ కార్యక్రమంలో కల్లుట్ల రమేష్‌బాబు లక్ష్మీపద్మావతిల కుమారుడు కార్తీక్



కుమార్తె మనస్విని కుటుంబ సభ్యుల సహకారంతో భోజనాలు పంపిణీ నిర్వహించారు. ఈ సేవలో అన్న ప్రాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, మాడిశెట్టి నరసింహారావు, వాసవీ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనరు భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, గుండా ప్రసన్న, కొల్లిపొర వెంకటలక్ష్మికుమారి, పల్లా పద్మ, భానుతేజ, చిన్ని అనంతలక్ష్మి, సూరె ధనలక్ష్మి, ఉటూకూరి వెంకాయమ్మ తదితరులు భోజనాల పంపిణీలో పాల్గొన్నారు.

## బంతిపూల తోటను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

### - లక్ష రూపాయల పంట నష్టం

**కారంపూడి, జనవరి 2 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిధిలోని చిన్న కొదమగుండ్ల గ్రామ



వైకాపాకు చెందిన మేకపోతు రమణకు చెందిన బంతిపూల తోటను బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన చోటు చేసుకుంది. తోట యజమాని తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో తనకు 20 సెంట్ల భూమిలో బంతి పూలతోట సాగు చేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు కోతకు వచ్చిన బంతిపూల మొక్కలను మొత్తం కూడా పీకి కింద పడేశారు. ఉదయం తోటలో ఆకుకూరలు కోసేందుకు వెళ్లగా బంతి చెట్ల పంట నేలమట్టంగా కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. చేతికి వచ్చిన పంట మొత్తం సుమారు లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. దీనిపై ఇప్పటికే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై సౌర విద్యుత్తు వెలుగులు

**రెంటచింతల, జనవరి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై సౌర విద్యుత్తు వెలుగులు విరజిమ్మనున్నాయి. పీఎం సూర్యఘర్ పథకం కింద లబ్ధిదారుల ఇళ్లపై 3 కిలోవాట్ల విద్యుత్తు ప్రాజెక్టు ఏర్పాటును ఎస్సీ, ఎస్టీలకు అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో పథకం అమలుపై అవగాహన సదస్సులు చేపట్టారు. గురువారం మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆంథోని



కాలనీ, అంబేద్కర్ కాలనీ, పలు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏఈ షేక్ మస్తాన్‌వలి సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం అమలు ద్వారా గృహ వినియోగదారులకు అతితక్కువ విద్యుత్తు బిల్లు వస్తుందన్నారు. సోలార్ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీపై సౌరఫలకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. చాలా తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌరవిద్యుత్తు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా పథకం దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి ఫారాలను వినియోగదారులకు అందజేశారు. సదస్సులో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామదాసు, శ్రీనివాసాచారి, లైన్‌మెన్ ఎస్.వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వర్లు, ఎల్‌ఎంలు ఎం.శ్రీనివాసరావు, వి.సుదర్శన్, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరుసగా 6వ సారి మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి అర్హత సాధించిన జయం వరబాబు

**బాపట్ల,జనవరి02,ప్రభాతవార్త:** 2025 సంవత్సరానికి గాను అమెరికా లో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి 2019 నుండి వరుసగా 6 సార్లు అర్హత సాధించిన జయం వరబాబు ను బాపట్ల ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎమ్ గోపాలరావు ఘనంగా సన్మానించారు.స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో గురువారం



ఏర్పాటు చేసిన అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఎమ్‌డిఆర్‌టి చేయాలంటే ఎంతో పట్టుదల కృషి ఉంటేనే సాధ్యం అని భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సురెన్స్ కలిగి ఉండాలని ఇన్సురేన్స్ అనేది కుటుంబానికి భరోసా ఇస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు బ్రాంచ్ మేనేజర్ మురళీ కృష్ణ,ఎబిఎమ్ సుమన్,ఆఫీస్ సిబ్బంది రామకృష్ణ రవికిరణ్ శ్రీనివాసరావు మరియు ఏజెంట్స్ బి సాంబయ్య జయకృష్ణ,కొల్లా శ్రీను,రాజేష్ గౌరిశంకర్,ఎస్ శ్రీను,వి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చందోలు గ్రూపు దేవస్థానములకు యోగా డాక్టర్ ఘంటసాల నియామకం

**పిట్టలవానిపాలెం,జనవరి02,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రూపు దేవస్థానములలో ఈవోగా పనిచేస్తూ రిటైర్ కాబడిన కె నాగేశ్వరరావు స్థానంలో డాక్టర్ ఘంటసాల నరసింహమూర్తిని ఆ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ నియామకపు ఆదేశములు ఇచ్చారు.నరసింహమూర్తి ఇదివరలో ఐదు సార్లు ఈ గ్రూపులో ఈవో గా పని చేసియున్నారు.ప్రస్తుతం ఆరవసారి నియామకం కావడం గమనార్హం.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ చందోలు గ్రూపు దేవస్థానంలో గల ఆలయములను ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు శాసనసభ్యుల వారి సలహా సూచనల మేరకు గ్రామస్తులు భక్తుల సూచనలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేందే విధంగా తన శాయశక్తులా ప్రయత్నిస్తానని అన్నారు.

## గ్రామసభల్లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం : ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర,జనవరి 2 ప్రభాతవార్త:** గ్రామ సభల్లో వచ్చిన ప్రతి సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేయనున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు.గురువారం మండలంలోని అన్నవరం,అన్నవరం లంక,కొల్లిపర, అత్తోట,శివలూరు, దావులూరు,మున్నంగి, శిరిపురం, తూములూరు గ్రామాల్లో అధికారులు గ్రామసభలు




నిర్వహించారు.ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం మురుగునీటి సమస్యలు పరిష్కరించటం కోసం ఇంకుడు గుంటలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో తహశీల్దార్ సిద్ధార్థ,ఈవోపిఆర్‌డి భార్గవ్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి : వైద్యాధికారి సుమంత్

**కొల్లిపర,జనవరి 2 ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలని వైద్యాధికారి సుమంత్ అన్నారు.గురువారం మండల పరిధిలోని దంతలూరులో వైద్యాధికారులు పామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ నిల్వఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదన్నారు.ధీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ..షుగర్ ఉన్నవారు ఎప్పటికప్పుడు జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు.కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ కవిత,ఎఎన్ఎమ్ స్వరూపరాణి,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిపిఆర్‌టియు క్యాలండరు,గోడపత్రిక ఆవిష్కరణ

**ఎ కొండూరు, జనవరి 2, ప్రభాతవార్త :** డిపిఆర్‌టియు రాష్ట్ర నాయకుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు మండల డెమోక్రటిక్ పిఆర్‌టియు నాయకుడు ఎంఇఓ 2 కేశవరావు చేతుల మీదుగా 2025 నూతన



సంవత్సర క్యాలండర్‌ను, గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొని ఎంఇఓ 2 కేశవరావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

3-1Pg5.qxd:3-1Pg5.qxd 01/01/01 8:19 AM Page 1



## ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ రుణభారం
# 102 లక్షల కోట్ల డాలర్లు

### 36 లక్షలకోట్ల డాలర్లతో అగ్రస్థానంలో అమెరికా
### ఏడో స్థానంలో భారత్ 3.23 లక్షలకోట్ల డాలర్ల రుణభారం
### ప్రపంచ ఆర్థిక నివేదిక విడుదలచేసిన ఐఎంఎఫ్




**న్యూయార్క్,జనవరి 2:** ప్రపంచదేశాల రుణభారం 2024లో 102 లక్షలకోట్ల డాలర్లకు పెరిగిపోయింది. ప్రపంచ దేశాల్లో ప్రభుత్వ రుణభారం 2024 చివరినాటికి 102 బిలియన్ డాలర్లకు చేరితే అమెరికా, చైనాదేశాలకే ఎక్కువ రుణ భారం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్క 2023లోనే ఐదు లక్షలకోట్లడాలర్ల పెరుగుదల నమోదయింది. ప్రభుత్వాల విధివిధానాలు, డెట్ రిస్కులపై చేపట్టిన కార్యాచరణ, వృద్ధజనాభా పెరుగుదల, పెరుగుతున్న హెల్త్‌కేర్ వ్యయం వంటివి ఇందుకు ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న అమెరికాలో రుణభారం పెరుగుతోంది. ప్రపంచ రుణభారంతో పోల్చుకుంటే 34.6శాతంగా ఉంది. ఇక నికర వడ్డీ చెల్లింపులు కూడా 2024 ఆర్థికసంవత్సరంలో 892 బిలియన్ డాలర్లుగా ఉనానయి. రానురాను 2034 నాటికి చూస్తే ప్రపంచ వ్యాప్తంగా చెల్లింపులు మొత్తాలు 1.7 లక్షలకోట్ల డాలర్లకు పెరుగుతాయని సర్వేలు స్పష్టంచేస్తున్నాయి. వచ్చే దశాబ్దకాలంలో మొత్తంగా నికర వడ్డీ వ్యయం 12.9 లక్షలకోట్లు డాలర్లుగా ఉంటుందని అంచనా. 2022 ఫిబ్రవరి నాటికి అమెరికా ఫెడ్‌రిజర్వు డేటా ప్రకారం ప్రభుత్వ రుణం 30 లక్షలకోట్ల డాలర్లను అధిగమించింది. 2023తో అమెరికా బాహ్యరుణ భారం దేశ జిడిపిలో 93.7శాతంగా ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు అమెరికా ఆర్థికవాటా ఎక్కువఉంది. 117 బిలియన్ డాలర్లు సమకూరుస్తోంది. సప్లిమెంటరీ ఫండింగ్‌కింద మరో 44 బిలియన్ డాలర్లు సమకూరుస్తోంది. అమెరికా తర్వాత జపాన్ రుణభారం 1.1 లక్షల కోట్లుగా ఉంది. చైనా రుణభారం 749 బిలియన్ డాలర్లుగా ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్ 690.2 బిలియన్ డాలర్లుగా ఉంది. లగ్జెంబర్గ్ 373.5 బిలియన్ డాలర్లు, కెనడా 328.7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఆర్థిక నివేదిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిడిపిలో ప్రభుత్వరుణ నిష్పత్తిని చూస్తే 121శాతంగాఅమెరికా అగ్రస్థానంలో ఉంది. అదే చైనా 90.1శాతం, జపాన్ 251.2శాతం, యుకె 101.8శాతం, ఫ్రాన్స్ 112.3 శాతం, ఇటలీ 136.9 శాతంతో ఉంటే భారత్ ఏడోస్థానంలో ఉంది. 83.1శాతం జిడిపినిష్పత్తిలో ఉంది. ఇక జర్మనీ పరంగాచూస్తే జిడిపిలో 62.7శాతం, కెనడాపరంగాచూస్తే జిడిపిలో 106.1శాతం, బ్రెజిల్ 87.6శాతంతో టాప్ పదిస్థానాల్లో ఉన్నాయి. భారత్ కొంత మెరుగైన స్థితిలో ఉండటం ఆశాజనకంగా ఉంది. 2019 నుంచి చూస్తే 74శాతంపెరిగింది. అయితే పటిష్టమైన ఆర్థికవృద్ధి, ప్రభుత్వ ఆర్థిక విధివిధా నాలు కొంతమేర రాబడులను పెంచుతుండ టంతో రుణభారం సమస్య అధిగమించవచ్చుని నిపుణుల అంచనా. జిడిపితో రుణనిష్పత్తిని పరి శీలిస్తే 2024లో 83.1శాతంగా ఉంది. అదే 2028 నాటికి 80.5శాతానికి పెరుగుతుందని అంచనా. యూరోప్‌పరంగాచూస్తే బ్రిటన్ 3.65 లక్షలకోట్ల రుణభారంతో ఉంది. జిడిపిలో 101.8శాతం వాటా. 2024లో ఆదేశ జిడిపిలో 77.4శాతం ఉన్న రుణభారం రానురాను బ్రిటన్‌లో పెరిగిపోయింది.



## దల్లేవాల్ దీక్షపై తప్పుడు ప్రచారం
### సుప్రీం బెంచ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, జనవరి 2:** దేశవ్యాప్తంగా రైతుల పంటలకు గిట్టుబాటుధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ నిరవధిక దీక్షచేస్తున్న రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ దీక్షను బ్రేక్‌చేసేందుకు కొందరు కుట్రలుచేస్తునారంటూ జరుగుతున్న ప్రచారంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. కొందరురైతు నాయకులు, పంజాబ్ అధికారులు సైతం కొందరు ఇలాంటి ప్రచారంచేస్తున్నారని సుప్రీం అసహనం వ్యక్తం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ ఉజ్జల్‌భూయాన్ లతో కూడిన బెంచ్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసింది. దల్లేవాల్ దీక్షను బ్రేక్‌చేయాలని సుప్రీం కోర్టు ఎప్పుడూ ఎవ్వరికీ సూచనలుచే యలేదని కేవలం ఆయన ఆరోగ్యం క్షీణి స్తుండటంవల్లనే తాము ప్రభుత్వంనుంచి నివేదికలు కోరామన్నారు. జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ పంజాబ్ ప్రభుత్వం, కొందరురైతు నాయకులు కూడా బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది ఎంతమాత్రం తగదని వ్యాఖ్యానించారు. దల్లేవాల్‌పట్ల ఇలాంటి వ్యాఖ్యలుచేస్తున్న రైతు నాయకులను గుర్తించాల్సిన అవసరం కూడా ఎంతో ఉందని సుప్రీం ఘాటుగా స్పందించింది. పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మీందర్‌సింగ్ ఇలాంటి చర్యలను ఎప్పుడూ తీసుకోలేదని, భవిష్యత్తులో కూడా అలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదని, దల్లేవాల్‌ను వైద్య చికిత్స తీసుకునేవిధంగా ఆయన్ను బుజ్జగించి అంగీకరింపచేసేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, డిజిపిలు ఈ కేసులో వర్చువల్‌గా కోర్టుముందు హాజరవుతున్నారు. డిసెంబరు 20వ తేదీ తాము ఇచ్చిన ఉత్తర్వుల మేర తీసు కున్న చర్యల నివేదికను అఫిడవిట్ దాఖలు చేయాలనికోరింది. కోర్టు తన ఉత్తర్వుల్లో దల్లే వాల్‌ను సమీపంలో ఏర్పాటుచేసిన వైద్య కేంద్రా నికి తరలించాలని ఆదేశించింది. తదుపరి వాయి దాను ఈనెల 6వతేదీకి వేసింది. టాప్ కోర్టు కేంద్రానికి సైతం తాజా పిటిషన్ దాఖలు చేయా లని ఆదేశించింది. కనీస మద్దతుధరకు చట్టబద్ధ తపై తీసుకున్న చర్యలను వివరించాలని కోరింది. 2021లో నిరసన చేస్తున్న రైతులకు ఇచ్చిన హామీలు అమలులో ప్రగతినివేదికలు కూడా దాఖలుచేయాలని ఆదేశించింది.

# ఎంఎస్‌ఎంఇ రంగానికి వెన్నెముక ఓఎన్డీసి

### ఇ-కామర్స్‌లో విప్లవాత్మక మార్పులు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జనవరి 2:** చిన్న వ్యాపారాలను చిన్న వ్యాపారస్తులనుప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డిసి) మంచి ఫలితాలిస్తోందని ప్రధానిమోడీ అన్నారు. ఈకామర్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. ఈరంగంలో చిన్న పరిశ్రమలకు మరింత మెరుగైన ప్రోత్సాహం లభిస్తున్నదని, ఓఎన్‌డిసి వృద్ధి మరింతగా పెరుగుతుందని అన్నారు. ఓఎన్‌డీసి వ్యవస్థ ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇస్తున్న నెట్‌వర్క్ అని ఉత్పత్తుల డిస్కవరీ, విక్రేతలు, రవాణా విభాగాలు మొత్తం ఈకామర్స్ లావాదేవీలతోనే నడుస్తాయని అన్నారు. ప్రస్తుతం ఈనెట్‌వర్క్‌ను ఆహార ఉత్పత్తుల పంపిణీ, ఈ రిటైల్ ఆర్డరింగ్; క్యాబ్ సేవలు, ఆటో రైడ్‌లకు వినియోగిస్తున్నారని, ఊబేర్, ఓలాకు ప్రత్యామ్నాయంగా కూడా ఈ ఓఎన్‌డిసి ఉపయోగపడుతుందని అన్నారు. ఓఎన్‌డిసిలో ఇపుడు 200కిపైగా యాప్స్ ఉన్నాయని, వాటిలో బయ్యర్లు, సెల్లర్ల యాప్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. 2021లో ఈకామర్స్ రంగాన్ని మరింత విస్తరించేందుకు వీలుగా ఓఎన్‌డిసిని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు ప్రధానిమోడీ అన్నారు. దేశ ఈ కామర్స్ రంగాన్ని ఓఎన్‌డిసి ఎంతో ప్రభావితం చేసిందని, ఎంఎస్‌ఎంఇ రంగానికి ఓఎన్‌డిసి ఇపుడు ఎంతో ప్రయోజనకారిగా ఉందని అన్నారు.

గడచిన మూడేళ్లలో ఓఎన్‌డిసి 150 మిలియన్ల లావాదేవీలు నిర్వహించిందని, సుమారు 200 నెట్‌వర్క్‌లపై కార్యకలాపాలు కొనసాగాయన్నారు. ఏడులక్షలకుపైగా విక్రేతలు, సేవల కల్పన సంస్థలు ఈ నెట్‌వర్క్‌లోకి వచ్చా రని, దేశంలోని 600కుపైగా నగరాలుపట్టణా లకు సైతం ఓఎన్డీసీ విస్తరించిందన్నారు. సుమారు 1100కుపైగా నగరాల్లోని వినియోగ దారులు నెట్‌వర్క్‌ద్వారానే ఇపుడు లావాదేవీలు చేస్తుండటం శుభపరిణామంగా అన్నారు. అలాగే ఏడువేలకుపైగా రైతు ఉత్పత్తుల సంస్థలు ఈ ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చాయని మొత్తం 35 లక్షలమంది రైతులు భాగస్వాములవడం సంతోషకరమని పియూష్‌గోయల్ పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఇలోని 50శాతం లబ్దిదారులు ఈ నెట్‌వర్క్‌ను ఆధారంగాచేసుకున్నారని, ఎంఎస్ ఎంఇ టీమ్(ఎంఎస్‌ఎంఇ టీమ్ ఎనేబుల్‌మెంట్ అండ్ మార్కెటింగ్ ఇనీషియేటివ్) ఇపుడు ఐదులక్షల ఎంఎస్‌ఎంఇ సంస్థలను ప్రోత్సహిస్తోందని, ప్రత్యేకించి మహిళలే యజమానులుగా ఉన్న సంస్థలను ప్లాట్‌ఫామ్‌పైకి ప్రోత్సహిస్తుండటం మహిళా పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహించినట్లవుతుందని కేంద్ర వాణిజ్యమంత్రి అన్నారు.

## జల్గావ్‌లో కారు హారన్ మోగించడంపై ఘర్షణ
### వాహనాలు, దుకాణాలకు ఆందోళనకారుల నిప్పు

**ముంబయి, జనవరి 2:** కారు హారన్ మోగించడంపై రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో అల్లర్లు చెలరేగాయి. పలు షాపులు, వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో కర్ఫ్యూ విధించారు. ఈ ఘర్షణకు సంబంధించి ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. న్యూ ఇయర్ సందర్భంగా పలాధి గ్రామంలో రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రి కారు డ్రైవర్ హారన్ మోగించి దారి ఇవ్వాలని కోరాడు. దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం తీవ్రమై ఘర్షణకు దారి తీసింది.

ఈ నేపథ్యంలో పలు షాపులతో పాటు వాహనాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. కాగా, ఈ సమాచారం తెలుసు కున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకున్నారు. అదనపు పోలీసు సిబ్బంది, స్టేట్ రిజర్వ్ పోలీసు ఫోర్స్‌తోపాటు అల్లర్ల నియంత్రణ బృందాలనుమోహరించారు. ఆ ప్రాంతంలో మూడు రోజులపాటు కర్ఫ్యూ విధించారు. ఈ ఘర్షణలకు సంబంధించి 25 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

మరోవైపు మంత్రి గులాబ్‌రావ్‌పాటిల్ కాన్వాయ్‌లోని కారు డ్రైవర్ హారన్ మోగించడం ఈ ఘర్షణకు కారణమని మహారాష్ట్రలోని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ గొడవకు ఆ మంత్రి బాధ్యత వహించాలని, ఈ సంఘటనపై దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశాయి.



## బీహార్, కేరళ గవర్నర్ల బాధ్యతల స్వీకారం

**పాట్నా/తిరువనంతపురం, జనవరి 2:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఐదు రాష్ట్రాలకుకొత్త గవర్నర్లను నియమించిన సంగతి తెలిసిందే. వీరిలో కేరళ గవర్నర్ మహ్మద్ ఆరిఫ్‌ఖాన్‌ను బీహార్ గవర్నర్‌గా నియమించింది. గురువారం ఆరిఫ్ మొహ్మద్‌ఖాన్ బీహార్‌గవర్నర్‌గా పదవీప్రమాణం చేసారు. అలాగే బీహార్ గవర్నర్‌గా పనిచేసిన రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించడంతో అర్లేకర్ కూడా గురువారం రాజ్‌భవన్‌లో ప్రమాణం చేసారు. దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించింది. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మహ్మద్‌ఖాన్; కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరమ్ గవరనర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్,మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను నియమించింది. గతనెల 24న రాష్ట్రపతి భవన్ నోటిఫికేషన్ కూడా జారీచేసినసంగతి తెలిసిందే.

## రూ. ఆరువేల కోట్ల పోంజీ స్కామ్‌లో చిక్కుకున్న క్రికెటర్లు

**అహ్మదాబాద్, జనవరి 2:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోంజీస్కీం స్కామ్ ఇపుడు క్రికెటర్లను సైతంచుట్టుకుంటున్నది. బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తామని ప్రజలను మోసం చేసి రూ. 6వేల కోట్లను సేకరించిన బిజెడ్‌గ్రూప్ సిఇఒ భూపేంద్రసింగ్‌ఝులాను ఇప్పటికే గుజరాత్ సిఐడి అదుపులోకి తీసుకుంది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తోపాటు సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, మోహిత్‌శర్మ వంటి పలువురు క్రికెటర్లు ఈ స్కీంలో పెట్టుబడులు పెట్టినట్లు బయటకు పొక్కింది. బిజెడ్ గ్రూప్ రూ.450 కోట్లకు సంబంధించిన లావాదేవీలపై ఇపుడు సిఐడి ఆరాతీస్తోంది. గుజరాత్ క్రికెటర్లకు సమన్లు జారీచేయాలని నిర్ణయించింది. అహ్మదాబాద్ మిర్రర్ అనే పత్రిక ఈ కుంభకోణం వెలికితీసింది. ఈమొత్తంలో గిల్ రూ.1.95 కోట్లు పెట్టుడిపెట్టినట్లు వివరించింది. మిగిలిన క్రికెటర్లుకూడా తక్కువ మొత్తాలు ఇన్వెస్ట్‌చేసారు. ప్రస్తుతం శుభ్‌మన్‌గిల్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. అది ముగిసి భారత్‌కు వచ్చాక గిల్‌కు సమన్లు జారీచేసి విచారణ చేపడతారు. గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలప్రజలను ఎక్కువ వడ్డీ ఇస్తామని నమ్మించి కోట్లరూపాయలు సమీకరించినట్లు భూపేంద్రసింగ్‌పై అభియోగాలను సిఐడి నమోదుచేసింది.

# రైతులను మాఫియాగా చూస్తున్న కేంద్రం
### ఉపన్యాసాలకే పరిమితం అవుతున్న బిజెపి: ఢిల్లీ సిఎం అతిశి మోర్లేనా ధ్వజం



**న్యూఢిల్లీ, జనవరి 2:** పంజాబ్ సరిహద్దుల్లో నిరవధిక దీక్ష నిర్వహిస్తున్న రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుంటే వారికిచ్చిన డిమాండ్లను నెరవేర్చాల్సిందిపోయి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని కేంద్రంపై ఢిల్లీ సిఎం అతిశి మోర్లేనా ధ్వజమెత్తారు. వెంటనే రైతు నాయకులతో చర్చలుజరిపి దల్లేవాల్ నిరవధిక దీక్షను వెంటనే విరమింపచేయాలని డిమాండ్ చేసారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ విడుదలచేసిన లేఖపై ఆమె స్పందించారు. బిజెపిహయాంలో రైతులకు ఎదురైన సమస్యలు గతంలో ఎన్నడూలేవని రైతు పరిస్థితి అత్యంత దయనీయంగా బిజెపి హయాంలోనే ఉందని అన్నారు. రైతులను మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం తరహాలో పరిగణిస్తోందని, అహింసపై ఉపన్యాసాలిస్తున్న కేంద్రం రైతు నేత నిరవధిక దీక్షపై ఎందుకు ఫోకస్ పెట్టలేదని అన్నారు. చౌహాన్ తన లేఖలో ఆప్ ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని తప్పుపట్టారు. ఆప్‌ప్రభుత్వం ఢిల్లీలో రైతుల సమస్యలపట్ల ఎన్నడూ శ్రద్ధ చూపించలేదన్న చౌహాన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన అతిశి పంజాబ్‌లో రైతులు ఆమరణ దీక్షను కొనసాగిస్తున్నారని వారి సమస్యలపై కేంద్రం తీసుకున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు.

సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాల సంయుక్త ఆధ్వర్యంలో పంజాబ్ ఢిల్లీ మధ్య శంభు, ఖనౌరి సరిహద్దుల్లో గత ఏడాది ఫిబ్రవరి 13వ తేదీనుంచి నిరవధిక దీక్షను నిర్వహిస్తున్నారని ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంవల్లనే వారు దీక్షను కొనసాగించాల్సి వస్తోందని అతిశి పేర్కొన్నారు.

## చిన్మయ్‌కృష్ణదాస్‌కు బెయిల్ నిరాకరణ

**చట్టోగ్రామ్, జనవరి 2:** ఇస్కాన్ మాజీ నేత, చిన్మయ్ కృష్ణదాస్‌కు చట్టోగ్రామ్‌లోని కోర్టు బెయిల్ నిరాకరించింది. గురువారం చట్టోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్‌కోర్టులో పటిష్ట భద్రత మధ్య ఈకేసులో విచారణ జరిగింది. విధ్వంసం కేసులో ఇరుపక్షాల మధ్య దాదాపు అరగంటసేపు వాదోపవాదాలు జరిగిన తర్వాత మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి మహ్మద్ సైపుల్ ఇస్లామ్.. చిన్మయ్ కృష్ణదాస్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించినట్లు మెట్రోపాలిటన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడ్వోకేట్ మోఫిజుర్ హక్ భూయియాన్ పేర్కొన్నారు. కాగా, గురువారం ఉదయం 11 గంటలకు చిన్మయ్ కృష్ణదాస్ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా 11 మంది సుప్రీంకోర్టు న్యాయవాదులు హాజరయ్యారు.

అంతకుముందు గత నెల 3న సెషన్స్‌కోర్టులో జరిగిన బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా చిన్మయ్‌కృష్ణదాస్ తరఫున న్యాయవాది లేకపోవడంతో తదుపరి విచారణను గురువారానికి కోర్టు నిర్ణయించింది. గత యేడాది అక్టోబరు 25న చిట్టగాంగ్‌లో బంగ్లాదేశ్ జాతీయ పతాకం పైన కాషాయ పతాకాన్ని ఎగురవేశారన్న ఆరోపణపై ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్‌పై దేశద్రోహం కేసు పెట్టడంతో బంగ్లాదేశ్‌లో అల్లర్లకు, అశాంతికి కారణమైంది. ఈ సందర్భంగా గత నవంబర్ 25న కృష్ణదాస్ అరెస్టుతో నిరసనలు, ఆందోళనలు చెలరేగాయి. అలాగే చిన్మయ్ కృష్ణదాస్ మద్దతుదారులు, పోలీసుల మధ్య ఘర్షణలు చెలరేగి విధ్వంసానికి దారితీసాయి. అదే నెల 27న చట్టోగ్రామ్ కోర్టు భవన సముదాయం బయట ఓ న్యాయవాది మరణిం చారు. దాంతో పరిస్థితులు మరింత విషమిం చడంతో ఆదిపురుష్ శ్యామ్‌దాస్, రంగనాథ్ దాస్‌బ్రహ్మచారి అనే మరో ఇద్దరు సన్యాసులను అదుపులోకి తీసుకున్నారని కోల్‌కతాకు చెందిన ఇస్కాన్ వర్గాలు తెలిపాయి.

## కేంద్రం వత్తాసుతో అక్రమ చొరబాట్లను అనుమతిస్తున్న బిఎస్‌ఎఫ్
### బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఆరోపణ



**కోల్‌కత్తా, జనవరి 2:** సరిహద్దుల్లోకి అక్రమ చొరబాటుదారులను బిఎస్‌ఎఫ్ దళాలు అనుమతిస్తున్నాయని, దీనివల్ల పశ్చిమ బెంగాల్‌ను నిస్తేజపరిచే కుట్రలుజరుగుతున్నాయని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. మణిపూర్ ఇతర ఈశాన్యప్రాంతాల్లోను, బెంగాల్ సరిహద్దుల్లో ఉన్న బిఎస్‌ఎఫ్ దళాలు దేశంలోకి అక్రమ దళాలను అనుమతిస్తున్నాయని ఆరోపించారు.

బిఎస్‌ఎఫ్ సిబ్బంది దేశ సరిహద్దుల్లో ఉన్న ఇస్లామ్‌పూర్; సీతాయి, చోప్రా ఇతర సరిహద్దు ప్రాంతాలనుంచి బంగ్లాదేశ్ చొరబాటుదారులను అనుమతిస్తున్నారని, వీరిసాయంతో రాష్ట్రాన్ని మరింత నిర్వీర్యం చేయాలని కుట్రలుచేస్తోందని ఆమె అన్నారు. రాష్ట్ర సచివాలయంలో పాలనాపరమైన సమీక్ష నిర్వహించిన మమతా అక్రమ చొరబాట్లపై తీవ్రంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న బ్లూప్రింట్ సాయంతోనే ఇదంతా జరుగుతోందని, అయితే గూండాలు భారత్‌లో ప్రవేశిస్తున్నాయని, సరిహద్దుల్లో రెండువైపులా కూడా శాంతియుత వాతావరణం కోరుకుంటున్నామని, బంగ్లాదేశ్‌తో మనకు మంచి సంబంధాలున్నాయని ఆమె అన్నారు. డిజిపి రాజీవ్‌కుమార్‌ను ఆదేశిస్తూ వెంటనే కఠిన కార్యాచరణ అమలుచేయాలని ఆదేశించారు. అలాగే కేంద్రానికికూడా ఘాటుగా లేఖలు రాయాలని నిర్ణయించారు.

టిఎంసి ప్రభుత్వంపై బాధ్యతను వేస్తూ కేంద్రం బిఎస్‌ఎఫ్‌ను పురిగొలుపుతోందని, డిజిపి వెంటనే ఈ అక్రమచొరబాటుదారులు వస్తున్న చోట కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

## అరెస్టు నేపథ్యంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు తన మద్దతు దారులకు సందేశం..

**సియోల్, జనవరి 2:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసననను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు కోర్టు నుంచి అంగీకారపత్రాన్ని తెచ్చుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో యూన్ తన మద్దతుదారులకు సందేశమిచ్చారు. జనవరి 6 లోపు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేస్తామని దర్యాప్తు అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో యూన్ మద్దతుదారులు సియోల్‌లోని ఆయన నివాసం ఎదుట భారీగా మొహరించారు. వారిని ఉద్దేస్తూ యూన్ మాట్లాడారు. తమ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించి దేశాన్ని ప్రమాదంలో పడేసేందుకు పనిచేస్తున్న శక్తులపై చివరివరకు పోరాడతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు యూన్‌ను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన తరఫు న్యాయబృందం హెచ్చరించింది. యూన్ సుక్ యోల్ మార్షల్ లా ప్రకటించడం పైనా దర్యాప్తు కొనసాగుతోంది. న్యాయవాదులతో పాటు పోలీస్, రక్షణ మంత్రిత్వశాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన జాయింట్ టీమ్ అధ్యక్షుడిని విచారిస్తోంది. కాగా మూడు సార్లు విచారణకు పిలిచినా ఆయన హాజరు కాకపోవడంతో అధికారులు అరెస్ట్ వారెంట్ కోరుతూ కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అంగీకరించింది. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ దక్షిణ కొరియా అధ్యక్షుడు ఇటీవల ఎమర్జెన్సీ మార్షల్ లా విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రకటనను విరమించు కున్నప్పటికీ ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# గాజాపై మళ్లీ జరిగిన దాడుల్లో పది మంది మృతి
### ముగ్గురు చిన్నారులు, మహిళలు, సైనిక అధికారులుసైతం మృతి



**గాజాసిటీ, జనవరి 2:** గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో పదిమంది చనిపోయారని పాలస్తీనా అధికారులు తెలిపారు. వారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారని, మరో ఇద్దరు హమాస్ అధీనంలోని పోలీస్ ఫోర్స్‌కు చెందిన ఉన్నతాధికారులు కూడా చనిపోయినట్లు ధృవీకరించింది. గురువారం ఉదయం వేళల్లోనే జరిగిన వైమానిక దాడిలో ఒక టెంట్‌ను ధ్వంసంచేసారని, ఇజ్రాయెల్ డిక్లేర్ చేసిన మానవతా ఆశ్రయం జోన్ మువాసిలో అక్కడ వందలాది మంది నిరాశ్రయులయినవారు నివసిస్తున్నట్లు పాలస్తీనా అధికారులు తెలిపారు. ఇజ్రాయిల్ దాడిలోముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు, మరో ముగ్గురు చిన్నారులు కూడా చనిపోయారని గాజా పోలీస్ డిప్యూటి బ్రిగేడియర్ జనరల్ హోస్సన్ షావాన్ తెలిపారు. ఇజ్రాయెల్ మిలిటరీనుంచి ఈ ఆరోపణలపై తక్షణ స్పందన కూడా ఏమీ రాలేదు. గాజాలో హమాస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఇజ్రాయిల్‌తో ఘర్షణకు ముందునుంచి కూడా సుపరిపాలన అందిస్తున్నట్లు బ్రిగేడియర్ తెలిపారు. అయితే ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో అనేక ప్రాంతాల్లో పోలీసులు పూర్తిగా తొలగిపోయారు. దీనితో సాదా దుస్తుల్లో ఉన్న హమాస్ సెక్యూరిటీ సిబ్బంది ఇప్పటికీ ఈప్రాంతంలో గస్తీ తిరుగుతున్నట్లు ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. గత ఏడాది అక్టోబరులో ఇజ్రాయిల్‌పై నిర్వహించిన హమాస్ దాడిలో 1200 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువమంది పౌరులే ఉన్నారు. అంతేకాకుండా 250 మందికిపైగా కిడ్నాప్‌చేసింది. వారిలో ఇప్పటికీ గాజా అధీనంలోనే ఉన్నారు. వారిలోమూడోవంతు మందిచనిపోయి ఉంటారని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్‌నిర్వహించిన దాడుల్లో 45 వేల మంది పాలస్తీనియన్లు చనిపోయారు. వీరిలో ఎక్కువగా మహిళలు, చిన్నారులే ఉన్నారు.

## ట్రాఫిక్ జామ్ నగరాల్లో బెంగళూరు టాప్!


**బెంగళూరు, జనవరి 2:** దేశంలోట్రాఫిక్‌జామ్ అంటే ముందుగా మనకు కర్ణాటక రాజధాని బెంగళూరునగరమే గుర్తొస్తుంది. స్వల్పదూరం వెళ్లడానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యకృత్యం. ఆసియాలోనే టాప్ పదినగరాల జాబితాలో ట్రాఫిక్‌జామ్ పరంగా బెంగళూరునగరం అగ్రస్థానంలో ఉంది. టామ్ టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ పది నగరాల జాబితాలో బెంగళూరు తొలిస్థానంలో ఉంది. పీక్ అవర్స్‌లో కేవలం పది కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయంపడుతోంది. టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా సుమారు 132గంటలపాటు ట్రాఫిక్ జామ్ లోనే చిక్కుకుపోతారు. దక్షిణ, ఉత్తర భారత దేశంలోని చాలా రాష్ట్రాలప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళతారు. ఐటి కంపెనీల్లో ఉద్యోగాలుచేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీనితో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలు చెక్‌పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలుచేసినప్పటికీ ఫలితాలు రావడంలేదు. పీక్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్ తప్పించుకోవడం అంటే లాటరీ గెలిచినంత సంబరంగా ఉంటుంది. బెంగళూరు తర్వాత పూణె రెండోస్థానంలో ఉంది. పదికిలోమీటర్ల దూరానికి 27.50 నిమిషాలుపడుతోంది. ఆ తర్వాత ఫిలప్పీన్స్‌లోని మనీలా 27.20 సెకన్లు, తైవాన్‌లోని తైచుంగ్ నగరంలో 26.50 నిమిషాలు, జపాన్‌లోని సప్పోరోలో 26.50 నిమిషాలు, తైవాన్‌లోని కావోసియుంగ్ నగరం 26 నిమిషాలు,జపాన్‌లోని నగోయా నగరం 24.20 నిమిషాలు, ఇండోనేసియాలోని జకార్తా నగరంలో 23.20 నిమిషాలు వరుసగా తర్వాతస్థానాల్లో ఉన్నాయి.

3-01pg6exHMNWJQE.qxd:3-01pg6exHMNWJQE.qxd 01/01/01 9:53 AM Page 1



# ఒక టీమ్‌లా పనిచేసి ప్రజల జీవితాలు మారుద్దాం

## అధికారుల సమావేశంలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు సహకరిస్తేనే ఏ ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సృజనాత్మక ఆలోచనా దృక్పథంతో ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిద్దామన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎన్నో ఆలోచనలు మేము చేస్తాం, వాటిని కార్యచరణలో పెట్టేదిశలో అధికారులు తమ అభిప్రాయాలను నిర్భయంగా తమతో పంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని ఆయా శాఖల్లోని కీలక అధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు కొత్త సంవత్సరం సందర్భంగా కొద్ది సేపు ముచ్చటించారు. రోజువారీ సమీక్షలకు భిన్నంగా.... అధికారులతో నూతన సంవత్సరం సందర్భంగా అధికారులతో ఆయన సంభాషణ జరిపారు. తన ఆలోచనలు, ప్రాధాన్యతలు, లక్ష్యాలను సీఎం చంద్రబాబు అధికారులకు వివరించారు. అధికారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహంతో పనిచేద్దాం అంటూ అధికారులను ప్రోత్సహించారు. మనమంతా ఒక టీం.. కలిసి పనిచేద్దాం.. ప్రజల జీవితాలు మారుద్దాం అని వారికి సూచించారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంస్కరణలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మీరు నాలో కొత్త సీఎంను చూస్తారు. ఏ నిర్ణమైన మీతో నేను చర్చిస్తాను, సాధ్యాసాధ్యాలపై మీ అభిప్రాయాలు తీసుకుంటున్నాను. మార్పు తేవాలనే సంకల్పానికి నూతనత్వం, సాంకేతికత జోడిస్తే శాఖల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని అధికారులకు సిఎం ఉద్బోదించారు. సిఎస్, డీజీపీ, సిఎంవో అధికారులతో పాటు. వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముందుగా ఆయా అధికారులకు, వారి శాఖలో పనిచేసే ఉద్యోగులకు ముఖ్యమంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహంతో పనిచేద్దాం అని

- పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంస్కరణల అమలు
- మార్పు తేవాలనే సంకల్పానికి నూతనత్వం, సాంకేతికత జోడిస్తే శాఖల్లో అద్భుత ఫలితాలు
- కొత్త సంవత్సరం సందర్భంగా అధికారులతో ముఖ్యమంత్రి

పిలుపునిచ్చారు. ఒక పాజిటివ్ ఎనర్జీతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సిఎం అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాలసీలకు సంబంధించి తన అనుభవాలను ముఖ్యమంత్రి గుర్తుచేసి వారిని మోటివేట్ చేశారు. 2025 సంవత్సరం లక్ష్యాలు ఏంటి, పనితీరు ఎలా ఉండాలనేది వారికి వివరించి కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖలో కూడా రిజల్ట్ ఓరియంటెడ్ గా పని జరగాలని సిఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో సిఎం మాట్లాడుతూ ఖిఖిఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో సంస్కరణలు అంటే పేదలకు వ్యతిరేకం అనే ప్రచారం ఉండేది. కానీ నాడు ధైర్యంగా సంస్కరణలు అమలు చేశాం. వెనుకడుగువేయకుండా కొత్త పాలసీలు తీసుకువచ్చి అమలు చేశాం. సంస్కరణలు పేదలకు వ్యతిరేకం కాదు.. పేదల జీవితాలు మార్చేవి అని నాడు తీసుకున్న నిర్ణయాలు నిరూపించాయి. అందుకే పేదల జీవితాలను మార్చే సంస్కరణల అమలులో ఎప్పుడూ చొరవ చూపుతాను. వాజ్ పేయి ప్రధాని గా ఉన్న సమయంలో రాష్ట్రంలో కూడా సంస్కరణలు మొదలుపెట్టాం. నేషనల్ హైవేల విషయంలో నాడు తీసుకున్న నిర్ణయంతో స్వర్ణచతుర్భుజి రోడ్లు వచ్చాయి. ఓపెన్ స్కై పాలసీ వల్ల విమానయాన రంగంలో అనూహ్య మార్పులు వచ్చాయి. పిపిపి విధానం వల్ల సంపద సృష్టి జరిగింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. నాడు హైదరాబాద్ లో చేసిన ప్రతి అభివృద్ది నేడు అద్భుత ఫలితాలను ఇస్తోంద్ధి అని సిఎం అన్నారు. ఆయా నిర్ణయాల సమయంలో తాను ఎదుర్కొన్న విమర్శలను కూడా గుర్తుచేసుకున్నారు. అయినా సరే మంచి సంకల్పంతో తీసుకున్న నిర్ణయాల విభజన తరవాత మళ్లీ ఎపిలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే రాష్ట్రం ఎంతో పురోగతి సాధించేది. రాష్ట్రాల అభివృద్ధిలో సుస్థిర ప్రభుత్వం అనేది కూడా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. ప్రజలకు మేలు జరుగుతుంది"అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. "2024 ఎన్నికల్లో ప్రజలు తిరుగు లేని తీర్పు నిచ్చారు. ప్రభుత్వంపై అనేక ఆశలు, ఆకాంక్షలు ఉన్నాయి. వీటిని నెరవేర్చే క్రమంలో అనేక నిర్ణయాలు తీసుకున్నాం.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో సిఎస్ విజయానంద్



**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కె.విజయానంద్ డీ.సీఎం క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర పాలనా యంత్రాంగం, వివిధ పథకాల అమలు తదితరంశాలపై ఆయనతో చర్చించారు. పలు అంశాలను సీఎస్‌ను అడిగి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు. ఇక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సి.ఐ.డి. విభాగం అడిషనల్ డీజీపీ డా.ఎ.రవిశంకర్, ఆయన బృందం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసింది. ఈ సందర్భంగా రవిశంకర్ సి.ఐ.డి. టీమ్ సభ్యులను ఉప ముఖ్యమంత్రివర్యులకు పరిచయం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ గారు ఈ రోజు సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నీరబ్ కుమార్ ప్రసాద్ గారికి జ్ఞాపిక అందించి సత్కరించారు.

# సాంస్కృతిక వైభవ పునరుద్ధరణ కోసం

# కళలను ప్రోత్సహించాలి

## జాతీయస్థాయి నాటికల పోటీలలో వక్తలు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతిపనిధి:** అంతరించిపోతున్న భాషలను కాపాడటంతోపాటు భారతీయ, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని కాపాడటమే లక్ష్యంగా కళలను ప్రోత్సహిద్దాం లక్ష్యంగా అజోవిభ కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నాటికల పోటీలు నిర్వహిస్తుంది. గురువారం నుండి విజయవాడలో ప్రారంభమైన ఈ పోటీలు ఈ నెల ఐదవ తేదీ వరకు జరుగుతాయి. వీటికి అనుసరణగా సాహిత్య సదస్సులు, విశిష్ట వ్యక్తులకు గౌరవ పురస్కారాల ప్రదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అజోవిభకందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ) తెలిపారు. 1993లో ఏర్పడిన అజోవిభ కందాళం ఫౌండేషన్ అప్పటి నుండి అనేక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తోందన్నారు. 32 సంవత్సరాలుగా "ప్రతిభా మూర్తి జీవితకాల సాధన సత్కారోత్సవంలను ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక నగరాల్లో నిర్వహిస్తున్నామన్నారు. సృజనాత్మక ప్రతిభను కనబర్చిన ప్రతిభామూర్తులను సత్కరించుకోవడం తమకు గర్వకారణమన్నారు. 2003 నుంచి సంస్కృతాంధ్ర భాషల్లో కృషి చేసిన వారికి "విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారం", "సరిలేరు నీకెవ్వరు విశిష్ట పురస్కారం"లను అందజేస్తున్నామన్నారు. అజోవిభకందాళం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.వి.రామానుజాచార్యులు మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ద్వారా తెలుగు సాహిత్యం, తెలుగు సంస్కృతి మరింత వ్యాప్తికోసం కృషిని కొనసాగిస్తున్నామన్నారు. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి కృషి చేస్తున్నామన్నారు. జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ గుండు నారాయణరావు మాట్లాడుతూ అజోవిభ కందాళం ఫౌండేషన్ తమ సంస్థతో కలిసి విజయవాడలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 32 మంది నిష్ణాతులైన సాహితీవేత్తలు, విశేష నటనా అనుభవం ఉన్న ఎందరో కళాకారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. తెలుగు డ్రామా నిర్వాహకులు డి.రామకోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కోసం, సాంస్కృతిక రంగానికి ఆరు దశాబ్ధాలుగా సేవలందిస్తున్న అప్పాజోస్యుల సత్యనారాయణ, ఆచార్య డిఎస్ఎన్‌మూర్తిలను గురువారం ఉదయం 11 గంటలకు బాలోత్సవ భవనంలో ఘనంగా సత్కరిస్తున్నామన్నారు. రంగస్థల ప్రముఖులు, సినీ ఆర్టిస్ట్ వైఎస్ కృష్ణేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని కేంద్రమైన విజయ వాడలో ఇంత పెద్దఎత్తున సాంస్కృతిక ఉత్స వాలు ఏర్పాటుచేయటం అభినందనీ యమ న్నారు. ఉత్సవాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ జి.వి. రంగారెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న భాషలు, సాంస్కృతిక వైభవాలను కాపాడటానికి అజోవిభ కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదికలు కృషిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి చలసాని కృష్ణప్రసాద్ పలువురు నాటక రంగ, సినీ, సాహిత్య ప్రముఖులు పాల్గొన్నారు. విజయ వాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె చుక్కపల్లి పిచ్చయ్య ఎసి ఆడిటోరియం)లో గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభ సభ జరిగింది. సాయంత్రం. 6.30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన కళాంజలి కళాకారుల "అన్నదాత నాటిక ప్రదర్శన రాత్రి 8 గంటలకు రెండో ప్రదర్శనగా వేదాంతం నాటిక ప్రదర్శించారు.

# పెన్నేపల్లి వద్ద స్టీల్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

## - ఒకరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషమం

**నాయుడుపేట (పెళ్లకూరు), జనవరి 2 ప్రభాతవార్త:** పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామ సమీపంలో ఉన్న అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పరిశ్రమలోని బాయిలర్లు పేలిపోవడంతో పెద్దఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురు కార్మికులు చికిత్సలు పొందుతున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పరిశ్రమలోని కార్మికులు హాహాకారాలు చేశారు. అయితే ఈ ఘటనలో మొత్తం ఆరుగురు గాయపడ్డారు. వీరిలో సిపాయిలాల్, రవిబార్వాస్, సోను అనే కార్మికుల పరిస్థితి విషమంగా ఉండటంతో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్సల అనంతరం నెల్లూరుకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్సల నిమిత్తం చెన్నైకి తరలించారు. వీరిలో సిపాయిలాల్ (30) అనే కార్మికుడు చెన్నైలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రవిబార్వాస్, సోను అనే కార్మికుల పరిస్థితి విషమంగా ఉంది. సుమారు 25 టన్నుల సామర్థ్యం ఉన్న కాలం చెల్లిన ఫర్నెస్ బాయిలర్ ప్రమాదవశాత్తు భారీ విస్ఫోటనం చెంది, దాని నుంచి పెద్దపెద్ద శబ్ధాలతో మంటలు ఎగిసిపడినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీలో చోటుచేసుకున్న విస్ఫోటనంతో మంటలు, శబ్ధాల కారణంగా గ్రామంలోని ఇళ్లలో వస్తుసామగ్రి కింద పడిపోయి గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, సిఐ సంగమేశ్వరరావులు ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు.

# రజకవృత్తిదారులకు అండగా ఉంటాం

## - ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి. సావిత్రి



రజక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,డైరెక్టరుల ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**విజయవాడ,జనవరి2,ప్రభాత వార్తప్రతినిధి:** రజకు వృత్తిదారుల అభివృద్ధి బాటలో పయనించేలా వారికి అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి. సావిత్రి తెలిపారు. నగర శివారుల్లో గొల్లపూడి బీసీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రజక ,సంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సి. సావిత్రి మాట్లాడుతూ రజకులకు ఈ రోజు సుధినమని దానికి కారణం ఎంపికైన 15 మంది డైరెక్టర్ల చేత ఛైర్ పర్సన్ గా నేను ప్రమాణ స్వీకారం చేయించడమేనన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క కార్పొరేషన్ ఛైర్మన్ కూడా ఇలా ఎంపికైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించలేదన్నారు. మా అందిరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో ఒక గుర్తింపును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను ప్రభుత్వం అమలు చేసి వారిని వృత్తి పరంగా మరింత ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ లో బట్టలు ఉతికే పనిని రజకులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి ఫలాలు రజకులకు చేరితే ఆ జాతి అభివృద్ధి బాట లో పయనిస్తుందన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షాపులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజకుల కులస్తులకు కూటమి సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రజక కుల వృత్తులకు చెందిన పనిముట్లు వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిట్ట చివరి రజక బిడ్డ వరకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానన్నారు. శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అధివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. బీసీ లతో మమేకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ లను ఉన్నత స్థాయికి ముఖ్యమంత్రి చేర్చారన్నారు. 201419 మధ్య రజకులకు రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 2019 లో వచ్చిన ప్రభుత్వం బీసీ ల అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు.

# మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## - కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు ఉచితంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు



**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను గురువారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి గారి చొరవతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (భెల్) సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 2 కోట్ల నిధులతో ఈ వాహనాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనం కృష్ణా జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవలు అందించనుంది. మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉన్నాయి. ఈ వాహనంలో ఏడు రకాల పరికరాలు అమర్చారు. వారంలో మూడు రోజులపాటు ఒక మండల పరిధిలోని గ్రామాల్లో సంచరిస్తూ అల్ట్రా సౌండ్, మెమోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్ రే, కెమికల్ అనాలసిస్, కొలస్కోపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ద్వారా ఏడాదికి 40 వేల మరణాలు అరికట్టవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజల కోసం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిన భెల్ కంపెనీ ప్రతినిధులను, చొరవ చూపిన ఎంపీ వల్లభనేని బాలశౌరి గారిని ఈ సందర్భంగా ప్రవన్ కళ్యాణ్ గారు అభినందించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఈ వాహనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ గారు, మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ గారు, వర్ల కుమార రాజా గారు, శ్రీ కాగిత కృష్ణప్రసాద్ గారు, శ్రీ వెనిగెండ్ల రాము గారు, శ్రీ బోడే ప్రసాద్ గారు, యార్లగడ్డ వెంకట్రావు గారు, కృష్ణా జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ గారు, రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ సర్వీసెస్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి కల్యాణ, రథోత్సవాలను వైభవంగా నిర్వహించాలి:ఎమ్మెల్యే వరప్రసాద్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 2, ప్రభాతవార్త..** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ రథోత్సవ ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అధికారులకు సూచించారు. అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణం షెడ్డులో గురువారం ఏర్పాటుచేసిన ఉత్సవాల సమీక్షా సమావేశం అమలాపురం ఆర్డీవో అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లుపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యు లు ప్రసంగిస్తూ ఫిబ్రవరి 4 నుండి 13 వరకు నిర్వహించే ఉత్సవాల్లో అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఉత్సవాల ఏర్పాట్లలో ప్రతి ఒక్కరూ తమ విధులు నిర్వహిస్తూ ప్రతీ భక్తునికి స్వామివారి కల్యాణం తిలకించడంతో పాటుగా స్వామి వారిని దర్శించుకుని సురక్షితంగా ఆధ్యాత్మిక భావంతో ఇంటికి వెళ్లే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిబ్రవరి 7 న కల్యాణం, ఫిబ్రవరి 8న రథోత్సవం, ఫిబ్రవరి 12న చక్రస్నానం (సము ద్ర స్నానం,) ఫిబ్రవరి 13న తెప్పోత్సవం వంటి ప్రధాన ఘట్టాలపై సమీక్షించారు. ఆర్డీవో కె. మాధవి మాట్లాడుతూ ఉత్సవాలను ఉత్సాహంగా విధుల కోసం కాకుండా భక్తి సేవా దృక్పథంతో చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆమె సూచించారు. ఆలయ ప్రాంగణంలో జరిగే కల్యాణం, దర్శనాలకు భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఫిబ్రవరి 4 నుంచి ఫిబ్రవరి 13 వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించా లన్నారు. ప్రతి ఏటా మాఘ మాసం శుద్ధ సప్తమి నుంచి బహుళ పాడ్యమి వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, మాఘ శుద్ధ దశమి నాడు స్వామివారి కళ్యాణం, ఏకాదశి నాడు స్వామి వారి రథోత్సవం జరుగుతాయన్నారు.

# ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

## - మూడు ఎర్రచందనం దుంగలు స్వాధీనం
## - అడవిలోని మరికొంత మంది కోసం టాస్క్ ఫోర్సు తీవ్రంగా గాలింపులు

**తిరుపతి కార్పొరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :** శ్రీవారిమెట్టు సమీపంలో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలు టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్‌ల మార్గనిర్దేశంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టి. విష్ణువర్ధన్ కుమార్ టీమ్ బుధవారం చంద్రగిరి మండలం, బాకరాపేట రేంజిలోని నాగపట్ల బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు శ్రీవారిమెట్టుకు పడమర వైపుకు చేరుకునే సరికి ముగ్గురు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుట్టుముట్టే సరికి ఒక వ్యక్తి దుంగను పడేసి పారిపోగా, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేశారు. అక్కడ మూడు దుంగలను సేకరించి, అరెస్టు చేసిన ఇద్దరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. వీరిపై టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయగా, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావ్ఫు పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు నాయుడు



విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్తప్రతినిధి: దేశంలో పాలనపరంగా సాంకేతిక ఆవిష్కరణలకు అవకాశం కల్పించిన దివంగత మాజీ ప్రధాని నరసింహారావు చారిత్రక పురుషుడని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సీనియర్ జర్నలిస్ట్ అప్పరుసు కృష్ణారావు, మాజీ ప్రధానమంత్రి శ్రీ పీ.వీ.నరసింహారావు దేశానికి చేసిన సేవలు, ఆయన రాజకీయ జీవితం గురించి తెలిసేలా రచించిన పాములపర్తి వెంకట నరసింహారావ్ఫు పుస్తకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా చంద్రబాబు సమకాలీన చరిత్రలో చెప్పుకోదగ్గ రాజకీయ నేత, ఆర్థిక సంస్కర్త అయిన పీవీ నరసింహారావు 18 భాషలు తెలిసిన మేధావి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఆయన గురించి ఈ తరం తెలుసుకునేలా సరళమైన భాషలో సంక్షిప్తంగా రాశారంటూ అప్పరుసు కృష్ణారావు గారిని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. సీఎంకు పుస్తకం అందజేసిన వారిలో అప్పరుసు కృష్ణారావుతో పాటు సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు గారు, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు ఉన్నారు.

# హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్గించాలి: చట్టాలు చేయాలి

## శ్రీకాళహస్తిలో చైతన్య ర్యాలీ

**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త** హిందూ దేవాలయాలకు స్వయంప్రతి పత్తి కల్గించాలని ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని ధర్మాచార్యులు రూపొందించిన విధి విధానాలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 5 విజయవాడలోజరుగు హైందవ శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఈ సభకు భారీ ఎత్తున జనాన్ని సమీకరించాలని కోరూతూ చైతన్య ర్యాలిని గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో నిర్వహించారు. భారీ ర్యాలిని కోలా ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. హిందువుల మనోభావాలను ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి: సమాజంలో అత్యధిక శాతం ఉన్న హిందువుల మనోభావ వాలను ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని కోలా ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఇటీవల టిటిడిలో పవిత్రమైన లడ్డు ప్రసాదాలకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా హిందువులకు దిగ్భ్రాంతిని కల్గించిందన్నారు. దేవాలయాల నిర్వహణలో హైందవేతరులను భాగస్వాముల్ని హిందువుల విశ్వాలను దెబ్బతీస్తున్నారన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలలో కుంభాభిషేకం



**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో వచ్చేనెల 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఇందుకు పూర్తి అయిన మండపాలు, దేవాలయాల కుంబాభిషేకం ఈ నెల 20 నిర్వహించుటకు ఆలయ అర్చకులు సూచించారని ఆలయ కార్యనిర్వహాణాధికారి టి.బాపిరెడ్డి గురువారం వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం శైవ క్షేత్రంగా ప్రసిద్ది చెందిందన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాల నిర్మాణం వివిధ దశల్లో ఉండేదన్నారు. అయితే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి చొరవ చూపి కాంట్రాక్టర్లను చైతన్యవంతుల్ని చేసి పనులు పూర్తి చేయించారని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగ పట్టణ నడిబొడ్డులో ఉన్న కుమారస్వామి తిప్పవద్ద దిగువ భాగాన వినాయక మండపం పురాతనమైనది కాబట్టి దానిని తొలగించి రూ.24లక్షలతో మండపం పునర్నిర్మాణం జరిగిందన్నారు. దానిని ఈ నెల 20 న కుంబాభిషేకం జరపనున్నట్లు వివరించారు. అలాగే సుమారు 10 సంవత్సరాల నుంచి నిర్మాణానికే పరిమితమైన రూ.1.25కోట్లు అంచనాల వాహనాల మండపంను పూర్తి చేయించారన్నారు. ఈ మండపం శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించి అక్కడ నుంచి వాహనాల్లో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి అన్నారు. ఈ మండపం నిర్మాణం పూర్తి అయ్యిందని దానిని ఈనెల 20 న కుంబాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

కాగా శ్రీకాళహస్తీశ్వరుని అనుబంధమైన హర హర తీర్థంలో పురాతన కాలం నాటి స్వామి అమ్మవార్ల ఆలయాలను రూ.50లక్షలతో జీర్ణోద్ధారణ గావించారని వాటి కుంబాభిషేకం కూడా నిర్వహించుటకు ఆలయ అర్చకులు వివరించారు.

వెంటనే ఏర్పా టుకు ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించామన్నారు. ఈ నెల 19, 20వ తేదుల్లో కుంబాభిషేకాల సంబరాలు ఏర్పాటు చేసినట్లు ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.

ఇందుకు సన్నాహాలు చేపట్టినట్లు వివరించారు.

3-1P◻g7exHMNWJQE.qxd:3-1P◻g7exHMNWJQE.qxd 01/01/01 9:51 AM Page 1



# సామాన్యభక్తులకు ప్రాధాన్యం: ఇఒ కె రామచంద్రమోహన్

**ఇంద్రకీలాద్రి, జనవరి 2, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మవారిని దర్శించుకోడానికి వచ్చే సామాన్య భక్తులకు త్వరితంగా, సులభంగా, సౌకర్యవంతంగా సేవలందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఇఒ కె రామచంద్ర మోహన్ అన్నారు. గురువారం ఆయన ఆలయ ప్రాంగణమంతా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సేపు వేచివుండకుండా సంతృప్తికరంగా దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. - దుర్గమ్మను దర్శించుకున్న విఐపిలు: దుర్గమ్మవారిని గురువారం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఆయన దుర్గమ్మ దర్శనం చేసుకున్న తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ కె రామచంద్ర మోహన్, ఎండోమెంట్ అదనపు కమీషనర్ టి చంద్రకుమార్, ఎండోమెంట్ ఛీఫ్ ఇంజనీర్ జివిఆర్ శేఖర్, ఆలయ డిప్యూటి ఇఒ ఎం రత్నరాజులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్షను విరాళంగా చిలకలూరిపేటకు చెందిన నాగండ్ల అద్రిత్ తమ కుటుంబసభ్యులతో కలిసి గురువారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ˘ర్గమ్మవారి ఆలయంలో గురువారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ అకాడమి ఆచార్యులు వేంకట శివ రామకృష్ణ కుమార్ నేతృత్వంలో 15 మంది శిష్యబృందం గణేశస్తుతి, కొలువైతివా రంగశాయి, అఖిలాండేశ్వరి, ఆనందతాండవం, కాలబైరవాష్టకం, జయజనార్ధన, కృష్ణశబ్దం, బృంద వన నిలయం, అలివేలు మంగా, అణురేణు పరిపూర్ణమైన అన్నమయ్య, కొలుకక నడవరో, సంగీత సామ్రాజ్య, గరుడ గమన, నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు.



మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి దుర్గమ్మ చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ అధికారులు

# ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు

## ఇంధన శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్

## - దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**విజయవాడ,, జనవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024 ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఇంధన శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో ఏపీ ట్రాన్స్కో, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.విజయానంద్ , ఏపీ జెన్కో ఎండీ శ్రీ కె .వి.యన్.చక్రధర్ బాబుతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విజనరీ లీడర్, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా అధిక విద్యుత్ ఉత్పత్తి కోసం, వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు, విద్యుత్ సంస్థల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తిశి బినివిదివీ, తిశి గ్ప్ర్భ్ర్ర్ర కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వం విద్యుత్ శాఖను సంస్కరించే దిశగా అడుగులు వేసిందని, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనించేందుకు ఎన్నో కార్యక్రమాలకు నాంది పలుకబోతుందని మంత్రి చెప్పారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024 తీసుకుని వచ్చింది. దీని ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. రాబోయే కాలంలో తిశి గి ప్ర చ్ఛ భ ్ర ్ర రూ.15,729 కోట్ల వి ల ం ఎ ై స ప్రా జె క్ట ల న ం అమలు చేస్తుందని, దీని ద్వారా 71 సబ్ స్టేషన్లు, 16,507 ఎ ం వీ ఏ ట్రా న్స్ ఫార్మ ష న్ సామర్థ్యం, 4696 సీకేఎం టాన్స్మిషన్ లైన్స్ ను జోడిస్తుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకంలో పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టుల (పి.ఎస్.పి.) రంగంలోకి ఏపీ జెన్కో అడుగుపెట్టిందని, ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఎగువ సీలేరులో 1350 మెగావాట్ల సామర్థ్యంతో సొంతంగా పి.ఎస్.పి. నిర్మించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పీక్ లోడ్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని దశల వారీగా 5000 మెగావాట్ల సామర్థ్యంతో సంయుక్త భాగస్వామ్యంలో అయిదు పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు (పి.ఎస్.పి.లు) నిర్మించాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్.హెచ్.పి.సి. తో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ.) కుదుర్చుకోవడం ఏపీ విద్యుత్ రంగంలోనే కీలక ముందడుగు అని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు అంకితభావం, నిబద్ధతను కనబరుస్తూ.. ఆంధ్రప్రదేశ్ ను విద్యుతాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని.. ఈ క్రతువులో మీ భాగస్వామం కీలకమని తాను నమ్ముతున్నానని , తిశి గ్ప్ర్భ్ర్ర్ర, తిశి బినివిదివీ పేరు ప్రతిష్టలు దేశ వ్యాప్తంగా ఇనుమడింప చేసేలా ఏపీ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తి గతంగా, సమిష్టి గా అంకిత భావంతో కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త ఏడాది సందర్భంగా విద్యుత్ సంస్థలు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేలా సిబ్బంది ముందడుగు వేయాలని మంత్రి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏపీట్రాన్స్కో డైరెక్టర్ శ్రీ ఏకేవీ భాస్కర్, ఏపీజెన్కో డైరెక్టర్ హైడెల్ / ఎఫ్ఏసి శ్రీ ఎం.సుజయ్ కుమార్, డైరెక్టర్ థర్మల్/ఎఫ్ఏసి శ్రీ పి. అశోక్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ హెచ్ఆర్/ఎఫ్ఏసి శ్రీ పి నవీన్ గౌతమ్, ఏపీట్రాన్స్కో , ఏపీజెన్కో చీఫ్ ఇంజనీర్లు, సీజీఎం లు పాల్గొన్నారు.



ట్రాన్స్కో ఏపీ జెన్కో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంధన శాఖా మంత్రి శ్రీ గొట్టి పాటి రవికుమార్. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

# బిజెపి, ఆర్ఎస్ఎస్, పోలీసులపై విరుచుకుపడ్డ జెసి ప్రభాకర్ రెడ్డి

## అప్పుడు బస్సులు ఆపించారు అంతే - ఇప్పుడు బస్సులనే కాల్చారు : జెసి

**అనంతపురం, జనవరి 2, (ప్రభాతవార్త** బ్యూరో)అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో కేవలం మహిళల కోసం ప్రత్యేకంగా డిసెంబర్ 31 రాత్రి నేను నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలపై విమర్శలు చేసిన ఆర్ఎస్ఎస్,బిజెపి, వీహెచ్పీ నాయకులపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమం పై విమర్శలు చేసిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు థర్డ్ జెండర్ కంటే ఇంకా తగ్గ నాకొడుకులంటూ జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దివాకర్ ట్రావెల్స్ షెడ్ లో ఉన్న రెండు దివాకర్ ట్రావెల్స్ బస్సులు బుధవారం రాత్రి ఒకటో తేదీ అగ్నికి ఆహుతి అయ్యింది.. ఈ సంఘటనకుగల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.. ఈ నేపథ్యంలో గురువారం తాడపత్రి లో తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సినీనటి మాధవి లత కు తాడిపత్రి గురించి ఏం తెలుసు అని ఆమె దుస్తులు లేకుండా ఫోటోలు విడుదల చేస్తాదని ఆయన ఆరోపించారు..ఇక అనంతపురంలో తన బస్సులు పథకం ప్రకారం దగ్ధం చేసినా పోలీసులు షార్ట్ సర్క్యూట్ అంటూ కేసు నమోదు చేయడంపై జేసీ పోలీసుల తీరుపై తప్పుబట్టారు. పోలీసులకు చేతకాదు కాబట్టే నేను ఫిర్యాదు చేయలేదు, మీకు చేతనైతే సుమోటోగా కేసు నమోదు చేసి నా బస్సులు పథకం ప్రకారం నిప్పంటించిన వారిపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. పోలీసుల పై నాకు నమ్మకం లేదు, మీకు నిందితులు ఎవరో పట్టుకునేకి చేతకాదు కాబట్టే షార్ట్ సర్క్యూట్ అంటూ కేసు నమోదు చేశారు అని తీవ్ర విమర్శలు చేశారు.. వైసిపి ప్రభుత్వం లో 450 కోట్లు డబ్బులు పోగొట్టుకున్నానని, ఇప్పుడు రెండు బస్సులు అంటిస్తే ఏమి అవుతుందంటూ జెసి అన్నారు. వీరి కంటే వైఎస్ జగన్ చాలా మేలని, జగన్ తన ప్రభుత్వంలో కేవలం బస్సులు మాత్రమే నిలబెట్టా దని , మీ బిజెపి ప్రభుత్వంలో నా బస్సులు తగలబెట్టిచారని జెసి సంచలన ఆరోపణలు చేశారు.

# అనంతలో 4న 10వేల మందితో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఈ నెల 4వ తేదిన ఉదయం 10 గంటలకు 10వేల మందితో సామూహిక హనుమాన్ ఛాలీస్ పారాయణం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హనుమాన్ ఛాలీసా పారాయణ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అనంతపురం నగర ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు. హనుమాన్ ఛాలీసా పారాయణ సమితి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి వడియం పేటలోని అభయాంజినేయస్వామి దేవాలయం వ్యవస్థాపకులు ప్రబోదస్వామి, సుంకు వేణుగోపాల్, ఆకుల రాఘవేంద్ర, హర్ష జయన్, ఇంజినీరింగ్ వపన్‌కుమార్, రిటైర్డ్ టీచర్ వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమం విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హంపి స్వామిజీ విద్యారంగ భారతి, మంత్రాలయం స్వామిజీ సుదీంద్ర తీర్థ, భగవత వ్యవస్థాపకులు ఎల్‌వి.గంగాధర్‌శాస్త్రి, తదితరులు హాజరవుతున్నారు. 4వ తేదిన ఉ దయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 10వేల మందితో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆరు వేల మంది స్కూల్ పిల్లలు, ముఖ్యంగా 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు పాల్గొనే విధంగా నిర్వాహకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా స్కూళ్లకు సంబంధించి బ్యాడ్జీలను సైతం ఇచ్చారు. గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో 60 పాఠశాలల్లో ప్రతి మంగళవారం ఉదయం 6:30 గంటలకు ఆసక్తి ఉన్న విద్యార్థులతో హనుమాన్ ఛాలీసా పారాయణం నిర్వహిస్తూ వచ్చామని నిర్వాహకులు తెలిపారు. 10వేల మందితో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆరు వేల మంది విద్యార్థులు కాగా మిగతా 4వేల మంది అనంతపురం నగరంలోని వివిధ ఆలయాలకు చెందిన ప్రతినిధులు, భక్తులు హాజరవుతారన్నారు.

# ఒకరిది శపథం.. మరొకరి పంతం.. ఇంకొకరిది పట్టుదల..!

**ఒంగోలు, ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో కొన్ని చారిత్రాత్మకమైన తీర్పులకు వేదికగా నిలిచింది. 2019 ఎన్నికల తరువాత టీడీపీ ఓటమి పట్ల చంద్రబాబుతో వైసీపీ నడుచుకున్న విధానం ఆ పార్టీలోని మంత్రులు, నాయకులు, ఒక మాజీ ముఖ్యమంత్రి అనే కనీస గౌరవం ఇవ్వకుండా సంస్కారాన్ని మరిచి చేసిన వ్యాఖ్యలు బాబు రాజకీయ జీవితంలోనే చీకటి రోజుగా చెప్పవచ్చు. టీడీపీ పార్టీని రాజకీయంగా దెబ్బకొట్టడానికి, బాబును మానసికంగా వేదించింది జగన్ అండకో. అతనే కాక రాజకీయాలకు ఏ మాత్రం సంబంధం లేని ఆయన సతీమణి భువనేశ్వరిని కూడా రాజకీయ వేదికల మీదకు లాక్కొచి మరి అసెంబ్లీ సాక్షిగా అవమానించారు. అయితే ఆనాడు తన కుటుంబానికి అసెంబ్లీలో జరిగిన ఘోర అవమానానికి కళ్లుచమర్చిన చంద్రబాబు ఈ కౌరవ సభను గౌరవ సభగా మార్చి ముఖ్యమంత్రిగానే తిరిగి ఇక్కడ అడుగుపెడతాను అంటూ శపథం చేసి చట్టసభల నుంచి ప్రజాక్షేత్రానికి వచ్చారు. అయితే ఆ చట్టాన్ని కూడా తమ చుట్టంగా మార్చుకున్న వైసీపీ బాబును అరెస్టు చేసి సుమారు 60 రోజుల పాటు జైలులో నిర్భందించగలిగారు. ఆనాడు అవమాన భారంతో బాబు చేసిన శపథం నేడు 164 సీట్ల అఖండ మెజార్టీతో నెరవేర్చుకుని ముఖ్యమంత్రిగా గౌరవ సభలో అడుగు పెట్టారు చంద్రబాబు. ఇక పార్టీ పెట్టి పదేళ్లు గడిచింది. పోటీ చేసిన రెండు చోట్ల ఓటమి ఎదరైంది. ఇటువంటి వారు రాజకీయాలకు పనిరారంటూ వైసీపీ జనసేనఅధినేత పవన్‌కళ్యాణ్‌పై విరుచుకుపడిపోయింది. ప్యాకేజీలు తీసుకుంటూ భార్యలను మారుస్తూ, స్థిమితం లేని రాజకీయం చేస్తూ చివరికి బాబు పల్లకి మోసే ఒక దత్త పుత్రిడిగా మిగిలిపోతావంటూ వైసీపీ చేసిన అవమానాలకు, అవహేళనకు బదులు చెప్పే రోజుల కోసం వైసీపీ లేని ఆంధ్రప్రదేశ్ అంటూ పట్టుదలతో పని చేసిన పవన్ కళ్యాణ్ మూడు పార్టీల పొత్తులతో హండ్రెడ్ శాతం స్ట్రైక్ రేట్‌తో జనసేనను గెలుపించుకుని వైసీపీ మీద పై చెయి సాధించారు.

# హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగిస్తోన్న సర్కారు

## విపక్షాల గొంతునొక్కడం ఇప్పటికైనా మానుకోవాలి

## రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు : బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడుతున్న బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నూతన యేడాదిలో అయినా హామీలను నెరవేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రైతు బరోసా ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారని, కౌలు రైతులకు 1200 కోట్ల రూపాయలు కూడా ఇవ్వకుండా మార్చేస్తున్నారన్నారు. రైతు కూలీల సంగతి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. గుత్తేదారుల కోసం ఏమైనా దాస్తున్నారో డిప్యూటీ సిఎం సమాధానం చెప్పాలన్నారు. డబ్బు ఇవ్వకుండా ఎవరైనా ఆపుతున్నారా సమాధానం చెప్పాలన్నారు. రైతు భరోసాపై వేసిన మంత్రివర్గ సబ్ కమిటీ నివేదిక ఎందుకు ఇవ్వలేదన్నారు. కేబినెట్ మీటింగ్‌లో రైతు బరోసాపై నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎకరాకు 12వేల రూపాయలు రైతు బరోసా ఎప్పుడు ఇస్తారో కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కౌలు రైతులకు ఇస్తానన్న 12వేలు ఇవ్వలేము అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారని, అయితే కాంగ్రెస్‌లో లేని కారణంగా గతంలో ఆ పార్టీ తీసుకున్న నిర్ణయం తుమ్మల నాగేశ్వరరావు కు తెలియదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు పొంతన లేకుండా మాట్లాడటం దారుణం అన్నారు. పెట్టుబడి రాక ఇబ్బందులు ఎక్కువగా పడేది కౌలు రైతులేనని, 35వేల కోట్ల రూపాయలు రైతన్నలకు ప్రభుత్వం బకాయి పడింద న్నారు. వాటిని ఈ నెలలోనే రైతులు, కౌలు రైతు చెల్లించాల న్నారు. రూ. 1,38,117 కోట్ల రూపాయల అప్పు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం, రోజుకు 354కోట్ల రూపా యల అప్పు చేస్తుందన్నారు. 30వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నది వాస్తవం కాదా అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసికూడా ఒక్క సంక్షేమ పథకాలు కూడా అమలు చేయడంలేదన్నారు. రుణమాఫీ కూడా 60 నుంచి 65శాతం మాత్రమే చేసింద న్నారు. రూ.1.18లక్ష కోట్ల రూపాయలు దేనికి ఖర్చు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం అమలు గురించి కూడా మాట్లాడటం లేదన్నారు. రూ.14వేల కోట్ల రూపాయలు కేటాయించి మహిళలకు న్యాయం చేయాలని కోరుతు న్నామన్నారు. పెన్షన్‌ను రూ.4వేలకు పెంచి ఇచ్చేలా ఈ కేబినెట్ లో నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇల్లు ఇస్తారా గ్రామ సభ పెట్టి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేస్తారా అంటూ ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

# ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలి

## వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిపిఎం నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సర్వే నెం.255లోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న ఇండ్లకు పట్టాలు ఇచ్చి.. వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీపీఎం నాయకులు గురువారం వినతిపత్రం సమర్పించారు. సీఎంని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జి నాగయ్య, టి సాగర్ రాష్ట్ర నాయకులు వెంకట్రాములు ఉన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెం.255లోని 220 ఎకరాల ప్రభుత్వ భూమిలో 150 ఎకరాల భూమిని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ హయాంలో కొంతమంది పేద రైతులకు అగ్రిమెంటు పట్టాలు ఇచ్చారని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. మిగిలిన 70 ఎకరాల భూమి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎంఎల్ఏ బానోత్ శంకర్‌నాయక్, అతని బినామీలు అయిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు. పైన పేర్కొన్న సర్వేనంబర్‌లో పేదలు సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని రెండేళ్ళుగా నివసిస్తున్నారని... అయితే మాజీ ఎంఎల్ఏ శంకర్‌నాయక్, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రోద్భలంతో ఆనాటి అధికారులు పేదల గుడిసెలను తొలగించి, ఆ భూమిని ఆక్రమణదారులకు అప్పగించడం కోసం గుడిసెవాసులపై 18సార్లు దాడులు చేశారని సీఎం దృష్టికి సీపీఎం నేతలు తీసుకొచ్చారు. గుడిసెలను కూల్చివేసి 200మందిపై అక్రమ కేసులు పెట్టారని.. వారిలో 20మందిని జైలుకు పంపారని.. వారిలో 10మంది మహిళలను అర్ధరాత్రి చిత్రహింసలు పెట్టి 15 రోజులు జైలుకు పంపారని పేర్కొన్నారు. ఇంత నిర్బంధం ప్రయోగించినా కూడా పేదలు గత్యంతరం లేక అట్టి గుడిసెల్లోనే నేటికీ జీవిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రశాంతంగా ఉన్నప్పటికీ.. ఈమధ్య కాలంలో గుడిసెలు ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు పేదలపై ఒత్తిడి చేస్తున్నారని నేతలు తెలిపారు. కాబట్టి తమరు జోక్యం చేసుకుని, గుడిసెలు వేసుకుని నివాసముంటున్న స్థలంలోనే పేదలకు పట్టాలు ఇచ్చి.. వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఎం నేతలు కోరారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్టు నేతలు తెలిపారు.

# నీటిపారుదల ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి

## ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో నీటిపారుదల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించి లక్ష్యాలను సకాలంలో సాధించడానికి అంకిత భావంతో పనిచేయాలని నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (పరిపాలన,సాధారణ అంశాలు) జి అనిల్‌కుమార్ అన్నారు. జలసౌధలో గురువారం టిఎస్ ఎంఇఎస్ ఏ రూపొందించిన క్యాలెండర్‌ను ఇఎన్‌సి జి.అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. విజిలెన్స్ ఇఇ శారద, అసోసియేషన్ ప్రెసిడెంట్ జమీర్‌పాష, సెక్రటరీ మహ్మద్‌గౌస్, సలహాదారు అజ్మల్‌ఖాన్, వర్కింగ్ ప్రసిడెంట్ అస్మత్‌అలీలకు తొలి క్యాలెండర్‌లు ఇఎన్‌సి లాంఛనంగా అందజేశారు. 2025 క్యాలెండర్‌లోని ప్రతిరోజును వృథా చేయకుండా పనిచేస్తేనే నీటిపారుదలశాఖ సకాలంలో ప్రాజెక్టులు కాల్వలు, ఇతర మరమ్మతులు పూర్తి చేసుకోగలదని అనిల్ ఈ సందర్భంగా ఉద్యోగులకు ఉద్భోదించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ అస్మాత బుస్సుమ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# హైకోర్టులో పూర్తిస్థాయి న్యాయమూర్తుల నియామకానికి చర్యలు చేపట్టాలి

## బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఈ విషయంపై సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదని తెలిపారు.తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ,ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావన్నారు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందేనని డిమాండ్ చేశారు. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు.

జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్‌డెక్ ఫ్లైఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం కాదు.. కెసిఆర్ కుటుంబ అక్రమాలపై నోరు మెదపండి

## పేదలు గుర్తుపెట్టుకొనే ఒక పథకం పదేళ్ల బిజెపి పాలనలో ఉందా?

## రూ.15 లక్షలు జన్‌ధన్ ఖాతాల్లో ఎందుకు వేయలేదు?! : ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం కాదు, కెసిఆర్ కుటుంబ అక్రమాలపై నోరు మెదపండని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తెలంగాణ బిజెపికి సలహా ఇచ్చారు. అసెంబ్లీలో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చౌకబారు విమర్శలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు ఆపాలని సూచించారు. మహేశ్వర్‌రెడ్డి రెండు నెలలకోసారి మీడియా ముందకు వచ్చి నోటికొచ్చిన ఆరోపణలు చేసి హడావిడి చేస్తున్నాడని ఆయన ఆవేదన చెందారు. అవినీతి, అక్రమాలు అంటు అర్థంపర్థంలేని ఆరోపణలు మీడియాలో చెపు తున్నాడని విమర్శించారు. బిజెపి నాయకుడు మహేశ్వర్‌రెడ్డి అర్థం పర్థం లేని ఆరోపణలు, ఆధారాలు లేని విమర్శలు ఆపాలి అని ఆయన ఖరాఖండిగా చెప్పారు. ప్రజా ప్రభుత్వం పైన చవకబారు విమర్శలు చేయడం కాదు, దమ్ముంటే సాక్ష్యాలు ఆధారాలు ఏమైనా ఉంటే చూపించు అని ఆయన సవాల్ విసిరారు.నీ దగ్గర అవినీతికి ఆధారాలు ఉంటే కోర్టు కు పోయి కొట్లాడు,లేకుంటే మా సీఎం కి ఇవ్వు విచారణ జరిపించడానికి సిద్ధంగా ఉన్నారు అని ఆయన వివరించారు.

ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్న రాష్ట్రాన్ని మా సీఎం రోజుకు 18 గంటలు కష్టపడి గాడిలో పెడుతున్నారని ఆయన గుర్తుచేశారు.మీరు తిన్నది అరగక వేల కోట్ల అవినీతి ని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ అవినీతి, కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ అక్రమాలను మేం బయటపెడుతుంటే మీరు వాళ్లను వెనకేసుకువస్తున్నారని ఆయన ఆపాదించారు.కేసీఆర్ కుటుంబ అక్రమాల ఎందుకు నోరు మెదపడం లేదు అని ఆయన నిలదీశారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం ఆపండి.. మేం రైతును రాజు ను చేస్తున్నాం,మీరు నలుబై రోజులుగా రైతు నాయకుడు నిరాహాదీక్ష చేస్తున్న కనీసం చర్చలుజరపడంలేదని ఆవేదన చెందారు. ఢిల్లీలో మీ పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్న మీరు పేదలు గుర్తు పెట్టుకునే ఒక్క సంక్షేమ కార్యక్రమం ఉందా..? రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని ఆయన గుర్తుచేశారు. రెండు లక్షల లోపు రుణ మాఫీ ఏక కాలంలో చేసినం అని స్తోత్కర్షలు చెప్పుకున్నారు.బీజేపీ దేశంలో ఎక్కడైనా రుణమాఫీ చేసిందా..? అని నిలదీశారు.

రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకువచ్చిన మీరా రైతుల గురించి మాట్లాడేది? ప్రజా ప్రభుత్వం పైన విమర్శలు చేయడం కాదు, కేంద్రంతో మాట్లాడి నిధులు తెప్పించు అని ఆయన అన్నారు.మాది ప్రజా ప్రభుత్వం అని మరోమారు ఆదిశ్రీనివాస్ ప్రకటించుకున్నారు. నల్లధనం, మనిలాండరింగ్ ద్వారా ఇతర దేశాలకు వెళ్ళిన ధనం తీసుకొచ్చి జన్ ధన్ ఖాతా లో రూ. 15 లక్షలు వేస్తామన్నారు..ఎక్కడ..? వేశారు అనిఆయన ప్రశ్నించారేఉ. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు,ఎక్కడ ఇచ్చారో చూపించండి అని ఆయన నిలదీశారు.బీజేపీ ప్రభుత్వాలు ఎక్కడైనా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా.. ? అని ఆయన ప్రశ్నించారు.

# సిడ్నీ మ్యాచ్‌కి వరుణుడి అడ్డంకి

## నేడు టెస్ట్ మ్యాచ్ భారత్‌కు కీలక పరీక్ష

**ఢిల్లీ:** వర్షం ప్రభావంతో సిడ్నీ టెస్ట్ కష్టాల్లో పడే అవకాశం ఉంది. సిడ్నీ టెస్ట్ వేదికపై వాతావరణం గడ్డు పరీక్షగా నిలుస్తుందని తెలుస్తోంది. ప్రధానంగా నాల్గవ, ఐదవ రోజులు ముఖ్యంగా ఆటకు ఆటంకం కలిగించనున్నాయి. ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో టీమ్‌ఇండియా, ఆస్ట్రేలియా మధ్య చివరి టెస్టు ఈ నెల 3వ తేదీన ప్రారంభమవుతోంది. ఈ టెస్ట్ భారత్‌కు కీలకమైనది. ఈ మ్యాచ్ గెలవడమే వారికి సిరీస్‌ను డ్రా చేయడమేకాక, వచ్చే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవడానికిటీమ్‌ఇండియాకు చావో రేవో సమరం అవుతుంది. కానీ ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. వరసగా నాల్గవ, ఐదవ రోజులు వర్షం ప్రభావానికి గురయ్యే అవకాశముందని విజ్డెన్ నివేదిక తెలిపింది. ఈ మ్యాచ్ జేన్ మెక్‌గ్రాత్ డే సందర్భంగా ప్రత్యేకంగా జరగనుంది, ఇది క్యాన్సర్ అవగాహనకు మద్దతుగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం. బిబిసి వాతావరణ నివేదికల ప్రకారం, తొలి రోజు తక్కువ మేఘాలు ఉండగా, రెండవ రోజు ప్రకాశవంతమైన ఆకాశం కనిపిస్తుంది. అయితే నాల్గవ రోజున సాయంత్రం నుంచి వర్షం ప్రారంభమవుతుందనీ, ఐదవ రోజు ఇది మరింత తీవ్రంగా ఉండనుందని అంచనా. ఇదిలా ఉండగా,




భారత్ జట్టు ప్రధాన బ్యాటర్లయిన రోహిత్, కోహ్లీ, రిషబ్ పంత్ రాణించడంలో విఫలమవడంతో, జస్ప్రీత్ బుమ్రా అద్భుత బౌలింగ్ చేసినప్పటికీ, జట్టు మొత్తం ప్రదర్శన లోపించింది. మరోవైపు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది. అలాగే టీమ్ ఇండియా మూడో స్థానంలో నిలిచింది. ఈ మూడు జట్లలో రెండు జట్లు ఈసారి ఫైనల్ ఆడడం దాదాపు ఖాయం. ప్రధానంగా భారత్ జట్టు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుందా లేదా అనేది పెద్ద ప్రశ్న అయింది.

# శ్రీలంకకు తప్పిన క్లీన్‌స్వీప్ గండం

## నామమాత్రపు మ్యాచ్‌లో కివీస్‌పై గెలుపు


**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో క్లీన్‌స్వీప్ గండం నుంచి శ్రీలంక తప్పించుకుంది. గురువారం నెల్సన్ వేదికగా జరిగిన నామమాత్రమపు మ్యాచ్ లో ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠ రేపింది. చివరకు ఏడు పరుగుల స్వల్ప తేడాతో శ్రీలంక విజయం సాధించింది. కుశాల్ పెరీరా విధ్వంసక శతకంతో దుమ్ము లేపగా, చరిత్ అసలంక ఆల్ రౌండ్ ప్రదర్శనతో రాణించడంతో లంక గట్టెక్క గలిగింది. మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు శ్రీలంక న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా మొదట టీ20లు జరుగగా, తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన న్యూజిలాండ్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో నామమాత్రపు మ్యాచ్‌లో పర్యాటక లంక ఆతిథ్య కివీస్ జట్టుకు ఊహించని షాకిచ్చింది. సాక్స్‌టన్ ఓవెల్ మైదనాంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ తొలుత బౌలింగ్‌ను ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించిన ఓపెనర్లు పాతుమ్ నిసాంక (14), కుశాల్ మెండిస్ (22) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. అయితే, వన్డౌన్ బ్యాటర్ కుశాల్ పెరీరా మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగి కివీస్ బౌలింగ్‌ను చీల్చి చెండాడు. కేవలం 46 బంతుల్లోనే 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 219కి పైగా స్ట్రైక్‌రేటుతో 101 పరుగులు సాధించాడు. తద్వారా శ్రీలంక తరఫున అంతర్జాతీయ టీ20లలో ఫాస్టెస్ట్ సెంచరీ (44 బంతుల్లో) నమోదు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఇక మిడిలార్డర్‌లో అవిష్క ఫెర్నాండో (17) విఫలమైనా, చరిత్ అసలంక (46) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మిగిలిన వాళ్లలో భనుక రాజపక్స, చమిందు విక్రమసింఘే చెరో ఆరు పరుగులతో ఆఖరివరకు అజేయంగా నిలిచారు. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి శ్రీలంక 218 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫీ, జకారీఫౌల్క్స్, మిచెల్ సాంట్నర్, డారిల్ మిచెల్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఘనంగానే ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. ఓపెనర్లలో టిమ్ రాబిన్సన్ (37) ఫర్వాలేదనిపించగా, రచిన్ రవీంద్ర (69) అర్ధ శతకంతో రాణించాడు. కానీ వీరిద్దరు ఔటయిన తర్వాత కివీస్ ఇన్నింగ్స్ గాడి తప్పింది. వన్‌డౌన్‌లో వచ్చిన మార్క్ చాప్మన్ (9), గ్లెన్ ఫిలిప్స్ (6) పూర్తిగా విఫలమయ్యారు. అయితే డారిల్ మిచెల్ (35) ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా, నువాన్ తుషార అతడికి చెక్ పెట్టాడు. మిగతా వాళ్లలో మిచెల్ హే (8), మైకేల్ బ్రాస్వెల్ (1) విఫలమయ్యారు. ఆఖర్లో సాంట్నర్ (14), జకారీ ఫౌల్క్స్ (21) మెరుపులు మెరిపించినా విజయానికి కివీస్ ఏడు పరుగుల దూరంలో నిలిచిపోయింది. 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 211 పరుగులే చేయగలిగింది.




# ఆసిస్ టెస్టు తర్వాత ప్రక్షాళన!

## కెప్టెన్, ప్రధాన కోచ్‌లపై కీలక నిర్ణయం

## గౌతమ్ గంభీర్‌కు బిసిసిఐ డెడ్‌లైన్



**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో చివరి టెస్టు తర్వాత టీమ్‌ఇండియాలో ప్రక్షాళన సీజన్ ప్రారంభంకానుంది. రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్‌ల జోడీ సంయుక్తంగా టీమ్‌ఇండియా నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ జట్టు గెలిచిన దానికంటే ఎక్కువగా ఓడిపోయింది. వీరిద్దరి నాయకత్వంలో టీమిండియా ఇప్పటి వరకు చరిత్రలో ఇంత చెత్త పదర్శన ఎప్పుడు చేయలేదు. లంకలో వన్డే సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌ను చవిచూసిన రోహిత్ సేన, న్యూజిలాండ్‌పై స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఆస్ట్రేలియాలో టీమిండియా చెత్త ప్రదర్శనపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) గరం గరంగా ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో టీమిండియా జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాడు. మెల్‌బోర్న్ టెస్టు సందర్భంగా రోహిత్ శర్మ కెప్టెన్సీ రిటైర్‌మెంట్ గురించి ఆయన చర్చించినట్లు తెలిసింది. ఈ నెల 3 నుండి ప్రారంభమయ్యే సిడ్నీ టెస్టులో రోహిత్ టీమిండియా కెప్టెన్‌గా కనిపిస్తాడు. అతను జట్టులో ఆడటం ఖాయంగా కనిపిస్తుంది. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తర్వాత రోహిత్ సారథ్యంలో జట్టు ప్రదర్శన, టెస్టు జట్టులో అతని స్థానం, రిటైర్‌మెంట్‌పై చర్చ జరుగుతుంది. అయితే ఇంతటి కీలకమైన ఈ సిరీస్ మధ్యలో తొందరపడి ఎలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని అందరూ సిరీస్ ముగిసే వరకు వేచి చూస్తున్నారని సమాచారం. రాహుల్ ద్రవిడ్ తర్వాత టీమిండియా ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ గంభీర్ నాయకత్వంలో భారత జట్టు శ్రీలంకలో వన్డే సిరీస్‌ను కోల్పోయింది. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్ విజయంతో పాటు, గెలిచిన దానికంటే ఎక్కువ ఓడిపోయింది. అంతే కాకుండా ఆస్ట్రేలియా టూర్ మధ్యలో టీమిండియా అనుభవజ్ఞుడైన స్పిన్నర్ అశ్విన్ హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడంతో జట్టులో ఏది సరైనదో అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. బిజిటి టెస్ట్ సిరీస్‌కు జట్టు ఎంపికపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. అయితే అశ్విన్ నిర్ణయంలో భారత జట్టు ప్రధాన కోచ్ పాత్ర లేదని తెలుస్తుంది. గంభీర్‌ను పరిమిత ఓవర్లకు కోచ్‌గా కొనసాగిస్తూనే టెస్టు ఫార్మాట్‌కు మరొకరిని తీసుకొచ్చే పనిలో బీసీసీఐ ముందుకు వెళ్లే అవకాశం ఉందని సమాచారం. త్వరలో బోర్డుకు శాశ్వత సెక్రటరీ రాబోతున్నాడని, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రదర్శన మెరుగుపడకుంటే గంభీర్‌ను తొలగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమై మార్చి 9 వరకు కొనసాగుతుంది. అంటే జనవరి 1 నుంచి మార్చి 9 వరకు పరిస్థితిని మార్చేందుకు గంభీర్‌కు ఇంకా 68 రోజుల సమయం మాత్రమే ఉంది.








# ఇంగ్లండ్‌తో టి20 సిరీస్

## భారత్ జట్టులో స్వల్ప మార్పులు

**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఈ నెల 3 నుంచి ఆస్ట్రేలియాతో భారత్ ఆఖరి టెస్టు ఆడనుంది. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్ టీమ్ ఇండియా టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. టీ20 సిరీస్‌లో భాగంగా ఇరు జట్లు మొత్తం 5 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ ఆడుతోంది. ఆ తర్వాత స్వదేశానికి చేరుకుంటుంది. ఆ తర్వాత స్వదేశానికి వచ్చి ఇంగ్లండ్ తో తలపడనుంది. భారత పర్యటనలో భాగంగా ఇంగ్లండ్ టీమ్ టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. టీ20 సిరీస్ లో మొత్తం 5 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 2 వరకు టీ20 సిరీస్‌ను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు జరిగే వన్డే సిరీస్ జరగనుంది. కాగా డిసెంబర్ 22న భారత పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. రెండు సిరీస్‌లకు జోస్ బట్లర్ ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించనున్నాడు. అయితే ఇంగ్లండ్ తో సిరీస్ కోసం భారత్ క్రికెట్ బోర్డు సెలక్షన్ కమిటీ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ టీ20 జట్టుకు రెగ్యులర్ కెప్టెన్. కాబట్టి టీ20 సిరీస్‌కు అతనే సారథిగా ఉండనున్నాడు. అయితే సెలక్షన్ కమిటీ ఏ కొత్త ముఖాలకు అవకాశం ఇస్తుంది? ఎవరు పునరాగమనం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. వచ్చే వారంలో భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఇందులో నితీశ్ కుమార్, తిలక్ వర్మలకు కచ్చితంగా స్థానం లభించే అవకాశముంది. ఇక ఇంగ్లండ్‌తో జరిగే మొదటి మ్యాచ్ ఈ నెల 22నఈడెన్ గార్డెన్స్‌లోను, రెండవ మ్యాచ్ 25న చెన్నై, మూడవ మ్యాచ్, 28న రాజ్‌కోట్, నాల్గవ మ్యాచ్ 31న పూణె, ఐదవ మ్యాచ్ ఫిబ్రవరి 2న ముంబైలో జరగనున్నాయి. కాగా ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌కు భారత జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వరుణ్ చక్రవర్తి బిష్ణోయ్, అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రాణా, అవేష్ ఖాన్, యష్ దయాల్ ఉండే అవకాశాలు ఉన్నాయి. అలాగే ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్ (కెప్టెన్) రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జేమీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్ ఉంటారు.

# అన్య పాలిటెక్ బంపర్ లిస్టింగ్

**ముంబై, జనవరి 2:** అన్య పాలిటెక్ అండ్ ఫెర్టిలైజర్ ఎస్ఎమ్ఈ కేటగిరీలో ఐపీవో కంపెనీ షేర్లు గురువారం ఎన్ఎస్ఈలో 22శాతం ప్రీమియం లిస్టింగ్ నమోదు చేశాయి. దీంతో ఒక్కో షేరు రూ.17.10 రేటు వద్ద గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాయి. అయితే లిస్టింగ్ తర్వాత కూడా కంపెనీ షేర్లను కొనుగోలు చేయటం కోసం ఎగబడటంతో స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ ధర రూ.17.95కి ఇంట్రాడేలో తాకింది. ఈ ఐపీవో ఇష్యూ నుంచి భారీగా సబ్ స్క్రిప్షన్ చూసింది. పెట్టుబడిదారుల కోసం తెరచి ఉన్న మూడు రోజుల కాలంలో 440 కంటే ఎక్కువ రెట్లు దరఖాస్తులను పెట్టుబడిదారుల నుంచి అందుకుంది. అన్యా పాలిటెక్ కంపెనీ ఐపీవో డిసెంబర్ 26 నుంచి డిసెంబర్ 30 వరకు పెట్టుబడిదారులకు బెట్టింగ్ వేసేందుకు అందుబాటులో ఉంచబడింది. తాజా ఐపీవో ద్వారా కంపెనీ దేశీయ స్టాక్‌మార్కెట్ల నుంచి రూ.44.80 కోట్లను విజయవంతంగా సమీకరించింది. పూర్తిగా ఫ్రెష్ ఇష్యూగా వచ్చిన కంపెనీ ఐపీవో ఇందుకోసం 320 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.1314గా నిర్ణయించింది. లాట్ పరిమాణాన్ని 10,000 షేర్లుగా నిర్ణయించటంతో రిటైల్ పెట్టుబడిదారులు ఒక లాట్ కొనుగోలు కోసం కనీసం రూ.1.40 లక్షల షేర్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఇదేక్రమంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.12.74 కోట్లను సమీకరించింది. ఐపీవో బిడ్డింగ్ సమయంలో రిటైల్ భాగం 321.53 సార్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమ కోసం కేటాయించిన 45.68 లక్షల షేర్లకు వ్యతిరేకంగా 502.81 కోట్ల షేర్లకు బిడ్స్ వచ్చాయి. కంపెనీ వ్యాపారం.. అన్య పాలిటెక్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీ 2011లో స్థాపించబడింది. కంపెనీ ప్రధానంగా ఎరువులు, సంచుల తయారీ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. దీనికి తోడు పర్యావరణ పరిష్కారాలను కూడా అందిస్తుంది. కంపెనీ అధిక నాణ్యత గల హై డెన్సిటీ పాలిథిలిన్ పాలీప్రొపైలిన్‌సంచులు, జింక్ సల్ఫేట్ ఎరువులను తయారు చేస్తోంది.




# రూ. 6 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, జనవరి 2:** చాలారోజుల తర్వాత దలాల్ స్ట్రీట్ కళకళలాడింది. అయితే నష్టాలు.. లేదంటే ఓ మోస్తరు లాభాలకే పరిమితమైన సూచీలు.. చాలా రోజుల తర్వాత భారీ లాభాలను నమోదు చేశాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ ఆటో, ఐటీ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఓ దశలో 1500 పాయింట్ల మేర పెరగగా.. నిఫ్టీ దాదాపు 45లో పాయింట్లు రాణించి 24,200 మార్కుకు చేరు కుంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒకేరోజు రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.450 లక్షల కోట్లకు చేరింది. చివరికి 1400 పాయింట్లు పెరిగి 66,380 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 450 పాయింట్లు పెరిగి 24,188.65 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ బ్రాడ్ బ్యారెల్ ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారు ఔన్సు 2649 డాలర్ల వద్ద కొనసాగింది. డిసెంబర్ నెలకు సంబం ధించి ఆటోబైల్ టోకు విక్రయాలు ఇన్వెస్టర్లను మెప్పించాయి. సాధారణంగా డిసెంబర్ విక్రయాలు నెమ్మదిస్తుంటాయి. అందుకు అంచనాలు మించి విక్రయాలు నమోదు కావడం సానుకూల సెంటిమెంట్‌కు కారణమైంది. ఐషర్ మోటార్స్ 25 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, మారుతీ సుజుకీ 30 శాతం వృద్ధిని కనబరిచింది. దీంతో ఐషర్ మోటార్స్ 8శాతం మేర రాణించగా, మారుతీ సుజుకీ షేరు విలువ ఐదు కంటే ఎక్కువ పెరిగింది. డిసెంబర్ త్రైసికంతో పాటు 2025లోనూ ఐటీ కంపెనీలు అనూహ్యంగా ప్రోద్బలమైన వృద్ధిని కనబరచే అవకాశం ఉందన్న సీఎస్ఏ, సిటీ బ్రోకరేజీ సంస్థల అంచనాలు ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. దీంతో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా షేర్లు గురువారం రాణించాయి. డిసెంబర్ నెలకు సంబంధించి విడుదలైన జీఎస్టీ కూడా ఇన్వెస్టర్లను మెప్పించాయి. డిసెంబర్ రూ.7 శాతం వృద్ధితో 1.77 లక్షల కోట్లుగా జీఎస్టీ వసూళ్లు నమోదు కావడం, ఆర్థిక వ్యవస్థ మెరుగవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ బలంగా పుంజుకోవడంతో సూచీలు రాణిం చాయి. ముఖ్యంగా బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్‌తో పాటు హెచ్ఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది.



# వాణిజ్యం

## ఐపిఒకు రిలయన్స్ జియో

**ముంబై, జనవరి 2:** బిలియనీర్, ఇండియాలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి చెందిన టెలికాం కంపెనీ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఐపిఒ ఎంట్రీకి సన్నాహాలు ప్రారంభించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ టెలికాం కంపెనీ రిలయన్స్ జియో ఐపిఒ ద్వారా 35,000నుండి 40,000 కోట్ల రూపాయలను సమీకరించగలదని అంచనా. చరిత్ర సృష్టించనున్న రిలయన్స్ జియో ఐపిఒ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఐపిఒ భారతీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపిఒగా నిరూపించనుంది, దీనిని ముఖేష్ అంబానీ 2025లో తీసుకురావచ్చు. ఈ ఐపిఒ కేవలం ఆఫర్ ఫర్ సేల్ కాంపో నెంట్ మాత్రమే కాదు, కొత్త షేర్లను జారీ చేయడం ద్వారా కూడా ఫండ్స్ సమీకరించ నుంది. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ 2025 ద్వితీయార్ధంలో ఐపిఒని తీసురావాలని టార్గెట్‌గా పెట్టుకుంది. నివేదికల ప్రకారం ప్రీఐపిఒ ప్లేస్‌మెంట్‌కు సంబంధించి చర్చల దశ ప్రారంభమైంది. ప్రస్తుతం 2024 అక్టోబర్‌లో ఐపిఒ ద్వారా రూ.28000 కోట్లు సేకరించిన హ్యుండాయ్ మోటార్ ఇండియా పేరిట అతిపెద ఐపిఒ రికార్డు ఉంది. ఐపిఒలో పెట్టుబడిదారుల ఎగ్జిట్ రిలయన్స్ జియోలో ఇన్వెస్ట్ చేసిన చాలా మంది ఇన్వెస్టర్లు ఐపిఒ నుండి ఎగ్జిట్ కావచ్చు కాబట్టి రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఐపిఒలో ప్రైమరీ ఆఫర్ ఫర్ సేల్ కాంపోనెంట్ ఉండవచ్చు. రిలయన్స్ జియోలో విదేశీ పెట్టుబడిదారులకు దాదాపు 33 శాతం వాటా ఉంది. 2020లో కరోనా మహమ్మారి సమయంలో రిలయన్స్ పెట్టుబడి దారు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, కెకెఆర్ అండ్ సిల్వర్ లేక్ వంటివి కంపెనీలో సుమారు 18 బిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టాయి. గ్లోబల్ బ్రోకరేజ్ హౌస్ జెఫరీస్ రీసర్చ్ రిపోర్టులో 2025 సంవత్సరంలో రిలయన్స్ జియోకి లిస్టింగ్ చేసే అన్ని అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.




# మార్కెట్‌కు హ్యుండాయ్ క్రెటా 'ఇవి'

**ముంబై, జనవరి 2:** ప్రముఖకార్ల తయారీ కంపెనీ హ్యుండాయ్ మోటార్ ఇండియా క్రెటా విద్యుత్ కారును ఆవిష్కరించింది. భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025 వేదికగా దీన్ని జనవరి 17న విడుదల చేయనుంది. ఈ క్రమంలో కారు రూపాన్ని, ఇతర వివరాలను వెల్లడించింది. క్రెటాఈవీ ద్వారా ఈవీ సెగ్మెంట్‌లో టాటా కర్వ్, మహీంద్రా బీఈ 6, ఎంజీ జడ్ఎస్ ఈవీ వంటి కార్లకు హ్యుండాయ్ పోటీ ఇవ్వనుంది. దేశంలో పాపులర్ కార్లలో హ్యుండాయ్ విక్రయిస్తున్న క్రెటా ఒకటి. ఇదే పేరుతో ఈవీ వెర్షన్‌ను హ్యుండాయ్ తీసుకొస్తోంది. సాధారణ క్రెటాను పోలిన డిజైన్‌తోనే క్రెటా ఈవీని తీసుకొస్తుండడం గమనార్హం. అందుబాటు ధరలో దీన్ని తీసుకొస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ కారుకు ముందువైపు ఛార్జింగ్ తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కారుకు ముందు వైపు ఛార్జర్‌పోర్ట్ ఇస్తున్నారు. డిజిటల్ కీ లెవెల్ 2 ఎడిఎఎస్, 360 డిగ్రీ కెమెరా వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఎగ్జిక్యూటివ్, స్మార్ట్, ప్రీమియం, ఎక్స్‌లెన్స్ వంటి నాలుగు వేరియంట్లలో ఈ కారు రానుంది. ఇక ఈ కారు ఛార్జింగ్ విషయానికొస్తే.. ఇది రెండు రకాల బ్యాటరీ ప్యాక్స్ వస్తోంది. 23 బ్యాటరీతో వస్తున్న కారు సింగిల్ ఛార్జ్390 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇక 514 బ్యాటరీ ప్యాక్ వస్తున్న కారుతో 473 కార్లు కొనుక్కోవచ్చు. డీసీ ఛార్జర్‌తో కేవలం 28 నిమిషాల్లో 10శాతం నుంచి 80 శాతం వరకు చార్జ్ చేయొచ్చు.


# ప్యాసివ్ ఫండ్స్‌పైసెబి కార్యాచరణ

**ముంబై, జనవరి 2:** ప్యాసివ్ ఫండ్స్‌ను ప్రోత్సహించే విధంగా సిబీ మ్యూచువల్ ఫండ్స్ లైట్ (ఎంఎఫ్ లైట్) నిబంధనల కార్యాదరణను ప్రకటించింది. ప్యాసివ్ ఫండ్స్ విభాగంలో కొత్త సంస్థల ప్రవేశాన్ని, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల వైవిధ్యాన్ని విస్తృతం చేయడమైన లక్ష్యాలు ఇందులో ఉన్నాయి. ఇండెక్స్ ఎండ్స్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫ్రెండ్స్ (ఈటిఎవిలు), ఫండ్స్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్‌వోఎఫ్) సహా ప్యాసివ్ పథకాలకు ఈ కార్యాచరణ అమలవుతుందని సెబి తెలిపింది. ప్యాసివ్ ఫండ్స్‌ను మాత్రమే నిర్వహించే సంస్థలకు అవరోధాలను తొలగించడం, మార్కెట్లో లిక్విడిటీని పెంచడం, కొత్త సంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడం ఇందులో లక్ష్యాలని పేర్కొంది. ఎంఎఫ్ లైట్ నిబంధనలు 2025 మార్చి 16 నుంచి అమల్లోకి రానున్నట్టు తెలిపింది. ప్రైవేటు ఈక్విటీ ఫండ్స్ సైతం ఎంఎఫ్ లైట్ సంస్థలకు మద్దతుగా (స్పాన్సర్) నిలవొచ్చని ప్రకటించింది. కాకపోతే కీలక స్థానాల్లోని ఉద్యోగులకు 20 ఏళ్ల అనుభవాన్ని అర్హతగా ఖరారు చేసింది. స్పానర్లకు సంబంధించి భిన్నమైన అర్హత ప్రమాణాలను నిర్ణయించింది. ఎంఎఫ్ లైట్ కార్యావరణ తొలుత దేశీ ఈక్విటీ సూచీల ఆధారిత ప్యాసివ్ ఫండ్సుకు వర్తిస్తుందని తెలిపింది. యాక్టివ్ ఫండ్స్, ప్యాసివ్ ఫండ్స్ అందించే ప్రస్తుత సంస్థలు సైతం నూతన కార్యాచరణ కింద తమ ప్యాసివ్ ఫుడ్స్ పోర్ట్‌ఫోలియాను మరొక సంస్థ కింద నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. **ఫ్యాసీస్ ఫండ్స్ ఏమిటి?** నిఫ్టీ 50 లేదా ఎస్ అండ్ పీ 500 వంటి ఒక నిర్దిష్ట మార్కెట్ ఇండెక్స్ పనితీరును ప్రతిబందించడాన్ని ఉద్దేశించిన పెట్టుబడి సాధనాల ప్యాసివ్ ఫండ్స్, యాక్టివ్ పండ్ల(ప్రత్యేకంగా ఫండ్ మేనేజర్ ఉండే మ్యూచువల్ ఫ్రెండ్స్) కాకుండా, ప్యాసివ్ ఫండ్స్ మార్కెట్ ఇండెక్స్‌లు ఉన్నాయి. వీటికి ఎక్కువగా నిర్వహణ ఖర్చులు అవసరం లేదు. కాబట్టి కొంటి యాక్టివ్ పండ్లతో ప్రస్తుత రాబడులు మారవచ్చు. ఇది ఇండెక్స్‌లను అనుసరిస్తూ ఆయా విభాగాల్లోని మెరుగైన స్టాక్‌లను కలిగి ఉంటుంది. దాంతో డ్రైవర్సిఫికేషన్ ఎక్కువగా ఉంటుంది. నష్టదాయం తక్కువగా ఉంటుంది. ఎక్సపెన్సీ రేషియో తక్కువ ఉంటుంది.



# వొడాఫోన్ ఐడియా 5జి మొబైల్ సేవలు!

**ముంబై, జనవరి 2:** ప్రైవేటురంగ వొడాఫోన్ ఐడియా ఎట్టకేలకు 5జి బ్రాండెడ్ సేవలు అందించేందుకు సిద్ధమ వుతోంది. ఈ ఏడాది మార్చిలో 5జీ సేవల్ని తీసుకొస్తు న్నట్లు వొడాఫోన్ ఐడియా ప్రతినిధి ఒకరు తెలిపారు. తద్వారా దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్ సేవల్ని అందిస్తున్న రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌కు పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. మెరుగైన నెట్‌వర్క్ అనుభవంతో, తక్కువ ధరలో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయని సమాచారు. టెలికాం రంగంలో నెలకొన్న త్రిముఖపోరులో మొదటినుంచి అంతంత మాత్రంగానే ఉన్న వొడాఫోన్ ఐడియాకు తేజ్ రూపంలో గట్టి సవాలు ఎదురైంది. 5జి స్పెక్ట్రమ్‌ను దక్కించుకున్న ఆ కంపెనీ, నిధుల కొరత కారణంగా 5జీని విస్తరించడంలో ఆలస్యం చేసింది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ సేవల్ని వేగంగా విస్తరించి మరింత మంది యూజర్లను ఆకర్షించాయి. దీంతో విఐ పెద్దసంఖ్యలో యూజర్లను కోల్పోయింది. ఇప్పుడు కాస్త ఆలస్యంగానైనా 5జీ సేవల్ని తీసుకొచ్చి తన ఉనికిని కాపాడుకోవడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎయిర్‌టెల్, జియోతో పోలిస్తే ఎంట్రీ లెవల్ ప్లాన్లు 15 శాతం చౌకగా తీసుకురానున్నట్లు సంబంధితవర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్రీపెయిడ్ యూజర్లను ఆకర్షించేందుకు డీలర్ కమీషన్లు, ప్రచార ఖర్చుల్ని పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తొలుత 75 నగరాల్లో 5జీ నెట్‌వర్క్ పరిచయం చేయాలని వొడాఫోన్ ఐడియా చూస్తోంది. అధిక డేటా వినియోగించే పారిశ్రామిక కేంద్రాలపై దృష్టిసారించనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14